20-10Pg1exHMNWJQEBPRC p:Layout 1 1/1/02 6:06 AM Page 1

ఫ్యామిలీ గత వారంతో పై వెనకో

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



బంగ్లాపై భారత్ ఘన విజయం

7 వికెట్ల తేడాతో గెలుపు

వరుసగా నాలుగో విజయం

సెంచరీ చేసిన కోహ్లీ

– '6'లో

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

20-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 261, పేజీలు : 10+6 వెల : 6.50

# 'జగనన్న చేదోడు'తో భారీ సాయం



గురువారం ఎమ్మిగనూరులో అబ్దిదారుల ఖాతాలకు నగదు జమచేస్తున్న సిఎం జగన్

## ● 'ఆరోగ్య సురక్ష'తో ఉచిత వైద్య సేవలు ● దేశమంతా మన రాష్ట్ర పొదుపు సంఘాలవైపే చూస్తోంది: సిఎం జగన్

**ఎమ్మిగనూరు అక్టోబరు19 ప్రభాతవార్త:** వరుసగా నాలుగో ఏడాది జగనన్న చేదోడు కార్యక్రమం గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయి బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ముల, అక్కచెల్లమ్మలకు రూ.325.02 కోట్లు ఆర్థిక సహాయం కింద బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. ప్రతి ఏటా రూ.10 వేల ఆర్థిక సహాయం చేస్తూ ఈ నాలుగేళ్లలో ఈ పథకానికి రూ.1,252,52 కోట్లు ఖర్చు చేశామని సిఎం తెలిపారు. జగనన్న చేదోడు పథకంలో 1.80లక్షల మంది టైలర్లుకు మంచి జరుగుతోందని, 1.45లక్షల మంది నాయి బ్రాహ్మణలకు, రజకులకు మంచి జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

**ఆరోగ్య సురక్షతో ఉచిత వైద్య సేవలు..!**

ఆరోగ్య సురక్షతో అందరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించామని సిఎం జగన్ పేర్కొన్నారు. నిరుపేద బిడ్డలు వెళ్లే స్కూళ్లను ప్రైవేట్‌కి అమ్మేసిన చంద్రబాబు పాలనకి నా నిరుపేద పిల్లలు బాగా చదవాలనే ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం పెట్టి సాధారణ క్లాసులను డిజిటల్ క్లాసులుగా మార్చిన మీ బిడ్డ పరిపాలనకు తేడా గమనించాలని సిఎం జగన్ కోరారు.

**దేశమంతా మన రాష్ట్ర పొదుపు సంఘాలను చూస్తోంది..!**

పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలను మోసం చేస్తూ చంద్రబాబు అన్న మాటలు జ్ఞాపకం ఉందా? అని, అప్పట్లో టీవిల్లో ప్రకటనలు వచ్చేవని గుర్తు చేసి సిఎం వివరించారు. మంగళసూత్రం లాక్కెళ్లుతుంటే బాబు వచ్చి కాపాడారు అంటూ అడ్వర్‌టైజ్‌మెంట్ వచ్చేదని, బాబు సిఎం అయ్యాక అక్కచెల్లమ్మల పొదుపు సంఘాలు సి, డి గ్రేడ్‌కు దిగజారిపోయాయని, 18 శాతం పొదుపు సంఘాలు దిగజాయిపోయాయని, పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ పథకం కూడా చంద్రబాబు ఎత్తేశాడని సిఎం జగన్ ధ్వజమెత్తారు. అక్కచెల్లమ్మలకు తోడుగా మంచి అన్నగా, తమ్ముడిగా మీ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలోకి వచ్చి చేయి పట్టుకుని నడిపిస్తున్నాడని సిఎం అన్నారు. వైయస్ఆర్ ఆసరా, సున్నా వడ్డీ పథకం, వైయస్ఆర్ చేయూత, అమ్మఒడి ద్వారా ఆదుకోగలిగామని చెప్పారు. ఈరోజు ఆ సంఘాలు ఏ,బీ గ్రేడ్‌లుగా వర్థిల్లుతున్నాయని, బ్యాంకులు సెల్యూట్ కొట్టి పొదుపు రుణాలు ఇస్తున్నారని అన్నారు. దేశం మొత్తం మనరాష్ట్రంలోని పొదుపు సంఘాలను, అక్కచెల్లమ్మల వైపు చూస్తోందనిగర్వంగా చెప్పారు. చేతి వృత్తులను నమ్ముకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి ≫2



## చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ మరో 2 వారాలు పొడిగింపు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో విపక్షనేత చంద్రబాబు జ్యూడీషియల్ రిమాండ్ నవంబరు1 వరకు విజయవాడ ఎసిబి కోర్టు పొడిగించింది.స్కిల్‌స్కామ్ కేసులో నేరారోపణలపై చంద్రబాబు ఎపి సిఐడి గత నెల9న అరెస్ట్ చేసింది. ఆయనను విజయవాడ ఎసిబి కోర్టులో హాజరు పరిచింది.కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది.అప్పటి నుంచి ఆయన రిమాండ్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు పొడిగిస్తూ వచ్చింది. తాజాగా ఆయనకు విధించిన చంద్రబాబు జ్యూడీషియల్ రిమాండ్ 19న ముగుస్తోంది. దాంతో ఆయనకు వర్చువల్ విధానంలో ఎసిబి కోర్టు న్యాయమూర్తి ముందుంచారు.ఈ సందర్భంగా కోర్టులో ఆయనకు ఎటువంటి సదుపాయాలు అందుతున్నాయనే విషయాన్ని న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.వైద్యులు చికిత్స అందిస్తున్నారా అని ప్రశ్నించారు.చంద్రబాబు ఆ విషయంలో మంచి సేవలు అందుతున్నా తన భద్రత విషయంలో పలు అనుమానాలున్నాయని చంద్రబాబు న్యాయమూర్తికి వివరించారు.తనకు ఈ నేరంతో సంబందంలేదని బెయిల్ ఇవ్వాలని కోరారు.చంద్రబాబుకు భద్రత విషయంలో అనుమానాలుంటే రాత పూర్వకంగా ఇవ్వాలని చంద్రబాబుకు జడ్జి సూచించారు.ఈ అంశంపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.చంద్రబాబు తనకు రాసే లేఖను,ఆయన వైద్యనివేదికలను అందివ్వాలని న్యాయమూర్తి జైలు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.చంద్రబాబు రిమాండ్‌ను మరో రెండువారాలు పొడిగిస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

**'స్కిల్‌స్కామ్' విచారణ వెకేషన్ బెంచ్‌కి** 2లో

## డిప్యూటీ కలెక్టర్లు భారీగా బదలీ

### తిరుపతి, కడప ఆర్డీఓల బదలీ

**రాజంపేట అర్బన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఇఆర్‌టి నంబరు, జిఒ ఆర్‌టి నంబరు 2057విడుదలచేశారు. పలాసఆర్‌డిఒగా ఎస్.భరత్ నాయక్‌ను నియమించారు. అక్కడ పనిచేస్తున్న టి.సీతారామమూర్తిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. అమలాపురం ఆర్‌డిఒగా జి.కేశవర్ధన్ రెడ్డిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న వసంత రాయులును జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దేవరకొండ అఖిలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సివిల్ డిపెన్స్‌కు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న కె.భవానిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. భీమవరం ఆర్‌డిఒగా కె.శ్రీనివాసులు రావును నియమించారు. అక్కడ పనిచేస్తున్న డి.రాజును ఉయ్యూరుకు బదిలీ చేశారు. ఉయ్యూరులో పనిచేస్తున్న ఎల్.విజయ్‌కుమార్‌ను జిఎడిలో రిపోర్టులో చేయాలని ఆదేశించారు. మచిలీపట్నం ఆర్‌డిఒగా ఎం.వాణిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న కిషోర్‌ను కాకినాడ ఆర్‌డిఒగాబదిలీ చేశారు. కాకినాడలో పనిచేస్తున్న ఎన్‌వివి సత్యనారాయణను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. చింతూరు ఆర్‌డిఒగా కె.చైతన్యను నియమించారు. ఎం.అచ్యుత అంబరీష్‌ను నరసాపురం ఆర్‌డిఒగా బదిలీ చేశారు. కొత్త మాధవిని ≫2

## నీటి కొరతతో ఎండుతున్న పైర్లు

### ఆరుతడి పంటలకు నీరివ్వలేని ప్రభుత్వం

### 25లోగా రైతుల డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

### మీడియాతో తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



**అమరావతి, అక్టోబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే సిఎం జగన్ కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.. తాము పిలిస్తే దేవుడు పలుకుతాడన్న సజ్జల, ప్రస్తుతం వరుణదేవుడిని పిలిచి వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారు కదా.. అని వ్యాఖ్యానించారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో మర్రెడ్డి మీడియాతో మాట్లాడారు.. రైతుల విషయంలో జగన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించటంలో చూపిస్తున్న శ్రద్ధ రైతులపట్ల చూపటం లేదన్నారు. రైతు వ్యతిరేక విధానాలపట్ల నిరన తెలుపుతున్న వారిని అక్రమంగా నిర్బంధిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర అవసరాలను మరిచారన్నారు. రైతుల ఖాతాల్లో ఇవ్వని డబ్బులు ఇచ్చినట్టు బటన్లు నొక్కడాలే తప్ప ఇవ్వటం అంటూ లేదని విమర్శించారు. ఎపుడు చూసినా ప్రపంచ బ్యాంకువద్ద అప్పు కోసం ఆలోచనలేతప్ప, రైతు బాగు కోసం ఆలోచించటం లేదన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదైందని, ≫2



## నవంబరులో కులగణన ఆరంభం

### - మంత్రి వేణుగోపాల్

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నవంబరు 15 నుంచి కులగణను ప్రారంభిస్తున్నట్లు బిసి సంక్షేమ, సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్ కృష్ణ తెలిపారు. బిసి జనగణన జరపాలనే కీలక లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. చెల్లుబోయిన మీడియాతో మాట్లాడుతూ బిసి సంక్షేమానికి సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ, సచివాలయ వాంటీర్ల వ్యవస్థను వినియోగించుకుంటామని తెలిపారు. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, కర్నూలు నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. బిసి సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్,మెయిల్ ద్వారా కుడా సూచనలు ≫2

## సర్కారీ బడులలో విద్యార్థులకు 'చాట్‌బోట్'

### అందుబాటులోకి 'కృత్రిమ మేధ'

### స్కూళ్లలో డిజిటలైజేషన్ ప్రక్రియ

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల కోసం మరో వినూత్న కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చింది.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజెషన్ చేసే దిశలో సిఎం జగన్ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఈ కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆయా అంశాలపై సందేహ నివృత్తి కోసం చాట్‌బోట్ పేరిట ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పరిజానం అందుబాటులో ఉంచుతుంది. ఎపి పాఠశాల విద్యాశాఖ చాట్‌బోట్‌కు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది.మొబైల్ యాప్ ద్వారా ఎఐ చాట్ బోట్ పనిచేస్తుందని ఈ ఉత్తర్వుల్లో వెల్లడించింది. సిఎం జగన్ కీలకాదేశాలకు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ ఈ ఎఐ చాట్ బోట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో అంతర్జాతీయ సంస్థ కొన్వే జీనియస్ ఎఐ సోల్యూషన్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబులు, పాఠశాలల్లో స్మార్ట్ బోర్డుల ద్వారా ఎఐ సందేహ నివృత్తి చాట్‌బోట్ అందుబాటులోకి వస్తుంది.దీని ద్వారా విద్యార్థులు తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.

ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో పూర్తి స్థాయిలో మార్పులు తీసుకుని వచ్చే దిశగా సిఎం జగన్ ప్రణాళికాయుతంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. విద్యార్థులను అత్యున్నతంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా సిఎం జగన్ చర్యలుంటున్నాయి. నాడు,నేడు కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మారాయి. పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, ప్యానెల్స్ ఇతరంశాలు అందుబాటులోకి వచ్చాయి.దాదాపుగా ప్రాథమికోన్నత దశలోనే విద్యార్థులకు కంప్యూటర్‌పై పరిజ్ఞానంతో పాటు, ఆనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడే పరిస్థితులు అందుబాటులో ఉన్నాయి.ప్రభుత్వం దాదాపు 53నెలల కాలంలో తీసుకుని వచ్చిన క్రమంలో ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులు దాదాపు నాలుగు దశాబ్దాల కాలం తరువాత గత విద్యా సంవత్సరంలో మొదటి 10 ర్యాంకులు సాధిం ≫2



20-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:07 AM Page 1






బీహార్‌లోని మోతిహరిద్ద మహాత్మా గాంధీ సెంట్రల్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ ఉన్నారు

# డిప్యూటీ కలెక్టర్లు భారీగా బదిలీ

తిరుపూరు ఆర్‌డిఓగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వైవి ప్రసన్నలక్ష్మీని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కె.కొసర్‌జానును తెలుగుగంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ పిఎగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.రవిశంకర్‌రెడ్డిని శ్రీకాళహస్తి ఆర్‌డిఓగా బదిలీ చేశారు. గుంటూరు ఆర్‌డిఓగా పి.శ్రీకరను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎం.ప్రభాకర్‌రెడ్డిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గురజాల ఆర్‌డిఓగా జివి రామాకాంత్‌రెడ్డిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న కె.అద్దయ్యను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కె.భవానిశంకర్‌ని తిరుపతి కెఆర్‌ఆర్‌సికి బదిలీ చేశారు. కనిగిరి ఆర్‌డిఓగా పాలన్‌రెడ్డిని బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న టి.ఉజయకుమార్‌ను జిఎడిలో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు. అలాగే అనంతపురం ఆర్‌డిఓగా గ్రంధి వెంకటేశ్‌ను నియమించారు. అక్కడ పనిచేస్తున్న డిఆర్ మధుసూదన్‌ను కడప ఆర్‌డిఓగా బదిలీ చేశారు. కడప ఆర్‌డిఓ పి.ధర్మచంద్రారెడ్డిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. పి.శ్రీలేఖను అన్నమయ్య జిల్లా కెఆర్‌ఆర్‌సికి బదిలీ చేశారు. కళ్యాణదుర్గం ఆర్‌డిఓగా రాణిసుస్మితను బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎ.నిషాంత్‌రెడ్డిని తిరుపతి ఆర్‌డిఓగా బదిలీ చేశారు. తిరుపతి ఆర్‌డిఓగా పనిచేస్తున్న వి.కనకనరసారెడ్డిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కదిరి ఆర్‌డిఓగా ఎంఎస్ వంశీకృష్ణను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.రాఘవేంద్రను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. అనకాపల్లి కెఆర్‌ఆర్‌సికి ఎ.మహేష్‌ను బదిలీ చేశారు. పలమనేరు ఆర్‌డిఓగా నిమ్మలపల్లి మనోజ్‌రెడ్డిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.శివయ్యను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఎస్.రామలక్ష్మీని పత్తికొండ ఆర్‌డిఓగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎం.మోహన్‌దాస్‌ను జిఎడికి బదిలీ రిపోర్టు చేయాలని ఆదేశించారు. రేపల్లె ఆర్‌డిఓగా బిఎస్ సారోసిను నియమించారు. అక్కడ పనిచేస్తున్న జె.పార్థసారధిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. విజయనగరం ఆర్‌డిఓగా డి.కీర్తిని నియమించారు. శ్రీకాకుళం ఆర్‌డిఓగా ఎం.సూర్యకళను నియమించారు. అక్కడ పనిచేస్తున్న బి.శాంతిని బీపురపల్లి ఆర్‌డిఓగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎం.అప్పారావును జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. బొబ్బిలి ఆర్‌డిఓగా ఆదిమూలం సాయిశ్రీని నియమించారు. అక్కడ పనిచేస్తున్న శైలజాను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఆత్మకూరు ఆర్‌డిఓగా కె.మధులతను నియమించారు. అక్కడ పనిచేస్తున్న కరుణకుమారిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఎస్.సుధాసాగర్‌ను అమలాపురం ఆర్‌డిఓగా నియమించారు. పి.సింధు సుబ్రహ్మణ్యంను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గుంతకల్ ఆర్‌డిఓగా కె.అనురాధను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.లావణ్యను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. జి.చిన్నయ్యను చిత్తూరు ఆర్‌డిఓగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న సి.రేణుకాను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కుప్పం ఆర్‌డిఓగా జి.శ్రీనివాసులును నియమించారు. కాకినాడ ఎపి గ్యాస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా టి.చంద్రశేఖర్‌నాయుడును నియమించారు. ఎవిఎన్ఎస్ మూర్తిని కాకినాడ ప్రత్యేక ఆర్థికమండలి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు.

# 'జగనన్న చేదోడు'తో భారీ సాయం

పొందుతున్న వారందరికీ కూడా బతకలేని పరిస్థితి వస్తే ఎలా అన్నది కూడా ఆలోచన చేయండి. గత ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఈ ఆలోచన చేయలేదు. మన ప్రభుత్వం వచ్చాక వారిని ఆదుకునేందుకు ఆలోచన చేస్తూ అడుగులు వేస్తున్నాం. చేదోడు కార్యక్రమం, వాహన మిత్ర, నేతన్న నేస్తం, స్వయం ఉపాధిని ప్రోత్సహించే అనేక పథకాల ద్వారా తోడుగా నిలుస్తున్నాం. క్రమం తప్పకుండా ప్రతి ఏడాది సహాయం అందించే కార్యక్రమం జరుగుతున్నది. ఈ నాలుగేళ్ల పాలనలోనే అన్నది గమనించాలని కోరుతున్నాను అని సిఎం జగన్ అన్నారు. అక్కచెల్లెమ్మల సాధికారతకు, వారికి అండగా తోడుగా నిలబడే మంచి అన్న, తమ్ముడు ముఖ్యమంత్రి స్థానంలో ఉండాలని ప్రతి కుటుంబం కోరుకుంటుంది, ఇలాంటి మార్పులన్నీ కూడా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ, ప్రతి కుటుంబంలోనూ ఇలాంటి మార్పులు కోరుకునే అలాంటి పాలన కనిపిస్తే అది మాపాలన, మనందరి పాలన అంటారని, అది మీ బిడ్డ పాలన అంటారని, అది మీ జగనన్న పరిపాలన అంటారని సిఎం జగన్ ఉద్ఘాటించారు.

**చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి**

అన్నా రజకన్న స్నేహం మార్చి, శ్రమ తప్ప వేరే తీరాలన్న ఆలోచన లేని, కష్టం తప్ప కల్మషం లేని, బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలను నా వాళ్లని చెప్పుకున్న నాయకుడు గతంలో లేరు. వీరంతా జగనన్న బంధువులు, ఆగ్రవర్ణాల్లోని పేదలు కూడా జగనన్న బంధువులే. వీరంతా గతంలో మోసపోయారు. మన జీవితాలు మారాలంటే చదువుల్లోనే పరిమితం కాదని, విద్య మాత్రమే మార్గమని నాలు వైఎస్ఆర్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీసుకొచ్చారు. ఆ తర్వాత మళ్లీ కోతలు పెట్టారు, నేడు సిఎం జగన్ ప్రతి బీసీ గర్వపడేలా, మిగిలినవారంతా భాగపడేలా కులగణన చేయబోతున్నారు. ఇది మన జీవితాలను మార్చబోతుంది, మనమంతా జగనన్న కుటుంబం, కులవిశ్వకు గుర్తిన రజకులు, నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చారు. జగనన్న చేదోడు పథకం బీసి కుటుంబాలలో దివ్వెను వెలిగిస్తుంది. ఇది అందరికీ భరోసా, భాగ్య, భద్రత కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

## సిఎం జగన్ విధానంతో
# విద్యా వ్యవస్థ అధ్వాన్నం
### టీచర్లకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం
### 2024లో జనసేన-టిడిపిదే విజయం: నాదెండ్ల మనోహర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉపాధ్యాయులకు జీతాలు సక్రమంగా ఇవ్వలేని వైఎస్సార్సీపీ ప్రభుత్వం సిఎం జగన్ అర్థజ్ఞానంతో వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయటానికి స్విట్జర్లాండ్ సంస్థతో ఒప్పందం చేసుకోవడం ప్రజాధనం దుర్వినియోగం చేయటానికేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఈ ఒప్పందం వల్ల విద్యా వ్యవస్థ నాశనం అవుతుంది అంటూ ఉన్నత స్థాయి అధికారులు చెప్పినా సిఎం జగన్ వినిపించుకోవడం లేదని క్రిడ్ ప్రో కింద కనపడుతుందన్నారు. గురువారం కాకినాడలో మనోహర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఇతర నాయకులతో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడారు. భారతీయ చట్టాలకు ఆమోదయోగ్యంకాని స్విట్జర్లాండ్‌కు చెందిన ఐబీ సంస్థతో ప్రభుత్వం పాఠశాలల్లో విద్యా విధానానికి ఒప్పందం చేసుకోవడం వెనుకు చాలా పెద్ద స్కాంఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు నలభై వేల పైచిలుకు పాఠశాలల్లో ఐబీ విద్యా విధానానికి వేలకోట్ల రూపాయలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం క్రిడ్ ప్రో కో కనిపిస్తుందని ఆరోపించారు. న్యాయ, ఆర్థిక నిపుణులు సైతం ఈ ఒప్పందం మంచిది కాదని చెప్పినా జగన్ గుడ్డి ధోరణితో ఐబీతో ఒప్పందాలు చేసుకోవడం వెనుక పెద్ద కుట్ర కోణం కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర సిలబస్ (ఎస్ఎస్‌సి)గా మార్చటానికి కేంద్రం అవకాశం కల్పించినా కేవలం వెయ్యి పాఠశాలలను మాత్రమే సిబిఎస్‌ఇ విద్యా విధానంగా మార్చ గల్గిన సీఎం జగన్ ఏ విధంగా వేల కోట్ల రూపాయలు పరాయి దేశ సంస్థలకు రాష్ట్ర ప్రజల సొమ్ము ధారాధత్తం చేస్తారని నాదెండ్ల ప్రశ్నించారు. తమ నాయకుడు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారని, రానున్న రోజుల్లో ఇరుపార్టీలు ఐక్య కార్యాచరణతో వైఎస్సార్సీ విముక్త ఎపి కోసం పనిచేస్తామన్నారు.



భారీ వర్షాల కారణంగా గురువారం రామేశ్వరం ఆలయంలోకి వరదనీరు చేరిన దృశ్యం

# ఎండుతున్న పైర్లు

నష్టపోయిన రైతుల వద్దకు ప్రభుత్వాధికారులు వెళ్లి భరోసా కల్పించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో వరిధాన్యం పొట్ట దశలో ఉందని, ఇలాంటి సమయంలో వరికి నీరు అవసరం అన్నారు. నీటి కొరతతో వరి ఎండిపోతోందని అన్నారు. తాము పిలిస్తే వరుణదేవుడు పలుకు తాడన్న సజ్జల ప్రస్తుతం వరుణదేవుడిని పిలిచి వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారని అన్నారు.. జగన్ చేతకాని తనంతో నదీజలాలన్నీ సముద్రం పాలయ్యాయని అన్నారు.

చంద్రబాబుహయాంలో నదులు,కుంటలు,వాగులు, వంకలు, జలాశయాలు కళకళలాడే వన్నారు. నేడు అవి అన్యాక్రాంతమయ్యాయని అన్నారు. రాయల సీమ వాసులకు ముఖ్యమైన ఆధార పంట అయిన వేరుశెనగ సాగు కావటం లేదన్నారు.. రాష్ట్రంలో పప్పుధాన్యాల పంట ఆశించిన దిశగా లేదన్నారు. రాష్ట్రంలో వేరుశెనగ పంట 40శాతం మాత్రమే వేశారని, 18లక్షల ఎకరాల్లో వేరుశెనగ పంట పెట్టాల్సి ఉండగా, ఈ ఏడాది ఆరేడు లక్షల ఎకరాల్లో మాత్రమే పంట పెట్టటం జరిగిందన్నారు. పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు.

నేడు ఎకరా పొలంలో పత్తిపంట పెట్టటానికి దాదాపు రూ.40వేలు పెట్టిన పంట ఎండిపోవటంతో రైతులు నష్టపోయారన్నారు. లక్ష రూపాయలు పెట్టి మిరప పంట వేస్తే ఆపంట కూడ ఎండిపోయిందనానరు. ఆరుతడి పంటలకు ప్రభుత్వం నీరివ్వటం లేదన్నారు. రైతులు పంట నష్టపోయి దిగాలుగా ఉన్నారని మర్రెడ్డి పేర్కొన్నారు.

నీటి సౌలభ్యత లేని కారణంగారైతులు దాదాపు 35 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశ్యంతోనే తమ నాయకుడు చంద్రబాబు జైలులో ఉన్నారని అన్నారు. జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను పక్కనపెట్టాలని, ఈనెల 25లోపు రైతుల డిమాండ్లు పరిష్కరించకుంటే ఆ తర్వాత ఉద్యమం ఉధృతం చేస్తామని తెలుగు రైతు విభాగం నుంచి హెచ్చరిస్తున్నామని ఆయనతెలిపారు.

# కులగణన ఆరంభం

తీసుకుంటామన్నారు. కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రాని పంపామన్నారు.అక్కడ నుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడంతోను, కులగణనలో జాప్యత ఎక్కవ అవుతుందని గుర్తించామన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చయాలని నిర్ణయించిందన్నారు.25వేల జనభా ఉన్న కులాలకు ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:19/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 639875
2nd Prize Rs.7000/- 88840
3rd Prize Rs.3500/-
13806 19440 22597 25279 41519
41675 45271 46379 76772 92920
4th Prize Rs.200/-
1177 1591 2489 4240 4269 4874 5783
6896 9862 9865
5th Prize Rs.100/-
1835 2436 3672 4608 5275 5517 5771
7030 8362 9902
6th Prize Rs.50/-
0121 1153 2754 3833 5332 7174 8857
0177 1219 2820 3847 5353 7364 8872
0211 1290 2870 3848 5414 7388 9086
0250 1481 2881 3861 5466 7443 9230
0302 1502 2951 4134 5518 7580 9248
0605 1654 3048 4233 6015 8030 9396
0634 1808 3138 4651 6107 8086 9644
0636 1911 3187 4774 6255 8104 9651
0666 2150 3205 4812 6607 8138 9825
0823 2314 3413 4822 6682 8171 9957
0869 2358 3688 4997 6734 8215
0945 2403 3717 5067 6753 8374
1034 2575 3720 5104 6893 8404
1096 2670 3805 5162 6987 8458
1140 2746 3813 5173 7068 8505

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 768359
2nd Prize Rs.7000/- 13450
3rd Prize Rs.3500/-
15943 28882 30376 42439 46882
55820 62765 64341 97279 97655
4th Prize Rs.200/-
1678 1868 3218 6017 7813 7893 7959
8281 8714 8937
5th Prize Rs.100/-
0319 1354 2142 4468 4760 5297 5768
7074 8867 9089
6th Prize Rs.50/-
0024 1564 2833 4949 6048 7537 9168
0051 1653 2834 5146 6067 7570 9307
0056 1986 3249 5225 6110 7617 9366
0260 2023 3398 5262 6228 7684 9531
0467 2206 3417 5272 6573 7842 9597
0568 2234 3445 5285 6586 7914 9693
0702 2286 3744 5301 6659 7968 9809
0832 2528 3955 5335 6729 8028 9858
0898 2626 4052 5589 6786 8222 9879
1026 2627 4306 5618 7092 8294 9972
1207 2705 4373 5693 7202 8317
1258 2716 4421 5782 7331 8472
1481 2725 4475 5809 7389 8682
1534 2790 4511 6029 7426 8837
1540 2823 4887 6044 7440 8948

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:19/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 581187
2nd Prize Rs.7000/- 97692
3rd Prize Rs.3500/-
05324 22428 29099 53128 58509
65042 74527 83096 88469 92744
4th Prize Rs.200/-
0462 1552 2988 4493 4707 6005 7256
7917 9541 9890
5th Prize Rs.100/-
0015 1648 3840 4783 5909 6330 6391
7173 8710 9497
6th Prize Rs.50/-
0000 1476 2600 4480 5624 6759 8350
0096 1551 2746 4604 5652 6776 8366
0098 1632 3286 4642 5740 6888 8385
0153 1837 3357 4754 5744 6923 8431
0738 1908 3597 4766 5814 7090 8612
0786 2037 3662 4825 5889 7303 8685
0813 2103 3687 4845 5917 7310 8866
0888 2196 3739 4857 6000 7464 8963
1068 2243 3744 5005 6010 7514 9095
1084 2264 3922 5234 6116 7722 9172
1085 2265 4010 5328 6186 7810
1108 2507 4076 5332 6219 8067
1319 2513 4137 5412 6410 8081
1338 2532 4321 5424 6433 8112
1403 2599 4441 5525 6504 8142

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 145211
2nd Prize Rs.7000/- 54817
3rd Prize Rs.3500/-
05143 08932 22544 32272 38297
41453 49455 86536 88758 95108
4th Prize Rs.200/-
0040 0661 0873 2035 2626 2738 3220
5179 6296 8521
5th Prize Rs.100/-
0282 1213 3531 3972 4123 4449 5172
5728 8628 9333
6th Prize Rs.50/-
0000 2279 3347 4388 5752 7043 8906
0086 2295 3366 4476 5918 7081 8976
0094 2360 3440 4605 5969 7258 9085
0156 2466 3481 4621 5997 7489 9119
0202 2482 3545 4649 6309 7536 9197
0257 2498 3547 4650 6423 7712 9320
0262 2664 3705 4691 6645 7994 9476
0298 2859 3887 4746 6738 8018 9611
0589 3040 3927 5034 6775 8064 9698
0850 3052 3930 5081 6778 8145 9748
1421 3150 3964 5224 6849 8183
1680 3211 4048 5423 6857 8451
1748 3217 4225 5488 6881 8560
2182 3278 4356 5529 7002 8671
2196 3284 4358 5588 7022 8753

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:19/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 888400
2nd Prize Rs.7000/- 84028
3rd Prize Rs.3500/-
01727 02042 28339 31215 47205
47373 51615 71511 76726 80965
4th Prize Rs.200/-
1634 1686 4251 4349 5655 7110 7312
7771 9281 9796
5th Prize Rs.100/-
3253 3640 4268 4886 4978 5687 5833
6764 9176 9629
6th Prize Rs.50/-
0045 1691 2729 4866 6332 7583 9130
0047 1764 3025 4904 6348 7585 9140
0049 1784 3111 4926 6408 7780 9198
0286 1850 3349 4966 6439 7829 9302
0347 1876 3391 5303 6977 7970 9495
0475 1877 3398 5396 7004 8105 9647
0815 1956 3511 5559 7011 8159 9795
0909 2002 3560 5569 7085 8225 9827
0964 2004 3961 5576 7230 8228 9933
1156 2302 4210 5591 7405 8332 9987
1259 2382 4317 5685 7436 8411
1262 2443 4394 5694 7444 8480
1529 2485 4423 5702 7501 8866
1537 2498 4623 6188 7508 8933
1654 2561 4697 6289 7531 9065

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 475573
2nd Prize Rs.7000/- 62313
3rd Prize Rs.3500/-
11481 36207 37036 51607 54137
55806 58564 87312 93705 95227
4th Prize Rs.200/-
0800 1427 3225 6629 7060 7169 7635
8159 9303 9448
5th Prize Rs.100/-
2404 3257 3439 3449 3506 3556 6755
9330 9749 9922
6th Prize Rs.50/-
0010 1132 2683 4163 5644 7293 9064
0168 1371 2793 4307 5719 7825 9331
0503 1445 2901 4418 5737 7970 9362
0505 1461 3010 4639 5953 8045 9507
0587 1473 3076 4708 5981 8174 9578
0652 1619 3263 4834 6026 8342 9703
0660 1628 3273 4886 6211 8351 9737
0920 1848 3379 4966 6406 8450 9791
0937 1938 3516 5058 6530 8463 9938
0944 2101 3643 5074 6585 8515 9985
0969 2128 3648 5116 6649 8571
1011 2169 3729 5127 6677 8591
1056 2560 3814 5509 6892 8951
1057 2567 3894 5518 7183 9011
1107 2681 3979 5533 7208 9035

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:19/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 641296
2nd Prize Rs.7000/- 69954
3rd Prize Rs.3500/-
03812 05742 18304 26381 35623
42621 50898 65911 71305 81657
4th Prize Rs.200/-
0218 1921 1946 3020 3388 4145 4950
7142 8319 9669
5th Prize Rs.100/-
0202 1767 4200 5580 5906 6110 6675
6784 7569 9024
6th Prize Rs.50/-
0125 1419 2741 3984 5655 7285 8394
0213 1563 2789 3989 5753 7334 8486
0294 1712 2906 4142 6039 7395 8604
0322 2046 2985 4302 6422 7603 8775
0324 2103 3012 4344 6477 7686 8797
0462 2210 3396 4371 6541 7699 8956
0477 2261 3423 4563 6660 7700 9138
0624 2324 3497 4787 6661 7728 9398
0688 2340 3578 4872 6693 7765 9626
0790 2400 3602 5017 6757 7789 9637
0865 2449 3656 5190 6764 7844
0890 2470 3686 5211 6780 8005
1065 2586 3692 5297 6821 8115
1353 2660 3779 5499 6868 8121
1395 2700 3976 5520 7066 8355

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 386904
2nd Prize Rs.7000/- 46876
3rd Prize Rs.3500/-
02845 07886 28044 33868 50225
54925 59286 59586 90556 96793
4th Prize Rs.200/-
0397 1060 1258 2362 2835 6092 8027
8131 8348 9403
5th Prize Rs.100/-
1034 1414 3812 4134 5560 6042 6077
6358 6871 6986
6th Prize Rs.50/-
0028 1366 2826 4881 6578 7975 9306
0091 1518 2871 4896 6601 7993 9315
0180 1566 2942 5239 6624 8144 9372
0226 1795 2962 5322 6818 8151 9619
0274 1834 3047 5596 6859 8303 9676
0400 1893 4082 5635 6887 8306 9694
0470 2007 4129 5794 7038 8392 9731
0527 2297 4140 5830 7068 8445 9891
0572 2343 4166 5889 7071 8585 9939
0632 2451 4185 6024 7378 8591 9941
0783 2499 4188 6098 7602 8752
0785 2586 4305 6202 7766 8792
0845 2592 4396 6220 7859 8840
0896 2733 4843 6250 7910 9191
0991 2756 4860 6338 7927 9237

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:19/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 168739
2nd Prize Rs.7000/- 29130
3rd Prize Rs.3500/-
04381 26486 31311 34786 51764
57705 70452 78410 82048 99311
4th Prize Rs.200/-
2552 4257 4678 7663 7734 7829 8407
8929 9476 9655
5th Prize Rs.100/-
0554 0741 0862 1427 3472 3482 6106
7322 8324 8735
6th Prize Rs.50/-
0016 2282 4194 5519 6567 7785 8559
0074 2342 4212 5523 6687 7835 9065
0134 2387 4319 5573 6738 7874 9355
0200 2413 4356 5589 6780 8015 9481
0313 2694 4402 5598 6893 8070 9507
0329 3190 4537 5688 6926 8122 9552
0713 3233 4617 5726 7204 8182 9621
1038 3377 4650 5812 7248 8255 9679
1122 3429 4838 5861 7287 8268 9828
1213 3616 4909 5906 7400 8371 9858
1563 3663 4968 5985 7502 8383
1770 3695 5088 6026 7503 8405
1942 3811 5252 6144 7597 8495
2116 3871 5276 6189 7650 8528
2183 4062 5419 6230 7730 8533

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 736347
2nd Prize Rs.7000/- 63273
3rd Prize Rs.3500/-
03419 14838 27405 38890 63336
64903 75410 85167 85367 91558
4th Prize Rs.200/-
0359 1690 2604 2838 4453 5917 6150
6675 9030 9653
5th Prize Rs.100/-
0069 1647 1866 4762 5835 8504 8639
9286 9700 9968
6th Prize Rs.50/-
0024 1554 2780 4384 6072 7721 9358
0265 1570 2886 4507 6120 7728 9566
0300 1667 3043 4526 6307 7822 9684
0397 1687 3098 4707 6310 7923 9692
0425 1749 3124 4736 6339 7959 9784
0548 1972 3257 4869 6570 7983 9840
0551 2055 3273 4956 6600 8026 9881
0638 2191 3452 5062 6896 8255 9899
0888 2297 3598 5179 6904 8274 9921
0943 2315 3746 5470 7180 8380 9983
1100 2327 3992 5473 7264 8532
1125 2447 4152 5669 7283 8644
1247 2611 4171 5723 7621 8682
1288 2624 4172 5899 7638 8686
1381 2662 4251 6025 7714 9250

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:19/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 454142
2nd Prize Rs.7000/- 87519
3rd Prize Rs.3500/-
19244 21557 32669 65100 65678
76380 76512 87205 98339 98709
4th Prize Rs.200/-
0130 1453 2284 2307 3004 5723 7390
8539 8968 9617
5th Prize Rs.100/-
1808 4586 5065 5171 6176 6354 6667
8159 8376 9984
6th Prize Rs.50/-
0089 1195 2345 4306 6541 8055 9230
0113 1281 2348 4487 6544 8146 9232
0200 1357 2422 4525 6603 8326 9314
0247 1401 2428 4534 6816 8423 9349
0249 1428 2698 4632 6875 8449 9384
0301 1501 2713 4964 6923 8607 9531
0480 1520 2718 5204 7138 8684 9601
0513 1536 3252 5301 7281 8724 9736
0522 1581 3315 5407 7411 8879 9878
0716 1774 3581 5522 7653 8893 9979
0721 1836 3729 5927 7699 8902
0792 1907 3979 6065 7905 9029
0926 1922 4031 6137 7947 9043
0956 2123 4071 6313 8018 9163
1107 2260 4240 6485 8034 9165

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 475407
2nd Prize Rs.7000/- 42960
3rd Prize Rs.3500/-
18570 29395 31411 42152 53491
64835 75689 86430 97112 97759
4th Prize Rs.200/-
0975 1039 3770 3943 4198 4603 4992
6147 6148 8333
5th Prize Rs.100/-
1085 3419 3677 5484 5835 6141 7004
7383 8832 9907
6th Prize Rs.50/-
0099 1805 3507 5188 7025 7870 9047
0141 1817 3560 5190 7068 7918 9094
0258 1821 3674 5273 7095 7922 9213
0295 1859 3758 5430 7105 8021 9219
0444 1950 3779 5657 7130 8028 9293
0587 2175 3857 5693 7214 8047 9427
0764 2326 3888 5923 7254 8071 9440
1130 2592 4280 5993 7265 8131 9610
1295 2739 4308 6138 7287 8232 9873
1541 2825 4377 6266 7373 8406 9903
1566 3111 4389 6426 7492 8667
1574 3145 4667 6624 7498 8916
1601 3213 4905 6627 7520 8954
1701 3269 4940 6675 7563 9023
1791 3399 5084 6768 7645 9040

# 'స్కిల్‌స్కామ్' విచారణ వెకేషన్ బెంచ్‌కి

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వేకేషన్ బెంచ్‌కు బదిలీ అయింది. నేడు కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంలో బెయిల్ పిటిషన్‌పై దసరా సెలవుల తరువాత విచారణ జరపుతామని హైకోర్టు వ్యాఖ్యానించింది. చంద్రబాబు ఆరోగ్యం. భద్రత దృష్ట్యా బెయిల్ పిటిషన్‌పై విచారణ వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. వాదనల అనంతరం చంద్రబాబు తరపు న్యాయవాదుల అభ్యర్దనకు హైకోర్టు అంగీకరించింది. చంద్రబాబు ఆరోగ్యపరిస్థితి దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టు ఆయన తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా కోరారు. ఈ కేసులో ఇతర నిందితులు బెయిల్‌పై ఉన్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు. సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదిస్తూ ఈఅంశంపై మధ్యాహ్నం వరకు గడువుఇవ్వాలనికోరారు. మధ్యాహ్నం తిరిగి కోర్టులో విచారణ ఆరంభమైంది. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు కేసు విచారణను వెకేషన్ కోర్టుకు బదలాయించింది. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ విషయంలోను ఆయనకు వ్యక్తిగత వైద్యుల ద్వారా ఆరోగ్యపరీక్షలకు అనుమతినివ్వాలని బాబు న్యాయవాది లూథ్రా హైకోర్టును అభ్యర్థించారు స్కిల్‌స్కామ్ కేసుతో చంద్రబాబు ఆరోగ్యస్థితిపై దాఖలైన పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారణ జరుపుతుందని జడ్జి తెలిపారు. ఆయన ఆరోగ్య నివేదికను వేకేషన్ బెంచ్‌కు ఇవ్వాలని రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. మరో పక్క చంద్రబాబుతో న్యాయవాదులకు రోజుకు మూడు పర్యాయాలు ములాఖత్‌కు అవకాశం కల్పించాలని ఎసిబి విజయవాడ కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# ఈ దేశాల్లో నేరాలు అతి తక్కువ!

**డెన్మార్క్, అక్టోబరు 19:** జపాన్; సింగపూర్‌లో నేరాలు చాలా తక్కువ స్విట్జర్లాండ్‌లోనూ భద్రత పాళ్లు ఎక్కువే నేరాలు, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన శిక్షలు వీటితో పోలిస్తే మన దేశంల్లో కూడా నేరాలు ఎక్కువే. హత్యలు, అత్యాచారాలు, మోసాల కేసులు ఎక్కువగా నమోదవుతుంటాయిప. వీటి గురించి విన్నప్పుడు.. ఆందోళన పెరిగిపోతుంది. నేరాల్లేని సమాజం ఉంటే బాగుండును. అని అనుకుంటూ ఉంటాం. అసలు నేరాలు లేని సమాజం గురించి పక్కన పెడితే.. నేరాల రేటు అతి తక్కువ దేశాలు చాలానే ఉన్నాయి. ఐస్‌లాండ్ ఎంతో ప్రశాంతత కలిగిన దేశం. నాటి దేశాల్లో తక్కువ జనాభా కలిగినది. ఇక్కడ సైన్యం లేదంటే అర్థం చేసుకోవచ్చు. 2021లో ప్రతి రెండు లక్షల జనాభాకు ఒక నేరం నమోదైంది. ఈ దేశ జనాభా3.73 లక్షలే కావడం గమనార్హం. డెన్మార్క్ నివాసానికి, పర్యాటకానికి సురక్షిత దేశంగా ఉంది. మానవ హక్కులకు ఇక్కడ ఎక్కడాలేని ప్రాధాన్యత ఇస్తారు. పత్రికా స్వేచ్ఛ ఎక్కువ. 2021లో మూడు లక్షల జనాభాకు రెండు నేరాలు నమోదయ్యాయి. ఐర్లాండ్ సంపన్న, అభివృద్ధిచెందిన దేశాల్లో ఒకటి. సంతోషకరమైన దేశం కూడా.ప్రశాంతత, భద్రత కూడా ఎక్కువ. 2021లో 5 లక్షల జనాభాకు రెండు నేరాలు నమోదయ్యాయి. న్యూజిలాండ్ సురక్షిత దేశాల్లో ఒకటి. గొడవలు, నేరాలు చాలా తక్కువ. ఆస్ట్రియా కూడా నివాసయోగ్యమైన దేశం. నేరాలరేటు తక్కువ. నాలుగు లక్షలమందికి మూడు నేరాలు నమోదవుతుంటాయి. సింగపూర్‌లోనూ భద్రత పాళ్లుఎక్కువే. ఇక్కడ నిబంధన ఉల్లంఘన చాలా సీరియస్‌గా తీసుకుంటారు. కఠిన శిక్షలు అమలు చేస్తుంటారు పదిలక్షల జనాభాకు ఒకటే నేరం నమోదవుతుంటుంది. పోర్చుగల్‌లో పని-వ్యక్తిగత జీవితానికి సమ ప్రాధాన్యం ఉంటుంది. పర్యావరణ నాణ్యత మెరుగ్గా ఉంటుంది. వ్యక్తిగత భద్రత ఎక్కువ. ఇక్కడి జనాభా కోటి. 2022లో 3,43,845 నేరాలు నమోదయ్యాయి. ప్రశాంత జీవనానికి అనుకూలమైన టాప్ 10 దేశాల్లో స్లోవేనియా కూడా ఒకటి. ఇక్కడ భద్రత ఎక్కువ. లక్షల మంది జానాభాకు ఇక్కడ 2021లో 2 నేరాలు నమోదయ్యాయి. జపాన్ నాణ్యమైన జీవనానికి పెట్టింది పేరు. జపాన్ ప్రజలు సగటు ఆయుర్ధాయం 85 సంవత్సరాలు. కానీ మన దేశంలో 70 సంవత్సరాలుగా ఉంది. ఇక్కడి నేరాల రేటు నాలుగులక్షల మందికి ఒక్కటంటే ఒక్కటి. స్విట్జర్లాండ్‌లో నేరాల రేటు చాలా తక్కువ. ప్రతి 2 లక్షల మందికిగాను 2021లో అక్కడ ఒక్కనేరమే చోటుచేసుకుంది. చివరగా మనభారత్ గురించి కూడా చెప్పుకోవాలి. ఇక్కడ ప్రతి లక్షమంది జనాభాకు ఏటా 445.5 (2021 లెక్కల ప్రకారం) నమోదవుతుంటాయి.

## ట్రూడో ఆరోపణలను విభేదించడానికి కారణం లేదు: ఆస్ట్రేలియా ఇంటెలిజెన్స్ చీఫ్

**ఒట్టావో, అక్టోబరు 19:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ ఇటీవల కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన ఆరోపణలు రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీసిన సంగతి విదితమే. ట్రూడో చేసిన వ్యాఖ్యలను తాజాగా ఆస్ట్రేలియన్ ఇంటిలిజెన్స్ చీఫ్ మైక్ బర్గెస్ సమర్థించడం విశేషం. ట్రూడో ప్రకటనతో విభేదించేందుకు తనకు ఎటువంటి కారణం కనిపించడం లేదన్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఫైవ్ ఐస్ కూటమి భాగస్వాముల సమావేశంలో పాల్గొన్న సమయంలో విలేకర్ల వద్ద ఈ విధంగా స్పందించారు. 'కెనడా ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలతో విభేదించేందుకు ఎటువంటి కారణం కనిపించడం లేదు. అవి తీవ్రమైన ఆరోపణలు. అలాంటి చర్యలకు ఏ దేశమూ పాల్పడకూడదు' అని బర్గెస్ వ్యాఖ్యానించారు. అలాగే భారత ఏజెంట్ల తదుపిర లక్ష్యం ఆస్ట్రేలియా అవుతుందా? అని ప్రశ్నించగా, 'ఇలాంటి విషయాలపై నేను బహిరంగంగా ఊహాగానాలు చేయను. అది సరైన పద్ధతి కాదనుకుంటున్నాను. మా దేశంలో ఇతర ప్రభుత్వాలు జోక్యం చేసుకుంటున్నాయని లేదా ఆ రకంగా ప్రణాళికలు వేస్తున్నాయని గుర్తిస్తే, అటువంటి పరిస్థితులను మేము సమర్ధవంతంగా డీల్ చేస్తామని చెప్పగలను' అని అన్నారు. దాదాపు నెలక్రితం ట్రూడో చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. భారత్‌లోని కెనడాకు చెందిన సీనియర్ దౌత్యవేత్తను బహిష్కరించింది.

## వారం - వర్జ్యం

తేది : 20-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
షష్ఠి రా.11.25, మూల రా.8.41,
వ.రా.7.06-8.41, 2) తె.5.58 ల॥
దు.మ.12.15-1.02, చిత్త కార్తె
శుభసమయం లేదు ఉ.6.00-6.50
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగాలలో స్థానమార్పులు.

**వృషభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకుని లాభపడతారు.

**మిథునం :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**కర్కాటకం :** ఇంటాబయటా ఏర్పడిన చికాకులు కొంతవరకు తొలుగుతాయి.

**సింహం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కన్య :** నూతన వస్తు సేకరణ. కుటుంబ సభ్యులలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**తుల :** సంతానంనాకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. తండ్రి నుండి ధనలాభం పొందుతతారు.

**కుంభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలుకవ అవసరం.

**మీనం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గరుడుని సేవకు నిండిన కొండ

## గ్యాలరీల్లోకి చేరిన భక్తులు



భక్తుల సౌకర్యాలపై ఆరాతీస్తున్న చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఇఒ ఎవి ధర్మారెడ్డి తదితరులు

**తిరుమల,అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి జరిగిన గరుడవాహనసేవకు లక్షలాదిమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. దసరాసెలవులు, వారాంతపులోజులు గరుడసేవ రావడంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా,కర్నాటక రాష్ట్రాల నుండి భారీగా భక్తులు చేరుకున్నారు. గురువారం ఉదయం మోహినీఅవతారం వాహనం ముగిసిన వెంటనే మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి భక్తులు చేరుకున్నారు. తిరుమలకొండ ఎటుచూసినా జనం ఖానాలా మార్చేశారు. పూర్తిగా నాలుగుమాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి వెళ్లే భక్తులు ఆయా నిర్దేశిత మార్గాల్లో తప్ప ఇంకెక్కడా ప్రవేశించడానికి వీలులేకపోయింది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడసేవను తిలకించడానికి భారీగా భక్తులు రావడంతో ఇబ్బందులు లేకుండా ఉదయం 7గంటల నుండి రాత్రి 8గంటలవరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, టీ, సుండలు పంపిణీ చేశారు.

గురువారం ఉదయం నుండే తిరుమలలో భక్తుల సంఖ్య మోస్తరుగా పెరిగింది. గురువారం ఉదయానికి భక్తులు గ్యాలరీల్లోకి చేరుకున్నారు. 2.50 లక్షలు మంది భక్తులు గ్యాలరీల్లో సామర్థ్యంవుంది. మధ్యాహ్నం 2 గంటలకే దాదాపు 1.50లక్షలమంది భక్తులు గ్యాలరీల్లో నిండిపోయారు. మధ్యాహ్నం తిరుమలలో ఆలయ దక్షిణమాఢ, ఉత్తరమాఢ వీధుల్లో గ్యాలరీలు పూర్తిగానిండాయి. సాయంత్రం 3గంటలకు నాలుగుమాఢవీధులు గ్యాలరీలు నిండిపోవడంతో ఆ తరువాత భక్తులను ఖాళీలను బట్టి క్యూలైన్లలో అనుమతించారు. గరుడవాహన సేవకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు,టిటిడి పటిష్ట ఏర్పాట్లుచేసింది. క్షుణ్ణంగా తనిఖీచేసిన తరువాతే భక్తులను గ్యాలరీల్లోకి అనుమతించారు.

**నిరంతరాయంగా అన్నప్రసాదాలు:**
గరుడసేవ వీక్షణకు వచ్చిన భక్తులు గ్యాలరీల్లో వున్నవారందరికీ ఉదయం 8గంటల నుండినిరంతరాయంగా భక్తులకు సాంబారన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం పులిహోర, సుండలు, తదితర అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీచేశారు. అన్నప్రసాదం విభాగం అధికారులు నిరంతర కృషితో శ్రీవారి సేవకులు, స్కౌట్స్‌గైడ్స్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీచేశారు. సాయంత్రం 6.30గంటలకే గరుడవాహనసేవను ప్రారంభించి అర్ధరాత్రి 12గంటల వరకు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

**ఊరటనిచ్చిన ఎల్ఇడి స్క్రీన్లు:**
గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులు గరుడవాహన సేవను వీక్షించేందుకు ఆలయ మాఢవీధుల్లో ,భక్తుల రద్దీ వున్న ఇతరప్రాంతాల్లో పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటుచేశారు. తిరుమలలో అన్ని ప్రధాన కూడళ్లలో పెద్దపెద్ద స్క్రీన్లు ఏర్పాటుచేయడంతో అక్కడి నుండే గరుడసేవపై స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.

**పూర్తితనిఖీల్లో అధికారులు:**
గరుడసేవ ఆరంభానికి ముందు మధ్యాహ్నం నుండే తిరుమలలో అనేక ప్రాంతాలల్లో, మాఢవీధుల్లోని గ్యాలరీలను టిటిడిచైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఎక్కడికక్కడే ఎప్పటికప్పుడు సిబ్బంది,భక్తుల సౌకర్యాలపై ఆరాతీస్తూ తనిఖీలు చేశారు. గ్యాలరీల్లో ఉన్న భక్తులను పలకరిస్తూ అందుతున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడంతో టిటిడి కూడా సేవలపై ఒకింత ఆనందం వ్యక్తం చేసింది.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలు



## మోహినీ అలంకారంలో శ్రీనివాసుడు

**తిరుమల, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం వేంకటాద్రిపర్వతంపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి గురువారం ఉదయం మోహినీ అలంకారంలో ముగ్ధమనోహరంగా భక్తులను కటాక్షించాడు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకుని ఆలయంలోపల నుంచి వెలుపలకు పల్లకీపై వచ్చిన శ్రీనివాసుడు శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఆపద మొక్కులవాడు శ్రీమలయప్పస్వామి దంతపుపల్లకిపై చేతిలో బంగారపు చిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయముందుకు విచ్చేశాడు. కమనీయమైన శ్రీకాంతునిరూపం జగత్సమ్మోహకంగా కనువిందుచేసింది. "పుంసాంమోహన రూపాయ"అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా,పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఈ జగత్తునుంచి బయటపడటానికి మోహినీరూపంలో తిరుమల మాఢవీధులలో ఊరేగిన మలయప్ప దర్శనమిచ్చారు.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా గరుడసేవ



**తిరుమల, అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి జరగడం ప్రత్యేకత. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీనివాసుడు తనకెంతో ప్రియమైన గరుడుని వాహనంగా చేసుకుని దివ్యమైన మంగళరూపంలో గురువారం రాత్రి భక్తులను కటాక్షించాడు. జగన్నాటకసూత్రధారి శ్రీమలయప్ప స్వామి తనకిష్టమైన గరుడునిపై విహరించారు. రాత్రి 6.30 గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి దాసుడని స్వామి తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు.

## మహాచండీ దేవి అలంకారంలో ముత్యాలమ్మ అమ్మవారు



**శ్రీకాళహస్తి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. గురువారం అమ్మవారికి ప్రత్యేకత కాబట్టి మహిళా భక్తులు శక్తి ఆలయాలకు, కొండకింద వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో, ఏడుగంగమ్మలు నిలుచు స్థలంలోనూ శీతలాంబ అలయం, వాసవి కన్యకారపరమేశ్వరి ఆలయాల్లో మహిళా భక్తులు సందడి చోటు చేసుకుంది. గురువారం ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబదేవి ఆలయం ఎదురుగా ఉన్న బొమ్మల కొలువులో స్కందమాతాదేవి అలంకారం జరపగా, ముత్యాలమ్మకు మహాచండి దేవి ఆలంకారం జరిపారు. మహిళా భక్తులు భవానిమాల ధరించి పూజలకు హాజరయ్యారు. ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ ఆలయం, అలాగే ఏడుగంగమ్మల ఆలయంలో 'స్కందమాత ఆలంకారం'ప్రత్యేక అలంకారాలు జరిపారు.ఇక ఆలయాల్లో నేతి దీపాలతో కళకళ లాడింది. ఆలయాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం, అలాగే తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారి రూపాల అలంకారాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అమ్మవారికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారం ప్రత్యేకంగా కనబడింది. ఇక బొమ్మల కొలువులో వెలసిన అమ్మవారికి స్కందమాతా దేవి అలంకారాన్ని ఆలయ అలంకార గురుకుల్ రాజేష్,సూరిలు కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు తీర్చి దిద్దారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న దుర్గమ్మ కొండపై అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకారం నిర్వహించారు.కాగా బజారు వీధిలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ధనలక్ష్మి అలంకారం నిర్వహించారు.

**అమ్మవారి ఆలయాల్లో . . .**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని దక్షిణ కాళి మాత ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటేత్తారు. అమ్మవారి విగ్రహం ప్రత్యేక రూపంలో ఉంటుంది. అమ్మవారు వీణావాణిగా దర్శనమిస్తున్నారు. ఇక పట్టణంలోని పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలతో ఆకట్టుకుంటున్నారు. ఇక్కడ నిర్వాహకులు వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకాకర్షణగా ఉంది.

### లిడ్‌క్యాప్ భూముల అన్యాక్రాంతంపై
## భవిష్యత్ పోరాటాలకు కమిటీ
### ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐక్య కమిటీ నేతలు



**తిరుపతి, అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** లిడ్ క్యాప్ భూముల్లో మాదిగ లిడ్‌క్యాప్ భూముల పరిరక్షణకు వారంరోజుల్లో ఓ కమిటీ ఏర్పాటుకు సమావేశం తీర్మానించింది. గురువారం లిడ్‌క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ పి.సుబ్బయ్య అధ్యక్షతన తిరుపతిలో జరిగిన సమావేశంలో ఎస్సీఎస్టీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరాటపు సుధాకర్ మాట్లాడుతూ మాదిగల సంక్షేమం కోసం వారి అభివృద్ధికి ఐదు ఎకరాల భూములను ప్రభుత్వం కేటాయిస్తే, ఆక్రమించుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. లిడ్‌క్యాప్ భూములను ఎవరు అక్రమణలకు ప్రయత్నించినా అడ్డుకుంటామని తిరుపతి,చిత్తూరు ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యకమిటీ స్పష్టం చేసింది. స్పందనలోకూడా ఈ భూముల పరిరక్షణకు వినతిపత్రం అందించినా, స్పందన లేదని అన్నారు. కొందరు కబ్జాదారులు తమకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయడంపై బెదిరిస్తున్నారని చెప్పారు.

## అలరించిన బిహూ, సోంగి ముఖోటా, డ్రమ్స్



**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకండలవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం మోహినీఅలంకారంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన అపూర్వ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 12 కళాబృందాల్లో 313మంది కళాకారులు పాల్గొని ప్రదర్శనలిచ్చారు. బిహూ అస్సాంరాష్ట్ర సాంప్రదాయ జానపదనృత్యం. ఇది సాధారణంగా వసంతరుతువును స్వాగతిస్తూ యువతీయువకులు ప్రదర్శించే నృత్యం.మహారాష్ట్రకు చెందిన జానపదనృత్యం సోంగి ముఖోటాను పూణేకి చెందిన కళాబృందం ప్రదర్శించింది. 25మంది సభ్యులు 25కిలోల బరువున్న రంగురంగుల దుస్తులు ధరించి చక్కగా నృత్యప్రదర్శన చేశారు. శ్రీవేంకటేశ్వర సంగీత నృత్యకళాశాల విద్యార్థులు మోహి నీ అవతార నృత్య ప్రదర్శన భక్తు లను సమ్మోహనపరిచింది. రాజమండ్రికి చెం దిన దుర్గానాగమ ణి బృందం డప్పు నృత్యం,హైదరాబాద్‌కు చెందిన అభిరామి బృందం ఒడిస్సీ నృత్యంతో అలరించారు. తెలంగాణా వరంగల్‌కు చెందిన రాహుల్ బృందం కావడి నృత్యాన్ని, రాజమండ్రికి చెందిన సుమన్ డ్రమ్స్‌విన్యాసాలతో, కొత్తగూడెంకు చెందిన వాసు బృందం కోలాటాలతో అలరించారు. కర్నాటక బళ్ళారి కంప్లికిచెందిన కృష్ణ బృం దం కొంబుక హాలేఅనే జానపద నృత్యం భక్తులను విశే షంగా ఆకట్టుకుంది.

## చెంగాళమ్మకు శాస్త్రోక్తంగా శివయ్య సారె అందజేత



చెంగాళమ్మ తల్లికి సారె తీసుకెళ్తున్న శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్, సభ్యులు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలకు సారె అందించే మంచి సంప్రదాయాన్ని ప్రస్తుత శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల సారధ్యంలో ప్రవేశ పెట్టారు.ఈ నేపధ్యంలో ప్రస్తుతం దసరా సంబరాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు శివయ్య సన్నిధి నుంచి పలు దేవాలయాలకు సారె అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో వెలసిన సూళూరుపేట చెంగాళమ్మ సారెను అందించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేకాహ్వితులు వేదపండితులు ఆలయాధికారులు కలసి అమ్మవారికి సారెను అందించారు.

**సమసమాజ స్థాపనకే సారె సంప్రదాయం:**
ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు సమన్వయంతో పని చేయాలనేలక్ష్యంతో దేవాలయాలను సమన్వయం చేస్తూ సారెఅందించే కొత్త సంప్రదాయాన్ని వైకాపా ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఈ నేపధ్యంలో తాము ఇటు కాణిపాకం,వెంకటగిరి, శ్రీశైలం, విజయవాడలకు సారె అందిస్తున్నట్లు వివరించారు.అంతేకాక ఆయా దేవాలయాల ప్రదాన్యతను గుర్తించి ఆయా జిల్లాల్లో ప్రచార రథాలను పంపుతున్నామని తెలిపారు. ఆలయాలకు సంబంధించి నేటి తరం యువతకు అవగాహనకు ప్రభుత్వం మంచి సంప్రదాయాలను అమలు చేస్తున్నట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

## ఆచార్య రాచపాళెంకు సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం



**అనంతపురం బ్యూరో: అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రముఖ సాహితీవేత్త ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డికి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం దక్కింది. 2006 నుండి సాహితీ వేత్త శాంతినారా యణ సతీమణి విమలశాంతి జ్ఞాపకార్థం స్థాపించిన 'విమల శాంతి సాహిత్య సేవా సమితి' ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో తెలుగు సాహితీ వేత్తలకు ప్రతిష్టాత్మకంగా సాహిత్య పురస్కారాలు అందించి గౌరవిస్తున్న విషయం తెలిసిందే. 2021నుండి విమల స్మారక సాహిత్య పురస్కారాలతోపాటు విమల స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కా రాలను అందిస్తోంది. ఇందులో భాగంగాఈ సంవత్సరం సాహిత్య జీవిత సాఫల్య పురస్కారానికి ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డిని జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. ఈ పురస్కారసభ స్థానిక ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలోనిఆడిటోరియంలో ఈ నెల 22న ఉదయం 10 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం. 506/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 16.10.2023
శ్రీకాకుళం జిల్లాలో 01 పనికి అంచనా విలువ : రూ. 15.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ లభించు తేది: 20.10.2023, ఉ.11గం. నుండి 27.10.2023, సా.4.00గం. వరకు. ఇతర వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9100120607.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య శాఖ, శ్రీకాకుళం.
DIPR.No. 11309/CL/Advt/1/1/2022-23 తేది: 19.10.2023

## 'గరుడ'కు అశేష భక్తజనం
### మధ్యాహ్నం 2గంటలకే నిండిన గ్యాలరీలు

**తిరుమల,అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు... ఆపై నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ కావడంతో వాహనాన్ని వీక్షించేందుకు గురువారం తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. గరుడసేవ రద్దీ ముందుగానే ఊహించిన టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు,ఏర్పాట్లు చేపట్టారు. మాడ వీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాల గేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా వెల్లడించారు. అశేషంగా వచ్చిన భక్తుల సంఖ్యతో మాఢవీధులు పూర్తిగా నిండిపోయాయి. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ వీక్షణకు ఆంధ్రప్రదేశ్ నుంచేగాక తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భారీగా భక్తులు రావడంతో తిరుమలకొండలు భక్తజనసందోహంగా మారింది. మధ్యాహ్నం 2గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 1.50లక్షల మంది భక్తులు నిండిపోయారు. దాదాపు 50వేలమందివరకు భక్తులు సాయంత్రం వరకు గ్యాలరీలోకిచేరుకున్నారు.

గ్యాలరీలను టిటిడి అధికారులు, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, పోలీసు అధికారులు మాడవీధుల్లో వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు తిరుమలలో ఆలయ దక్షిణమాడ, ఉత్తర పడమర వీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. గ్యాలరీల్లోని భక్తులకు 2వేల మంది శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,మజ్జిగ పంపిణీచేశారు.

## 23 మందికి వైఎస్సార్ జీవన సాఫల్య, నలుగురికి సాఫల్య అవార్డులు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా గత మూడేళ్ళగా ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య.సాఫల్య పురస్కారాలను అందిస్తోంది.2023 సంవత్సరానికి ఈ పురస్కారాలకు ఎంపికైన వారి వివరాలు గురువారం ప్రకటించింది. అవార్డు గ్రహీతల వివరాలను ప్రభుత్వ (కమ్యూనికేషన్స్)సలహాదారులు జివిడి కృష్ణమోహన్ సచివాలయం పబ్లిసిటీ సెల్‌లోఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య, సాఫల్య పురస్కారాలను ఎపి ప్రభుత్వం అందిస్తోందన్నారు.ఈఏడాది ఈ అవార్డులకు 27మంది ఎంపికయ్యారన్నారు. వీరిలో నలుగురికి సాఫల్య అవార్డులకు, 23 మంది జీవన సాఫల్య అవార్డులకు ఎంపికైనట్లు తెలిపారు.అన్ని రంగాల్లో లబ్ధప్రతిష్టుల వ్యక్తిగత అభ్యర్ధన,జిల్లా కలెక్టర్లు నామినేషన్స్ చేసిన నామినేషన్స్ ద్వారా ఎంపిక చేసామన్నారు. వ్యవసాయరంగంలో వంగి వినీత(సాఫల్య పురస్కారం) వైవి మల్లారెడ్డి అనంతపురంలు కళలు, సాంస్కృతిక రంగంలో శ్రీకాకుళంకు చెందిన రంగస్థల కళాకారుడు యడ్ల గోపాలరావు,తిరుపతికి చెందిన కలంకారీ కళాకారుడు తలిసెట్టి మోహన్, బాపట్లకు చెందిన హరికథా కళాకారుడు కోట సచ్చిదానందశాస్త్రి, శ్రీకాకుళంకు చెందిన తప్పెటగుళ్ళు కళాకారుడు కోన సన్యాసి, కాకినాడు ఉప్పాడ హ్యాండ్‌లూమ్స్‌కు, కృష్ణా జిల్లాకు చెందిన ప్రఖ్యాత చిత్రకారుడు ఎస్వీ రామారావు, నేపథ్య గాయని రావు బాలసరస్వతి,ప్రకాశం జిల్లాకు చెందిన చిత్రకారుడు, రచయిత తల్లావఝ్జల శివాజీ, అనంతపురానికి చెందిన చింగిచెర్ల కృష్ణారెడ్డి, ప్రకాశం జిల్లాకు చెందిన నాదస్వరం దంపతులు కలీ సాహెబ్ మహబూబ్, షేక్ మహాబూబ్ దంపతులకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి. తెలుగు భాష-సాహిత్యంలో ఖదీర్ బాబు, మహెజబీన్‌లకు సాఫల్య, బేతవోలు రామ బ్రహ్మం, నామిని సుబ్రహ్మణ్య నాయుడు, అట్టాడ అప్పల నాయుడులకు జీవన సాఫల్య పురస్కారాలు లభించాయి. క్రీడల్లో కరణం మల్లీశ్వరి, పుల్లెల గోపీచంద్‌లకు, వైద్యరంగంలో ఇండ్ల రామసుబ్బారెడ్డి (మానసిక వైద్యం) ఈసీ వినయ్‌కుమార్‌రెడ్డి (ఈఎన్‌టీ)లకు, మీడియారంగంలో గోవిందరాజు చక్రధర్, హెచ్చార్కే, సమాజసేవలో బెజవాడ విల్సన్, శ్యాంమోహన్,విజయవాడ నిర్మల హృదయభవన్, గోపరాజు సమరంలకు జీవనసాఫల్య అవార్డులు లభించాయి. వీరందరికి అవార్డులను నవంబర్1న విజయవాడలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో సిఎం జగన్ స్వయంగా అందజేస్తారు. జీవన సాఫల్య పురస్కారంగా అవార్డికి రూ.10లక్షలు, జ్ఞాపిక, ఇతరాలు సాఫ్యల పురస్కార గ్రహీతకు రూ.5 లక్షల అవార్డు.జ్ఞాపిక ఇతరాలు అందజేస్తారు.అవార్డుల ఎంపిక కమిటీలో సజ్జల రామకృష్ణారెడ్డి,దేవులపల్లి అమర్, జివిడి కృష్ణమోహన్, సిఎం రాజకీయ కార్యదర్శి ముత్యాలరాజు, ఐఅండ్ పీఆర్ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి,వివిధ శాఖల ముఖ్యకార్య దర్శులు సభ్యులుగా ఉన్నారు.



అవార్డులు ప్రకటిస్తున్న జివిడి కృష్ణమోహన్

GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE
EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME, STATION HQ (ECHS CELL), SECUNDERABAD. Ph.: 09154079624, E-mail : echsstnhqsecbad@gmail.com

EMPLOYMENT NOTICE

(1) ECHS invites applications to engage following Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis in 15 ECHS Polyclinics, under the AOR of Station Head quarters, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at various locations as given below.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 07 | Anantapur, Chittoor, Golconda, Guntur, Mahbubnagar,Secunderabad II & Vijayawada |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 04 | Secunderabad-I, Golconda, Giddalur & Guntur |
| Medical Officer | MBBS | 75,000/- | 22 | Karimnagar, Anantapur, Chittoor, Eluru, Giddalur, Guntur, Kadapa, Khammam, Kurnool, Nellore, Secunderabad-I Secunderabad-II, RC Hyderabad, Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 11 | Anantapur, Eluru, Giddalur, Golconda, Guntur, Kadapa, Kurnool, Mahbubnagar, Vijayawada Secunderabad I & Secunderabad II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 07 | Anantapur, Chittoor, Guntur, Eluru, Kadapa, Golconda & Mahbubnagar |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 11 | Anantapur, Chittoor, Eluru, Giddalur, Khammam, Kurnool, Nellore, Secunderabad-1 ,Vijayawada, Kadapa & Secunderabad-II |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 12 | Anantapur, Chittoor, Eluru, Giddalur, Karimnagar, Khammam, Kurnool, Mahbubnagar, Nellore, Secunderabad 1, Vijayawada, Golconda |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 04 | Giddalur, Guntur, Golconda & Secunderabad-1 |
| Nursing Assistant | BSc Nursing, GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 11 | Anantapur, Chittoor, Giddalur, Kadapa, Karimnagar, Nellore, Golconda, Secunderabad-1 & Secunderabad-II, |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 04 | Giddalur, Guntur, Golconda & Secunderabad-1 |
| Clerk & DEO | Graduate/Class I Clerical Trade (Armed Forces) | 16,800/- | 07 & 03 | Chittoor, Golconda, Giddalur, Guntur, Secunderabad I , Eluru Regional Centre, Hyderabad |
| IT Net Technician | Diploma/Certificate/Equivalent in IT Networking & Computer Application | 28,100/- | 02 | Secunderabad-I & Regional Centre, Hyderabad |
| Female Attendant | Literate | 16,800/- | 03 | Anantapur, Kadapa & Chittoor |
| Chowkidar & Peon | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 05 & 01 | Chittoor, Eluru, Kurnool, Karimnagar & Nellore Golconda (Peon) |
| Driver | 8th Class / Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Anantapur, Chittoor, Kadapa, Khammam, Karimnagar, Mahbubnagar & Nellore |
| Safaiwala | Literate | 16,800/- | 09 | Anantapur, Eluru, Giddalur, Golconda, Khammam, Mahbubnagar, Nellore, Secunderabad-II & Vijayawada |

**(2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see www.echs.gov.in>Policies>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters/ECHS Polyclinic. For additional details, contact on Tele No. 09154079624 & email ID : echsstnhqsecbad@gmail.com. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per requisite format alongwith self attested photocopies of testimonials in support of educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates,Discharge book & PPO) will be submitted to Station Headquarters ECHS Cell, c/o Station HQ ECHS Cell, HQ TASA, Near Rashtrapati Nilayam, Secunderabad 500010, Telangana by **04 Nov 2023 (1800hours)**. Any application received after **04 Nov 2023** will not be accepted. No online applications will be accepted. **(4) Interview Date, Timing & Venue.** Date & Time of interview will be intimated to all Accepted applicant through email. **(5)** Only candidates meeting the Qualitative Requirements should apply. **(6)** Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/course, work experience and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **(7)** No TA/DA is admissible.

20-10Pg4 :Layout 1 1/1/02 6:08 AM Page 1



వార్త


పీపా పెద్దదయినా చిన్న రంధ్రం ఉంటే అంతా వృధాయే.

-బేకర్ ఎడ్డీ

# రైతుల చుట్టూ నేతల ప్రదక్షిణలు

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనే పాతకాలపు సామెత వాస్తవమని అంగీకరించక తప్పని పరిస్థితులు రానున్నాయేమోననిపిస్తున్నది. ఊహించని విధంగా భూముల ధరలు విపరీతంగా పెరగడం, ఇంతకాలం భూమిని, ఆ భూమిని నమ్ముకున్న రైతులను పట్టించుకోని రాజకీయ నేతలు ఒక్కసారిగా రైతులపై కరుణ, అభిమానంతో వరాల వర్షాలు కురిపిస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సాధారణంగా ఆపదమొక్కులు మొక్కడం సహజమే. కానీ గత దశాబ్దకాలంగా రైతుల పట్ల అన్నోఇన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేస్తూనే ఉన్నారు. అందులో కొన్నిపార్టీలు కొంత మేరకు చేస్తున్నా మరికొందరు నేతలు మాటలకే పరిమితమవుతున్నారు. అయితే ఈసారి ఐదురాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో మాత్రం మేనిఫెస్టోలో కానీ, ప్రసంగాల్లో కానీ రైతులకు, వ్యవసాయానికి అగ్రపీఠం వేస్తున్నారనే చెప్పొచ్చు. రైతులను, వ్యవసాయరంగాన్ని విస్మరించడం వారి సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల పశ్చాత్తాపపడి త్రికరణశుద్ధిగా వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించేందుకు ఈ వాగ్దానాలు, పథకాల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారో లేక ఓట్ల ఆశలోపడి రైతుల మనసులకు దగ్గరయ్యేందుకు ఈ విన్యాసాలు చేస్తున్నారేమోకానీ దాదాపు అన్ని పార్టీలు అడిగినవే కాదు అడగని వరాలు కూడా ప్రకటిస్తున్నారు. వ్యవసాయ ఆధారితమైన భారత్ లాంటి దేశంలో ఈ పరిణామం ఆహ్వానించదగినదే. కానీ ఇలాంటి పరిణామాలు భవిష్యత్‌లో చోటు చేసుకుంటాయని ఒక సినీకవి ఎంతోకాలం క్రితమే ఊహించారు. దాదాపు ఆరేడు దశాబ్దాల క్రితం ఆయన ఒక పాటరాస్తూ 'కల్లాకపటం కాననివాడా, లోకంపోకడ తెలియనివాడా... పాలిటిక్స్‌తో బతికేవారు, ప్రజాసేవ అని అరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లే, ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు, నీవే దిక్కని ఒత్తురుపోవోయ్... అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ కవి వ్యక్తం చేసిన ఆశాభావం ఇంతకాలం నిజమయ్యే రోజులు కనుచూపులో లేవని పెదవి విరిచిన వారే నేడు మారుతున్న పరిస్థితులు, పార్టీల నేతలు చేస్తున్న వాగ్దానాలు, ప్రకటిస్తున్న పథకాలతో రోజులు మారుతున్నట్లు కన్పిస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు వ్యవసాయరంగాన్ని పట్టించుకోలేదని, ఏమీ చేయలేదని చెప్పడం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వ్యవసాయ రంగంపై దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత మరోఅడుగు ముందుకువేసి రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టి, కరెంట్ సమస్యలు చాలా వరకు తగ్గించగలిగారు. ఇవే పథకాలు ఇతరరాష్ట్రాల్లో ప్రవేశపెట్టకపోయినా ఏదోఒక రూపంలో రైతులకు చేయూతనిచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. అయినా వ్యవసాయరంగ పరిస్థితి ఏ మాత్రం మారకపోగా దిగజారిపోతున్నది.వేలకువేలు అప్పు తెచ్చి సాగుచేసిన పంటలు రకరకాల కారణాలతో అడుగంటిపోతుంటే రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఈసారి దేశంలో సగానికిపైగా జిల్లాల్లో కరవు ఛాయలు కన్పిస్తున్నాయని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకోఏమోకానీ ప్రకృతి కూడారైతులపై పగబట్టి, పంతంబూని వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కరవులకు, వరదలకు కొరత లేకుండాపోతున్నది. వ్యవసాయం తప్ప మరో జీవనాధారం లేక గ్రామాన్ని, పరిసరాలను వదిలిపెట్టిఎక్కడికి వెళ్లాలో తెలియకవారు పడుతున్న వేదన గుండెను పిండేస్తున్నది. మరోకపక్క దేశంలో ఎన్నో ప్రాంతాలు మంచి నీటి కాలుష్య కాటుకు గురైనవేనని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా భూగర్భజలాల వినియోగం నానాటికీ పెరిగిపోతున్నది. అందుకు అనుగుణంగా భూగర్భజలాల భర్తీకి నిర్దిష్టమైన ప్రణాళికాబద్ధమైన గట్టి ప్రయత్నాలు జరగడం లేదు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా యేటా 250ఘనపు మీటర్ల భూగర్భజలాలు భారత్‌లో వినియోగిస్తున్నారు. దేశంలో 6వేల 572 భూగర్భజలాల బ్లాకులుండగా వాటిలో డెబ్భైశాతం పైగా బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. ఇదే పరిస్థితి మిగతా బ్లాకుల్లో కూడా విస్తరిస్తే పూర్తిగా భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్‌లో బోరుబావుల సంఖ్య గత ఏడుదశాబ్దాల్లో 160రెట్లకుపైగా పెరిగి దాదాపు మూడున్నర కోట్లకు చేరుకున్నట్లు అనధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి.వీటివల్ల పేద రైతులకు కొంత లాభం చేకూర్చినా నీటిసంరక్షణ పద్ధతులు పాటించకుండా బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారితీస్తున్నది.పంజాబ్‌లో 75శాతం,రాజస్థాన్‌లో 60 శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం అధికంగా భూగర్భజలాలు వాడుకుంటున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు,మూడు దశాబ్దాల్లో జలవనరుల్లో 60 శాతంపైగా నీరు హరించుకుపోతుందని ప్రపంచ బ్యాంకు నివేదిక హెచ్చరించింది. భూగర్భజలాలు అంతకంతకు అడుగంటిపోవడం, గ్రామీణ జీవనంపై తీవ్రప్రభావం చూపుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇక వ్యవసాయాన్ని సంక్షోభంలో నెడుతున్న నాసిరకం, నకిలీ విత్తనాలు, మందులతోపాటు గిట్టుబాటుధర విషయంలో కూడా పాలకులు దృష్టి పెట్టాలి. దేశవ్యాప్తంగా ఇప్పుడు రైతుల్లో ఆశలు పెరుగుతున్నాయి. మంచి రోజులు వస్తున్నాయనే విశ్వాసం ఏర్పడుతున్నది. విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. రైతుల్లో ఆ విశ్వాసం పెంపొందించేందుకు మాటలు, వాగ్దానాల్లో కాక చేతల్లో చూపాలి.

విషయాలను యధాతథంగా చూడగల నేర్పరితనంతోబాటు, వాటిని నిర్వహించవలసిన రీతిలో నిర్వహించడమే లోకజ్ఞానం.




చార్లెస్ ఎడ్వర్డ్

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవెన్‌సన్

## ప్రజావాక్కు



### అందరూ మోసగాళ్లే

తెలంగాణ ప్రజల కలనుసాకారం చేసిన సోనియాగాంధీ దేవత అని, ఆవిడకి కోటి దండాలు పెట్టినా తక్కువే అని టిఆర్‌ఎస్‌ని కాంగ్రెస్‌పార్టీలో విలీనంచేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటానని కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నేనుండనని,దళితుడిని ఆపదవిలో కూర్చుండబెడతానని ఉద్యమ సమయంలో ఇలామాట్లాడిన కెసిఆర్ తన మాటలను మరచిపోయారు. సోనియాకి కోటి దండాలు కాదు కనీసం ఒక్క దండమైనా పెట్టలేదు. రాష్ట్రం తన చేతుల్లోకి వచ్చాక ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీ మొహం అయినా చూడలేదు. ఆ పేరు కూడా ఎప్పుడూ ఉచరించలేదు. కెసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదు. కానీ తన కుటుంబ సభ్యులందరికి మంత్రి పదవులిచ్చుకున్నారు. మునుగోడులో బిఆర్‌ఎస్ గెలుపుకి సహకరించిన కమ్యూనిస్టులకి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. ఇక ముందు వారితో కలిసి పనిచేస్తానని అన్ని ఎన్నికల్లోనూ సీట్లు ఇస్తామని చెప్పి స్నేహహస్తాన్ని అందించారు. అయితే ఆ తరువాత ఆయన ఇవేమీ చేయలేదు. అందించిన హస్తాన్ని కూడా వెనక్కి పెట్టేసుకున్నారు. ఇలా ఎన్నోసార్లు మాట తప్పారు.

-మిథునం, హైదరాబాద్

### విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

తెలంగాణ వస్తే చదువులు, కొలువులు వస్తాయని ఆశించిన విద్యార్థులు, నిరుద్యోగులకు పదేళ్ల ఏలుబడి తర్వాత కూడా నిరాశేమిగిలింది.ముఖ్యమంత్రి కలగా మొదలు పెట్టిన కెజినుండి పిజి వరకు ఉచిత విద్య అద్దె భవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్య అందరికీ అందిందన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరో పక్క భవనాలుఉండి,విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులను అబద్ధాలతో, అశాస్త్రీయ కారణాలతో, రేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులులేక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి.

-అమృతరాజ్, హైదరాబాద్

### దళిత వికలాంగుల సంక్షేమం!

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రాజకీయపార్టీ వారి మేనిఫెస్టోలో దళిత వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. సంక్షేమపథకాలలో దళితులు, వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రారంభించాలి. ప్రతిరాజకీయ పార్టీ తమ మేనిఫెస్టోలో వీరి సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించే విధంగా, నిధులు, నియామకాలకు ప్రాధాన్యత కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### అతిపెద్ద మహమ్మారి

రెండేళ్లక్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గజగజలాడించింది.అయితే ఇటువంటివి వందేళ్లకొకసారి అవకాశం ఉంటుంది.దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజురోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ప్రపంచంలో ఆకలితో ఉన్నవారిలో60శాతం మంది మహిళలేఉన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 మిలియన్ల మంది పిల్లలు తక్కువ బరువుతో పుడుతున్నారు.ఇందులో కూడా 96.5 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోఉన్నారు. జనాభా 2050 నాటికి ప్రపంచ జనాభా 9.6 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తిని పెంచడం అంటే తక్కువ ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేసి కొంతలో కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు. ఆహారపు కొరతను తగ్గించడానికి హరిత విప్లవం కొంతవరకు దోహదపడింది. అయితే దిగుబడులు పెంచడానికి రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల నేల కాలుష్యం పెరిగింది.

-యం.రాం ప్రదీప్, తిరువూరు

### అవార్డుల పండుగ

ఇటీవలే భారతదేశ రాజధాని ఢిల్లీ వేదికగా విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో భారతీయ సినిమా రంగానికి సంబంధించిన పలు భాషలకు చెందిన అత్యంత ప్రతిభావంతమైన అతిరథ మహారథులకు, నటీనటులకు, దర్శకులకు,నిర్మాతలకు,సంగీతదర్శకులకు, రచయితలకు, నేపథ్య గాయకులకు, సినీ విమర్శకులకు జాతీయ అవార్డులు లభించడం అనేది నిజంగా ఒకగొప్ప పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నది అనడంలో ఎలాంటి సందేహం లేదు. విధంగా చెప్పాలంటే ప్రజలను చైతన్యం చేయడానికి ఉపయోగపడే ఒక వేదిక.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### ఆధునిక టెక్నాలజీ అవసరం

తపాల శాఖ చాలా పోస్టాఫీసులను కంప్యూటీకరణ చేయాల్సిన అవసరం ఉంది. కంప్యూటీకరణ లేని కారణంగా ప్రజలు కొన్ని సేవలను ఉపయోగించుకోలేకపోతున్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో పోస్టాఫీసుల పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉంది. పోస్టల్ సేవలు వినియోగించుకోలేని కారణంగా చాలామంది ప్రైవేట్ కొరియర్లను ఆశ్రయిస్తున్నారు. అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మానవ తప్పిదాల ఫలితమే పర్యావరణ కాలుష్యం

*దేశంలో 2030 నాటికి 300 కోట్ల టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకోసం దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరోపన్నెండు శాతం పెంచి కనీసం 33శాతానికి అన్ని రాష్ట్రాలు చేరాలి అని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు ఆ స్థాయిలో చర్యలు ఏమీ కనపడటం లేదు. రోజురోజుకూ పరిస్థితులు అదుపుతప్పుతున్నాయి. 2050 నాటికి నగర జనాభా మరో 300 కోట్ల మంది జమ అవుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజల ఆర్థిక అవసరాలు, ప్రజల భిన్న భౌతిక కోర్కెలు తీర్చేపట్టణాలు, నగరాల ఉనికి, అభివృద్ధి అవసరమే కానీ నిరంతర పరిసరాల పర్యావరణ సమతుల్యత స్వచ్ఛత కూడా ఇంతకన్నా అత్యవసరమైనదని గమనించాలి.*

డాక్టర్ రామ్ కిశోర్

నేడు ప్రపంచ దేశాల్లో జనాభా విస్తారంగా పెరిగిపోతుంది. విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవసరాల కోసం సహజ ప్రకృతి సౌందర్యంతో విలసిల్లే గ్రామాలను విడిచి పట్టణ ప్రాంతాలకు ప్రజలు వలసలు పోతున్నారు. ఈ వలసల పెరుగుదల కారణంగా పట్టణాల్లో మురికివాడలు ఏర్పడుతున్నాయి. శుచి శుభ్రత లోపిస్తుంది. తాగునీరు సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, గృహ నిర్మాణం, ప్రణాళికా బద్ధంగా ఉండదు. హానికర సూక్ష్మజీవులు, ఇతర బ్యాక్టీరియా క్రిములు వ్యాప్తితో పరిసర వాతావరణం దెబ్బతింటుంది. దీనికితోడు పరిశ్రమల వ్యర్థాలు, సర్జికల్ వేస్టు, ఎలక్ట్రానిక్ వస్తువుల వేస్టేజీ పెరుగుదల ప్రైవేట్, ప్రభుత్వ రవాణా వాహనాల వాయుకాలుష్యం, పంటల దిగుబడి పెంచడానికి రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి. దీనితో పాటు ఇరుగుపొరుగు దేశాల మధ్య యుద్ధాలలో రసాయన ఆయుధాలు, జీవ సంబంధ ఆయుధాలు, క్లస్టర్ బాంబులు, సల్ఫర్ ఆయుధాలు, అణు ఆయుధాల పరిశోధనలు వాటి వినియోగం, విచక్షణారహితంగా ప్లాస్టిక్ వాడకం, ఖనిజ నిక్షేపాల కోసం గనుల తవ్వకం, ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, నేల, భూగర్భం కూడా విషకాసారాలుగా తయారవుతున్నాయి. రోజురోజుకి నాగరిక నగర జీవితం నరకప్రాయం అవుతుంది. కాలుష్య నివారణకు చేపట్టవలసిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు అంతర్జాతీయంగా శాస్త్రవేత్తల హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అనేక సలహాలు కూడా ఇస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, పర్యావరణ బోర్డు అనేక సూచనలు చేస్తున్నాయి. అయినా మన ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెడుతున్నాయి. ఏ దేశానికి ఆ దేశమే పొంతన లేని ఆచరణ సాధ్యంకాని, కాలయాపన విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యలను రోజురోజుకు జటిలం చేస్తున్నాయి. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మహానగరాల్లో, పట్టణాల్లో పర్యావరణం విషపూరితం అవుతుంది. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యేడాదిన్నరగా కొనసాగుతున్న యుద్ధాలు, ప్రస్తుతం ఇజ్రయెల్, హమాస్‌ల మధ్య జరుగుతున్న బాంబుదాడులతో కూడా పర్యావరణం కలుషితం అవుతుంది. కోట్లాది మంది ప్రజలు కేన్సర్, శ్వాస కోశ వ్యాధులు లాంటి అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఏ మందులకూ లొంగని రకరకాల 'కరోనా' వంటి భయంకర వ్యాధులు అనేక పరివర్తనలు చెంది ఉధృతంగా వ్యాపిస్తున్నాయి. ఈ ప్రభుత్వాలకు ప్రజారోగ్యంపై దీర్ఘకాలికమైన ఒక నిర్దిష్టమైన ప్రణాళికలు ఉండవు. ఒకవేళ పాత నిబంధనలు, ప్రొటోకాల్స్ ఉన్నా వాటిని అమలు చేయరు. ప్రభుత్వాలు మారితే పాత నిర్ణయాలు, పథకాలు మారిపోతాయి. మంచి నిర్ణయాలను కూడా వక్రబుద్ధితో కొత్త ప్రభుత్వాలు అమలు చేయవు. దానితో కాలుష్యం అంతకంతకు పెరిగిపోతున్నది. రానురాను మనిషి మాత్రమేకాదు సకల జీవకోటి మనుగడకే ప్రమాదం ముంచుకొస్తుంది. పర్యావరణవేత్తలు, పరిశోధకుల హెచ్చరికలకు విలువలేకుండాపోతుంది. అన్నింటికంటే ముఖ్యంగా మానవుడు తన స్వార్థం కోసం అనవసర వస్తు వ్యామోహం కోసం, భౌతిక విషయ వాంఛల కోసం గొంతెమ్మ కోర్కెల కోసం ప్రకృతి విధ్వంసానికి పూనుకుంటున్నాడు. దానితో



సకలప్రాణుల హితాన్ని కోరే తల్లిలాంటి ప్రకృతి ఈ నవనాగరిక ముసుగులో కొనసాగే అతితెలివి మనుష్యజాతిపై అంతకు రెట్టింపు స్థాయిలో తిరగబడుతుంది. క్లౌడ్ బ్రస్టులు, ఉప్పెనలు, ప్రళయాలు, అకాల వర్షాలు, కరవుకాటకాలకు కారణం మానవ తప్పిదాలే కానీ మరొకటి కారణం కాదు. ఈ సమస్య ఒక్క భారతదేశానికే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉంది. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర వహించే అడవులపై మానవుడు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల మందికిపైగా అటవీ వనరులపై ఆధారపడి జీవిస్తున్నారు. భూ తాపాన్ని పెంచే ఉద్గారాలను 12 నుంచి 20శాతం తగ్గించడంలో అడవులు కీలక పాత్ర వహిస్తున్నాయి. ప్రాణవాయువు అందించే వర్షాలకు కారణమయ్యే అడవుల నరికివేతతో అడవుల విస్తీర్ణం నానాటికీ గణనీయంగా, వేగంగా తగ్గిపోతుంది. ఒక అంచనా ప్రకారం మొత్తం ప్రపంచంలో అటవీ విస్తీర్ణం దాదాపు 590 కోట్ల హెక్టార్లు దానిలో యేటా 1015 కోట్ల హెక్టార్ల అటవీ ప్రాంతం కోతలతో పాటు రకరకాల కారణాలతో అంతరించిపోతుంది. మన దేశానికి సంబంధించి 1952 నివేదిక ప్రకారం దేశ భూభాగంలో 33శాతం విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఎత్తైన పీఠభూమి ప్రాంతాల్లో 60 శాతం మైదాన భూముల్లో 20 శాతం ఖచ్చితంగా అడవులు ఉండాలి అని అటవీశాఖ నిబంధనలు ఘోషిస్తున్నాయి. కానీ ఈశాన్యరాష్ట్రాలు, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, అండ మాన్ నికోబార్ ప్రాంతాల్లో కొంతమేరకు నిబంధనల మేరకు అడవులు విస్తరించి ఉన్నాయి. కానీ దేశవ్యాప్తంగా చూస్తే 2019 నాటి నివేదిక ప్రకారం దేశంలో అటవీ విస్తీర్ణం 21.61 శాతానికి తగ్గిపోయింది. తెలంగాణలో కేవలం 18.36శాతం కాగా ఆంధ్ర ప్రదేశ్‌లో 17.78 శాతం మాత్రమే అటవీ భూమి ఉంది. కేరళలో మొత్తంలో 54.42 శాతం, అరుణాచల్‌ప్రదేశ్‌లో 79.63 శాతం, మేఘాలయలో 76.33 శాతం మిగతా రాష్ట్రాలకన్నా ఆయా రాష్ట్రాలు కాస్త ముందంజలో ఉన్నాయి. మొత్తంమీద దేశవ్యాప్తంగా పరిశీలిస్తే అడవుల విస్తీర్ణం రానురాను తగ్గిపోతుంది. దీంతో ఓజోన్‌పొర దెబ్బతిని భూతాపం పెరిగి అధిక ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే వాతావరణంలో అతి ప్రమాదకరమైన మార్పులు చోటుచేసుకుంటాయి. ఒక్క మానవుడికే కాదు మొత్తం ప్రాణకోటి మనుగడకే ప్రమాదం సంభవించే పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తులను దృష్టిలో ఉంచుకునే ముమ్ముందు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. 2015 లో ఐక్యరాజ్యసమితి సూచన మేరకు ప్రపంచ రాజ్యాలు పారిశ్రామికీకరణకు ముందు కంటే రెండు డిగ్రీల సెంటి గ్రేడ్ ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా ప్రపంచ దేశాలు పట్టుదలతో కృషి చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించాయి. ఈ ఒప్పందం ప్రకారం మన దేశంలో 2030 నాటికి 300 కోట్ల టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకోసం దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరోపన్నెండు శాతం పెంచి కనీసం 33శాతానికి అన్ని రాష్ట్రాలు చేరాలి అని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు ఆ స్థాయిలో చర్యలు ఏమీ కనపడటం లేదు. రోజురోజుకూ పరిస్థితులు అదుపుతప్పుతున్నాయి. 2050 నాటికి నగర జనాభా మరో 300 కోట్ల మంది జమ అవుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజల ఆర్థిక అవసరాలు, ప్రజల భిన్న భౌతిక కోర్కెలు తీర్చేపట్టణాలు, నగరాల ఉనికి, అభివృద్ధి అవసరమే కానీ నిరంతర పరిసరాల పర్యావరణ సమతుల్యత స్వచ్ఛత కూడా ఇంతకన్నా అత్యవసరమైనదని గమనించాలి. ●

# దేశ ప్రగతి పథంలో విద్యుత్ రంగం కీలకం



మోటె చిరంజీవి

తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడితే చీకటే అన్న వారి జోస్యం తప్పని నిరూపిస్తూ తెలంగాణ అంతటా విద్యుత్ వెలుగులు నింపుతోంది విద్యుత్ శాఖ. 2014 నాటి పరిస్థితులు ఒకసారి అవలోకనం చేసుకుంటే విద్యుత్ కొరత ప్రధాన సమస్య. విద్యుత్ కోతలతో రైతులు, పరిశ్రమలు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గల్లీ నుండి అసెంబ్లీ వరకు విద్యుత్ కోతలపై చర్చలు, రోడ్లపై ధర్నాలు, పొలాలు ఎండిపోయి, బోర్లలో నీరు ఇంకిపోయి రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యంగా ఉండేవి. రాష్ట్రం ఏర్పడే నాటికి పీక్ డిమాండ్‌కి 2,700 మెగావాట్లు విద్యుత్ లోటు ఉండేది. రోజుకు నాలుగు నుంచి 8 గంటల వరకు గృహ అవసరాలతో పాటు, ఇతర వినియోగదారులకు కోతలు తప్పనిసరి. పరిశ్రమలకు వారంలో రెండు రోజులు పవర్‌హాలిడే ప్రకటించే పరిస్థితులు ఉండేవి. వ్యవసాయరంగానికి నాలుగు నుంచి ఆరు గంటల విద్యుత్ అందించడం కష్టంగా ఉండేది. అదీ నాణ్యమైన విద్యుత్ అందించలేని పరిస్థితి. మోటార్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం వంటి సంఘటనలు తరచూ జరుగుతుండేవి. పంటలు ఎండిపోయి రైతుల ఆత్మహత్యల వార్తలు ప్రతీ రోజూ పత్రికల్లో ప్రధానంగా కనిపించే పరిస్థితులు ఉండేవి. రాత్రిపూట విద్యుత్ ఇవ్వడం వల్ల రైతులు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం, పాముకాటుకు గురై రైతులు చనిపోయిన సంఘటనలు కోకొల్లలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికీ తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉంది. నిత్యం కరెంటు కోతలు, పవర్ హాలిడేలు విధించేవారు. హైదరాబాద్ నగరంలో రోజూ రెండు నుంచి నాలుగు గంటలు, పట్టణాల్లో ఆరు గంటలు, గ్రామాల్లో 12 గంటలు విద్యుత్ కోతలు అమలు అయ్యేవి. కావలసినంత కరెంటు లేకపోవడంతో పరిశ్రమలు పెద్దఎత్తున మూతపడ్డవి. కరెంటు కోసం పారిశ్రామికవేత్తలు నిత్యం ధర్నాలు చేసేవారు. హైదరాబాద్‌లో పరిశ్రమలు పెట్టాలంటేనే భయపడే వాతావరణం ఉండేది. వ్యవసాయానికి రెండు, మూడు గంటలు కరెంటు కూడా అందకపోవడంతో పంటలు ఎండిపోయేవి. భూగర్భంలో నీళ్లు ఉన్నా తోడుకునేందుకు కరెంటు లేక చేతికి వచ్చిన పంట కళ్లెదుటే నాశనం అయ్యేది. లో వోల్టేజి సమస్యల వల్ల నిత్యం



మోటార్లు కాలిపోయేవి. ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవి. నష్టపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కూడా ఈ దుస్థితి కొనసాగింది. విభజన చట్టంలో ఇవ్వాల్సిన కరెంటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి అనేక సవాళ్లను ముఖ్యమంత్రి స్వీకరించారు. లోటు విద్యుత్ కలిగిన రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాలని ప్రణాళికలు వేశారు. ముందుగా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచారు. సరఫరాలో పంపిణీలో కలుగుతున్న నష్టాలను బాగా తగ్గించుకోగలిగారు. నత్తనడక నడుస్తున్న భూపాలపల్లి, జూరాల, పులిచింతల, జైపూర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణాలను పరుగులు పెట్టించారు. అతవేగంగా పూర్తయి ఉత్పత్తి ప్రారంభించే వరకు వెంటపడ్డారు. తెలంగాణలో పరిశ్రమలకు, వ్యవసాయానికి విద్యుత్ అవసరం కాబట్టి, ఎంత ఖర్చైనా వెనకాడకుండా ఎక్కడ కరెంటు అందుబాటులో ఉంటే అక్కడ నుంచి తీసుకున్నారు. ఉత్తరాది నుంచి కరెంటు పొందడానికి వీలుగా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకొని పిజిసిఎల్ ద్వారా కొత్తలైన్ నిర్మాణం చేయించారు. కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రూపకల్పన చేశారు. వ్యవసాయ సాగుకు తగినంత నీరు, బోరు లేదా బావుల ద్వారా అందుబాటులో ఉన్నప్పటికీ నిరంతర కరెంటుకోతల వల్ల వ్యవసాయాన్ని సాగు చేసుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన సమస్య విద్యుత్ కనుక ప్రభుత్వం వ్యవసాయానికి 2018జనవరి 1నుంచి రైతులకు 24గంటలు కరెంటు ఉచితంగా అందిస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం 24.16 లక్షల వ్యవసాయ పంపుసెట్లను 24 గంటలతోపాటు నిరంతరాయంగా నాణ్యమై, ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం కొత్తచరిత్రను లిఖించింది. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16రాష్ట్రాల్లో సగానికి పైగా బిజెపి పాలిత రాష్ట్రాలే. తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్, ట్రాన్స్మిసన్‌తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంటు సమస్య లేదు.సరైన ప్రణాళిక,బొగ్గువనరులు సమర్థవంతమైన నిర్వహణ కారణంగా మాత్రమే తెలంగాణ తన గరిష్ట డిమాండ్‌నుఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకుంటుంది. ఆంధ్రప్రదేశ్‌తోసహా అనేక రాష్ట్రాలు డిమాండ్‌ను తీర్చడానికి గ్రిడ్ నుండి భారీగా విద్యుత్‌ను డ్రా చేస్తున్నాయి. థర్మల్ పవర్ ప్లాంట్లకు తగినంత బొగ్గు లభ్యత కోసం కేంద్రాన్ని అభ్యర్థించాయి. ఒక దేశం, ఒక రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తున్నదని చెప్పడానికి నిర్దేశించిన ప్రమాణాల్లో విద్యుత్ రంగం అత్యంత కీలకమైనది. అలాంటి రంగంలో దేశానికే స్ఫూర్తిగా నిలిచింది తెలంగాణ రాష్ట్రం. ●

# పోషకాహార లోపంతో సంక్రమిస్తున్న వ్యాధులు!



రామకిష్టయ్య సంగనభట్ల

ఆధునిక సమాజంలో ఎన్నో వ్యాధులు మానవుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయి. బల వర్ధకమైన ఆహారం తీసుకోకపోవడం తో శరీరంలో శక్తి క్షీణించడమే కాకుండా, ఎముకల పటుత్వంకూడా కోల్పోయే పరిస్థితి వస్తుంది. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నా యి. ముఖ్యంగా అస్టియో పొరోసిస్ (బోలు ఎముకలు) వ్యాధి సంక్రమిస్తుంది. ఆహారపు అలవాట్లు, చెడు వ్యసనాల కారణంగా శరీరంలోని ఎముకలు పెలుసుగా మారి పలువురు ప్రమాదానికి లోనవుతున్నారు. ఎక్కువగా వృద్ధు లకు వచ్చే ఈ వ్యాధి ప్రస్తుతం యువకుల్లోనూ కనిపిస్తున్నది. ప్రత్యేకించి మహిళల్లో ఈ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒక్కోసారి ఈ వ్యాధి మరణానికి కూడా దారి తీస్తుంది. ఈ నేపథ్యంలో అస్టియో పొరోసిస్ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగించేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతియేటా అక్టోబరు 20వ తేదీన ప్రపంచ అస్టియో పొరోసిస్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక పనిముట్లు అందుబాటులోకి రావడంతో శారీరక శ్రమ తగ్గింది. దీనికితోడు బలవర్ధకమైన ఆహా రం తీసుకునే పరిస్థితి లేదు. వ్యాధిపై అవగాహన లేకపోవడంతో వ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. ఈ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు లేకపోవడంతో కొందరు మంచానికే పరిమి తం అవుతున్నారు. 80 శాతం మహిళలు, 20 శాతం పురుషుల్లో కనిపిస్తున్న ఈ బోలు వ్యాధి అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 50-60 యేళ్లల్లో కనిపించే బోలు వ్యాధి ఇప్పుడు 30 యేళ్ల వారిలోనూ ఉండటం గమనార్హం. వృద్ధుల్లో ప్రధాన సమస్యగా ఉన్న ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. చిన్నతనం నుంచి కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తరచుగా తీసుకోవడంద్వారా ఈ వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా మహిళల్లో వస్తుంది. 45 యేళ్ల పైబడిన మహిళలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు.విటమిన్ డి లోపం, కాల్షియం తక్కువగా తీసుకోవడం, రుతుస్రావం తొందరగా ఆగిపోవడం, జన్యుపరమైన కారణాలు, రోగ నిర్ధారణ నియమాలు లేకపోవడం, ఎముకల ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం వంటి కారణాల



వల్ల మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. థైరాయిడ్ కారణంగా కూడా దీని ప్రభావం ఎముకల సాంద్రతపై కూడా పడుతోంది. సూర్యరశ్మి తగలకపోవడం, జంక్‌ఫుడ్ అధికంగా తీసుకోవడం, విటమిన్ 'డి' కొరత, స్టెరాయిడ్స్ వాడటం తదితర కారణాలతో ఇది వస్తుంది. సూర్యకాంతిలో గడిపే సమయం తక్కువగా ఉండడంతో మహిళలు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారికి సూర్యరశ్మి తగలకపోవడం, ఎసిలోనే ఎక్కువ సేపు గడపడం వల్ల కూడా అస్టియో పొరోసిస్ వస్తుంది. ఉదర సంబంధమైన వ్యాధులు ఉన్న వారిలో బోలు వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, హైపో థైరాయిడిజం, హైపర్ థైరాయిడిజం, చిన్న వయసులోనే గర్భసంచి ఆపరేషన్ చేయించుకోవడం, కేన్సర్ చికిత్సలో భాగంగా కిమోథెరపీ చేయించడం, బక్కపలుచగా ఉండటం, శారీరక శ్రమ లేకపోవడం,రొమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారిలోనూ బోలు వ్యాధి కనిపిస్తుంది. బోలు వ్యాధి ఉంటే తుంటి ఎముక, వెన్నుపూస, మణికట్టులు చిన్న చిన్న దెబ్బలకే విరిగిపోతుంటాయి. గతుకుల రోడ్లలో వేగంగా వెళ్లడం, సడన్‌గా బ్రేక్ వేసినప్పుడు ఎముకలు విరిగిపోతుంటాయి. బోలు ఎముకల వల్ల తీవ్రంగా నీరసం వస్తుంది. విరిగిన వెన్నుపూస, ఎముకల వల్ల తీవ్ర నొప్పి, పెరుగుదల తగ్గడం,శరీరం వంగిపోవడం, నడవలేని పరిస్థితి, మనిషికదలిక మందగించడం తదితరాలు. ఎముకల పటిష్టతకు కాల్షియంఉండే ఆహార పదార్థాలతోపాటు మీగడ తీసిన పాలు, జున్ను తీసుకుంటే ఎంతో మేలు. ఉడకబెట్టిన బచ్చలికూర, బీన్స్, పచ్చి క్యాబేజీ, పచ్చికారెట్, ఉడకబెట్టిన క్యాలీఫ్లవర్ తీసుకోవాలి. ఉడకబెట్టిన బెండ, బటానీలు, సోయాబీన్స్, ఉడకబెట్టిన పాలకూర,స్వీట్ పొటాటో తరచూతీసుకోవాలి.ఖర్జూరం,కమలాలు, బొప్పాయి, బ్లాక్ బెర్రీలు తరచూతీసుకోవాలి. బాదంపప్పు, ఎండబెట్టిన నువ్వులు, గుడ్లు,తీసుకుంటే ఎముకల పటిష్టత పెరుగుతుంది. ప్రధాన జీవనశైలిలో తప్పనిసరిగా మార్పులు చేసుకోవాలి. వ్యాధిపై అవగాహన పెంచుకుని జాగ్రత్తపడాలి.వ్యాధికి గురికాకుండా మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. యువతీయువకులు మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి. తక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి.వ్యాధిగ్రస్తులు దృఢమైన ఎముకల కోసం పగుళ్ల నివారణ కోసం కాల్షియం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి. తృణధాన్యాలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఎముకల సాంద్రత తగ్గిపోవడానికి నివారించే మందులు ప్రస్తుతం ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ చికిత్సలు కూడా ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. ఇంజక్షన్లతోపాటు మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. 45 సంవత్సరాలు పైబడినవారు తప్పనిసరిగా ఎముకల పరీక్ష చేయించుకోవాలి. చిన్నతనం నుంచే కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే భవిష్యత్‌లో సమస్యలు రావు. ఆహార నియమాలు తప్పనిసరిగా పాటించాలి.వ్యాధిపై నిర్లక్ష్యంవద్దు. ●

# రేపు గగన్‌యాన్ టివి-డి1 ప్రయోగం



## - మానవ సహిత ప్రయోగానికి ముందు క్రూ ఎస్కేప్ పరీక్ష
## - ప్రధాని నరేంద్రమోడీ సైతం ఈ ప్రయోగంపై ఆసక్తి
## - ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో షార్‌లో రాకెట్ ప్రయోగ సన్నాహాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 19 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ ప్రయోగానికి ముందు శనివారం ఉదయం జరపనున్న టెస్ట్ వెహికల్ డి1 ప్రయోగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ చిన్న రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇది కేవలం 16.9 కిలోమీటర్ల దూరం మాత్రమే ప్రయాణిస్తుంది. అయితే భవిష్యత్‌లో ఈ పరిశోధన ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంతో అవసరమై ఉంది. గగన్‌యాన్ ప్రయోగంలో వ్యోమగాములను అంతరిక్షంలోకి చేర్చే ఘట్టంలో భాగంగా ఏదైనా అవాంతరం చోటుచేసుకుంటే క్షేమంగా వారు తప్పించుకోవడానికి ఈ క్రూ ఎస్కేప్ సిస్టంను ఉపయోగిస్తున్నారు. మనుషులు ప్రయాణించే క్రూ మాడ్యూల్ ఖాళీగా ఉంచి ఒక చిన్న రాకెట్ ద్వారా ఈ ప్రయోగం చేపడుతున్నారు. ఇది అంతరిక్షంలో తక్కువ దూరంలో చేరిన తర్వాత రాకెట్ నుంచి విచ్చుకొని పారాచూట్ల సహాయంతో సముద్రంలో ఒక చోట అత్యంత భద్రంగా దిగడం ఈ ప్రయోగం ప్రాధాన్యత. అనంతరం క్రూ మాడ్యూల్‌ను షిప్‌ల ద్వారా భూమికి తీసుకొస్తారు. ఇటువంటి ప్రయోగాలు గగన్‌యాన్‌కు ముందు ఇంకా అవసరమై ఉన్నాయి. ప్రధాని నరేంద్రమోడీ ఆసక్తి ప్రధానమంత్రి గగన్‌యాన్ ప్రయోగాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగంపై కూడా అంతే ఆసక్తి కనబరుస్తున్నారు. చంద్రయాన్-3 ప్రయోగం ఇచ్చిన ఉత్సాహంతోనూ, ఆదిత్య ఎల్1 కూడా సూర్యుని వైపు లాగ్రాంజ్ పాయింట్‌కు దగ్గరవుతున్న సమయాన ప్రధానమంత్రి గగన్‌యాన్‌ను విజయవంతంగా ప్రయోగించడానికి శాస్త్రవేత్తలను ఉత్సాహ పరుస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఇటీవల శాస్త్రవేత్తలు కేంద్ర ప్రముఖులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వాస్తవానికి 2025లో మాత్రమే అసలుసిసలైన గగన్‌యాన్ ప్రయోగం జరపనున్నారు. అప్పటికి మనుషులను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టి ఇస్రో మరో చరిత్రకు శ్రీకారంచుట్టనుంది.

అంతకుముందు జరిగే వివిధ పరిశోధనలు, పరీక్షలను సక్రమంగా జరపడానికి కేంద్రప్రభుత్వం ఇస్రోకు అన్ని విధాలా సహాయం చేస్తోంది. ఈ కారణంగా శనివారం శ్రీహరికోట నుంచి జరిగే క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగం సైతం శాస్త్రవేత్తలు ఆశించిన మేరకు విజయవంతం కావాలని అందరూ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

## బిజెపితో పొత్తు వివాదం: రాష్ట్ర కమిటీని రద్దు చేసిన దేవెగౌడ

**బెంగళూరు, అక్టోబరు 19:** బీజేపీతో జేడీ(ఎస్)పొత్తుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన పార్టీ కర్ణాటక శాఖ అధ్యక్షుడు సీఎం ఇబ్రహీంపై పార్టీ అధినేత హెచ్‌డీ దేవగౌడ గురువారం చర్యలు చేపట్టారు. ఆయనను పార్టీ నుంచి తొలగించారు. అలాగే జేడీఎస్‌ను రాష్ట్ర కార్యవర్గాన్ని రద్దు చేశారు. తన కుమారుడు, మాజీ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని పార్టీ రాష్ట్ర శాఖ తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా దేవగౌడ మీడియాతో మాట్లాడారు పార్టీ రాజానయంగం ప్రకారం ఇబ్రహీంను తొలగించినట్లు తెలిపారు. కొత్త అధ్యక్షుడిగా హెచ్‌డీ కుమారస్వామిని నియమించినట్లు చెప్పారు.



## డికె శివకుమార్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ


**బెంగళూరు, అక్టోబరు 19:** కర్ణాటక పిసిసి చీఫ్, ఆ రాష్ట్ర డిఫ్యూటీ సిఎం డికె శివకుమార్‌కు కర్ణాటక హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదు అయిన అక్రమ ఆస్తుల కేసు కొట్టేయాలని ఆయన వేసిన పిటిషన్‌ను హైకోర్టు గురువారం కొట్టేసింది. అంతేకాకుండా సిబిఐ విచారణ నిలుపుదల పేరిట గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్ని ఎత్తేస్తూ మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి పూర్తి నివేదిక సమర్పించాలని కోర్టు దర్యాప్తు సంస్థను ఆదేశించింది. ఆదాయానికి మించిన ఆస్తుల్ని కలిగి ఉన్నారంటూ డికె శివకుమార్‌పై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కేసు నమోదుచేసింది.



## పిఎంవో నకిలీ 'అధికారి' కేసు.. రంగంలోకి సిబిఐ

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రధానమంత్రి కార్యాలయంలో తానో ఉన్నతాధికారినని పేర్కొంటూ సెటిల్‌మెంట్ వ్యవహారానికి దిగిన మోసగాడు మయాంక్ తివారీ కేసులో సిబిఐ దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే కేసు నమోదు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ తాజాగా తివారీకి సంబంధించిన వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ఈ సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఈ కేసులో తివారీని ఇంకా అరెస్టు చేయలేదని తెలిపారు.' డాక్టర్ అగర్వాల్ అనే కంటి ఆసుపత్రితో ఇందౌర్‌కు చెందిన ఓ ఆసుపత్రి గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే ఒప్పందం నిబంధనలను ఇందౌర్ ఆసుపత్రి ఉల్లంఘించడంతో డాక్టర్ అగర్వాల్ ఆ అగ్రిమెంట్‌ను రదునద చేసుకున్నారు. ఇది కాస్తా ఇరు వర్గాల మధ్య విభేదాలకు దారితీసింది. విషయం హైకోర్టు వరకు వెళ్లడంతో డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రికి రూ.16.43కోట్లు చెల్లించాలని ఇందౌర్ ఆసుపత్రిని కోర్టు ఆదేశించింది. ఈ వివాదం సమయంలో మయాంక్ తివారీ నుంచి అగర్వాల్ ఆసుపత్రి ప్రమోటర్ అయిన డాక్టర్ అగర్వాల్‌కు వరుస మొబైల్ సందేశాలు వచ్చాయి. ఆ సొమ్మును ఇక మర్చిపోయి పరిష్కారం కుదుర్చుకోవాలంటూ అందులో తివారీ బెదిరించాడు.

## చైనాలో పుతిన్ ప్రసంగం.. సభనుంచి వెళ్లిపోయిన ఐరోపా నేతలు



**బీజింగ్, అక్టోబరు 19:** బీజింగ్‌లో జరిగిన సభలో పుతిన్ మాట్లాడుతుండగా .. కొందరు ఐరోపా నేతలు అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చైనా పర్యటనలో చేదు అనుభవం ఎదురైంది. బీజింగ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఐరోపాకు చెందిన నేతలు,ప్రతినిధులు సభ నుంచి వెళ్లిపోయారు. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియాకు కథనాలు వెల్లడింమచాయి. బెల్డ్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ మూడో శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు పుతిన్ ఇటీవ చైనాలో పర్యటించిన విషం తెలిసిందే. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికి పుతిన్‌తో సహా పలు దేశాల నేతలు 1000 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ వేదికపై తొలుత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మాట్లాడారు. అనంతరం పుతిన్ ప్రసంగించారు ఆ సమయంలో ఫ్రాన్స్ మాజీ ప్రధాని జీన్ పెర్రీ రఫరీన్ సహా కొందరు ఐరోపా నేతలు, ప్రతినిధులు సభాప్రాంగణం నుంచి వెళ్లిపోయారు.

# ఇజ్రాయెల్ బాధలో ఉంది.. ఉగ్రవాదంపై పోరులో మేము ఆ దేశం వెంటే : రిషి సునాక్

**జెరూసలెం,అక్టోబర్ 19 :** ఇజ్రాయెల్- హమాస్ మధ్య పోరు సాగుతున్న సమయంలో ప్రపంచస్థాయి నేతలు ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు.ఏమేము ఉన్నాంఅంటూ సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఇజ్రాయెల్-హమాస్ మిలిటెంట్ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న వేళ బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ ఇజ్రాయిల్ పర్యటన చేపట్టారు. గురువారం ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా టెల్ అవీవ్‌లో దిగిన ఆయన.. ఆ దేశ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహుతో భేటీ కానున్నారు. హమాస్‌తో పోరు జరుగుతున్న సమయంలో ఇజ్రాయెల్‌కు సునాక్ మద్దతు ప్రకటించారు.ఏనేను ఇజ్రాయెల్‌లో ఉన్నాను. ఈ దేశం బాధలో ఉంది. ఇప్పుడూ, ఎప్పుడూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఈ దేశం పక్షాన నిలబడతాన్ను అని ఆయన అన్నారు.సునాక్ పర్యటన ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఇజ్రాయెల్ వచ్చారు. హమాస్ వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరుకు అమెరికా మద్దతుగా నిలుస్తుందనే విషయాన్ని చెప్పడానికి ఇజ్రాయెల్ గడ్డపై అడుగుపెట్టినట్లు స్పష్టం చేశారు. బైడెన్ పర్యటన ముగించుకొని వెళ్లిపోయిన తర్వాత హమాస్ రాకెట్ల వర్షం కురిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.



### గాజాకు అమెరికా 100 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం

ఇజ్రాయెల్ దాడులతో గాజా ప్రాంతం ధ్వంసమైంది. వైమానిక దాడులతో గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడడంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. అనేక భవనాలు, ఇళ్లు నేలమట్టమై పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా.. వేల సంఖ్యలో గాయపడ్డారు. లక్షలాదిమంది ఆశ్రయం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. తినడానికి తిండి లేక, తాగడానికి మంచినీరు లేక, ఉండడానికి నివాసం లేక వారంతా రోడ్డునపడ్డారు. ప్రాణాలను అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఏ క్షణంలో ఎటువైపు నుంచి ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోననే భయంతోనే సగం చచ్చిపోతున్నారు. కనీసం తమ ఆకలి, దాహం తీర్చే వారికోసం ఎదురుచూస్తున్నార. ఈ క్రమంలోనే గాజా వాసులకు చేదోడువాదోడుగా నిలవడానికి అగ్రరాజ్యం అమెరికా ముందుకొచ్చింది. గాజకు 100 మిలియన్ డాలర్ల మానవతా సాయం చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ పర్యటనలోనే ఉన్న బైడెన్ గాజా ప్రజలకు ఆహారం, నీరు, మందులు, ఆశ్రయం అవసరమని పేర్కొన్నారు. గాజా పౌరుల ప్రాణాలను రక్షించేందుకు మానవతా సహాయాన్ని అందించడానికి అంగీకరించాలని ఇజ్రాయెల్ మంత్రివర్గాన్ని కోరినట్లు కూడా ఆయన చెప్పారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఎక్స్ (ట్విట్టర్)లో ఓ ట్వీట్ ద్వారా వెల్లడించారు. గాజా, వెస్ట్‌బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల సహాయాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సాయం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ మిలియన్‌పైగా ఉన్న పాలస్తీనియన్లకు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సాయం బాధితుల వద్దకు చేరుకోవడానికి తమ వద్ద అవసరమైన యంత్రాంగాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. వాస్తవానికి గాజాలోకి ప్రవేశించాలంటే గాజా-ఈజిప్ట్ సరిహద్దులో ఉన్న రఫా సరిహద్దు క్రాసింగ్ గుండా వెళ్లాల్సి ఉంటుంది. అయితే పలు కారణాలతో ఈ సరిహద్దును ఈజిప్ట్ మూసేసింది. దీంతో ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెలన ఫతా అల్ సిసితో బైడెన్ చర్చలు జరిపారు. చర్చల ఫలించి రఫా బార్డర్ క్రాసింగ్‌ను తెరిచేందుకు ఈజిప్ట్ అంగీకరించింది. దీంతో గాజాకు సాయం చేయడానికి మార్గం సుగమమైంది. ఈ మేరకు వైట్‌హౌస్ నుంచి కూడా అధికారిక ప్రకటన విడుదలైంది. అలాగే హమాస్‌తో వివాదంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడంపై కూడా అమెరికా వైఖరిని బైడెన్ పునరుద్ఘాటించారు. 'ఇజ్రాయెల్‌పై దాడి చేయాలని ఆలోచిస్తున్న ఏ రాష్ట్రానికైనా లేదా మరే ఇతర శత్రువులకైనా నా సందేశం వారం క్రితం మాదిరిగానే ఉంది - వద్దు. చేయవద్దు. వద్దు' అని అన్నారు. అలాగే ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని యుఎస్‌లోని 9బై11 ట్విన్ టవర్ దాడులతో బైడెన్ పోల్చారు. ఈ దాడిని ఇజ్రాయెల్ 9బై11గా వర్ణించడాన్ని తాను చూశానని పేర్కొన్నారు.

### ఇజ్రాయెల్ బలైంది వాస్తవమే.. కానీ: బైడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు



హమాస్‌పై పోరు సాగిస్తున్న ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ టెల్ అవీవ్‌లో పర్యటించిన విషయం విదితమే. దీనిలో భాగంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇజ్రాయెల్ దారుణంగా బలైందని (హమాస్ మిలిటెంట్ల దాడులను ఉద్దేశిస్తూ) అన్నారు. అయితే గాజా వాసుల బాధను పోగొట్టే మార్గాలను కూడా ఇజ్రాయెల్ అన్వేషించాలని సూచించారు. ఇజ్రాయెల్ పర్యటన ముగించి బైడెన్ వాషింగ్టన్‌కు తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ,' ప్రస్తుత పరిస్థితుల్లో ఇజ్రాయెల్ బాధిత దేశం అనేది వాస్తవం. కానీ మరో విషయం ఏంటంటే, గాజా నుంచి ఎటూ వెళ్లలేని అమాయక పౌరుల బాధను తీర్చే అవకాశం గనుక వారికి ఉంటే ఆ దిశగా చర్యలు చేపట్టాలి. ఒకవేళ అలా చేయలేకపోతే, జరిగేదానికి వారిని బాధ్యుల్ని చేస్తారు. అది బహుశా అన్యాయమే అవుతుంది. ఇక్కడ నేను చెప్పేది ఒక్కటే. ఒకరి బాధను తగినగంచే అవకాశముంటే తగ్గించాలి. లేదంటే ప్రపంచం దృష్టిలో మనం విశ్వసనీయతను కోల్పోతాం. దీని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారని భావిస్తున్నా' అని అన్నారు. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ సెగ అమెరికా కేపిటల్ భవనాన్ని తాకింది. హమాస్‌పై ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ కొందరు ఆందోళనకారులు కేపిటల్ భవనాన్ని ముట్టడించారు. ఈ ఉద్రిక్తతలను ఆపేలా అమెరికా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆందోళనకారులను అడ్డుకున్నాయి. దాదాపు 300 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి.

## అయోధ్య ఆలయంలో పూజారి దారుణ హత్య - గొంతుకోసి చంపిన దుండగులు

**లక్నో, అక్టోబర్ 19 :** అయోధ్యలో అత్యంత దారుణ ఘటన చోటుచేసుకుంది. రామ జన్మభూమిలో ఉన్న ప్రఖ్యాత గర్హి ఆయల పూజారిని గుర్తు తెలియని దుండగులు కోసి హత్య చేశారు. సీనియర్ పోలీసు సూపరింటెండ్ రాజ్ కరణ్ నయ్యర్ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమాన్ గర్హి ఆలయంలో పూజారి రామ్ సహారే దాస్(44) పూజలు నిర్వహిస్తుంటారు. ఈన ఇద్దరు శిష్యులతో కలిసి ఆలయానికి పక్కనే ఉన్న గదిలోఆయన ఉంటున్నారు. రామ జన్మభూమి ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఉన్న ఓ గదిలో రామ్ సహారే విగత జీవిగా కనిపించారు. విషయం తెలుసుకున్న పోలీసుల అక్కడికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. ఆయనను గొంతు కోసి హత్య చేసినట్లు గుర్తించారు.

# వాణిజ్యం

## 44% తగ్గిన టెస్లా నికర లాభం

**వాషింగ్టన్, అక్టోబరు 19:** అమెరికాకు చెందిన ప్రముఖ విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా నికర లాభం జులై-సెప్టెంబరు త్రైమాసికంలో గణనీయంగా తగ్గింది. విక్రయాలు పుంజుకుంటున్నప్పటికీ, ధరల్లో కోత కారణంగా లాభాల్లో క్షీణత నమోదైంది. విద్యుత్ కార్లతో పాటు సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీలను తయారు చేస్తున్న టెస్లా నికర లాభం సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో 44 శాతం తగ్గి 1.85 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఒక్కో షేరుపై ఆర్జన 95 సెంట్ల నుంచి 53 సెంట్లకు తగ్గింది. కంపెనీ మొత్తం ఆదాయం





తొమ్మిది శాతం పెరిగి 23.35 బిలియన్ డాలర్లుగా నమోదైంది. త్రైమాసిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను అందుకోకపోవడం విశేషం. జులై-సెప్టెంబరు మధ్య 4,35,059 వాహనాలను విక్రయించినట్లు టెస్లా ఇటీవల వెల్లడించింది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే అమ్మకాల్లో 27శాతం వృద్ధి నమోదైంది. అయితే త్రైమాసిక ప్రాతిపదికన మాత్రం విక్రయాలు తగ్గాయి. ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ కార్ల తయారీ పుంజుకుంటున్న విషయం విదితమే. ప్రధాన వాహన తయారీ సంస్థలన్నీ ఎలక్ట్రిక్ వాహనాలనూ ఉత్పత్తి చేస్తున్నాయి. దీంతో వినియోగదారులకు ఎక్కువ ఎంపికలు అందుబాటులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో కస్టమర్లను ఆకర్షించడం కోసం టెస్లా ఇటీవల వివిధ మోడళ్ల ధరలను కుదించింది. దాదాపు 4,400 డాలర్ల నుంచి 20వేల డాలర్ల వరకు డిస్కౌంట్ ఇస్తోంది. ఎప్పటిలాగే జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో టెస్లా మోడల్ 3, మోడల్ వై కార్లు అత్యధికంగా అమ్ముడయ్యాయి. ధరలను తగ్గించిన తర్వాత వినియోగదారులు వీటి వైపు మరింత మొగ్గుచూపుతున్నారు. అయితే మోడల్ ఎస్, ఎక్స్‌పై భారీ ఎత్తున ధరలను తగ్గించినప్పటికీ, విక్రయాలు మాత్రం వార్షిక ప్రాతిపదికన 14శాతం తగ్గాయి. టెస్లా షేరు విలువ 4.78శాతం తగ్గి 242.68 డాలర్ల వద్ద ముగిసింది.

## సెకండ్ హ్యాండ్ స్మార్ట్‌ఫోన్లకు పెరిగిన గిరాకీ

**ముంబై, అక్టోబరు 19:** దేశంలో సెకండ్ హ్యాండ్ ఫోన్లకు ఈ యేడాది గిరాకీ పుంజుకుందని నివేదిక తెలిపింది. అదే సమయంలో కొత్త స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు తగ్గినట్లు వెల్లడించింది. 'కౌంటర్ పాయింట్ రీసెర్చ్' ఏజెన్సీ నివేదిక ప్రకారం ఈ యేడాది సెకండ్ హ్యాండ్, రీఫర్బిష్డ్ ఫోన్లు (తిరిగి విక్రయానికి సిద్ధం చేసిన పాత ఫోన్లు) దాదాపు 3.5-4.5 కోట్లు అమ్ముడవుతాయని అంచనా. ఇది గతేడాదితో పోలిస్తే 15శాతం అధికం. అదేసమయంలో కొత్త స్మార్ట్ ఫోన్ల విక్రయాలు ఐదు శాతం తగ్గుతాయి. గత యేడాది 15.1 కోట్ల కొత్త ఫోన్లు అమ్ముడయ్యాయి. మరోవైపు ఏప్రిల్-జూన్‌లో కొత్త స్మార్ట్‌ఫోన్‌ల ఎగుమతులు మూడు శాతం తగ్గాయి. అయితే జనవరి-మార్చిలో నమోదైన 19శాతం క్షీణతతో పోలిస్తే మాత్రం మెరుగుపడినట్లే లెక్క మరోవైపు వినియోగ ఫోన్ల విక్రయాలకు గిరాకీ పుంజుకోవడానికి అవి అందుబాటు ధరలో లభ్యమవుతుండడం కాదని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ సహ-వ్యవస్థాపకుడు నీల్ షా వెల్లడించారు. వినియోగదారుల కొనుగోళ్ల తీరులో మార్పు రావడమే అందుకు కారణమన్నారు. కొంతమంది ఫీచర్ ఫోన్ల నుంచి స్మార్ట్‌ఫోన్‌కు మారాలనుకోవడం, ఎంట్రీ లెవెల్ స్మార్ట్‌ఫోన్ వాడుతున్న వాళ్లు దాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలనుకోవడం ఈ విక్రయాలకు దోహదం చేస్తున్నట్లు తెలిపారు. 5జి అందుబాటులోకి వచ్చిన తర్వాత చాలామంది కొత్త ఫోన్లకు అప్‌గ్రేడ్ అవుతున్నారు. దీంతో కనీసం మూడేళ్లు వినియోగించిన సెకండ్‌హ్యాండ్, రీఫర్బిష్డ్ 4జి ఫోన్లకు మంచి గిరాకీ కనిపిస్తోందని రీసెర్చ్‌నివేదిక పేర్కొంది. తక్కువ ధరకు ప్రీమియం ఫీచర్లు వస్తుండడంతో ఎంట్రీ లెవెల్ ఫోన్లు వినియోగిస్తున్న వారంతా వాటిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపింది. భారత్‌లో దాదాపు 80 కోట్ల ఫోన్లు ఉన్నాయి. వీటిలో 20 కోట్లు ఫీచర్ ఫోన్లేనని నివేదిక వెల్లడించింది.



## డాబర్ సంస్థలపై కేసులు..

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** డాబర్ కంపెనీ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. దీనికి సంబంధించిన మూడు అనుబంధ సంస్థలపై యూకే, కెనడాలో వేల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. కంపెనీ హెయిర్ రిలాక్సర్, హెయిర్ స్ట్రెయిట్నర్ ఉత్పత్తులు ఆండాశయ కేన్సర్, గర్భాశయ కేన్సర్‌కు కారణమవుతాయని వినియోగదారులు ఆరోపించారు. డాబర్ ఈ ఉత్పత్తులను వివిధ బ్రాండ్ పేర్లతో ఆయా దేశాల్లో విక్రయిస్తోంది. దీనిపై రెండు దేశాల్లో కలిపి ఏకంగా 5,400 కేసులు నమోదయ్యాయి. దీంతో కంపెనీ ప్రస్తుతం చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటోంది. డాబర్ అనుబంధ సంస్థలైన నమస్తే లేబొరేటరీస్, డెర్మోవివా స్కిన్ ఎస్సెన్షియల్స్, డాబర్‌ఇంటర్నేషనల్ హెయిర్ ప్రొడక్ట్స్ కేన్సర్‌కు కారణమవుతున్నాయని కోర్టుల్లో కేసులుదాఖలయ్యాయి. దీనికి తోడు వారం ప్రారంభంలో డాబర్ ఇండియా రూ.321 కోట్లకు జిఎస్‌టి డిమాండ్ వడ్డీ, జరిమానా నోటీసును అందుకుంది. కేన్సర్ ఆరోపణలపై కంపెనీ స్పందించింది. ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అసంపూర్ణ పరిశోధనల ఆధారంగా అనుబంధ సంస్థలపై కేసులు నమోదయ్యాయని పేర్కొంది. ఆరోపణలను పూర్తిగా ఖండించింది. కంపెనీ కేసుల పరిష్కారానికి బార్ కౌన్సిల్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో డాబర్ స్టాక్స్ మార్కెట్లో నష్టపోయాయి. యుఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఫార్మాల్డిహైడ్, ఫార్మిల్డిహైడ్ కెమికల్ మిథిలిన్ గ్లైకాల్ కలిగిన హెయిర్ స్ట్రెయిటెనింగ్ ఉత్పత్తులపై హోల్‌సేల్ నిషేధాన్ని ప్లాన్ చేస్తోంది. ఈ హెయిర్ స్ట్రెయిటనింగ్ ఉత్పత్తులు మనుషులకు ప్రమాదకరంగా ఉండే కేన్సర్ కారక రసాయనాలను సృష్టించే ప్రమాదం ఉండడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో వరుసగా మూడోరోజూ నష్టాలు నమోదయ్యాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా నష్టాల్లోనే కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 247.78 పాయింట్లు క్షీణించి 65,629.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.40 పాయింట్లు నష్టపోయి 19,624.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.24 వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్, టిసిఎస్, ఐసిఐ సిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెం బరు త్రైమాసికంలో అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ నికరలాభం 68.75శాతం పెరిగి రూ.1,280కోట్లుగా నమోదైంది. ఆదాయం రూ.13,892.69 కోట్ల నుంచి రూ.16,012.13 కోట్లకు చేరింది. షేరు ధర 2.86 శాతం పెరిగి రూ.8,154.65 వద్ద నిలిచింది. కెఐఒసిఎల్ డైరెక్టర్, సిఎఫ్ఒ మనోజ్ కుమార్ ఝూవర్ రాజీనామా చేశారు. కంపెనీ షేర్లు గురువారం 1.46 శాతం క్షీణించి రూ.428 వద్ద నిలిచింది.





## కొత్త హంగులతో 'ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్'

**ముంబై, అక్టోబరు 19:** ముంబై విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో టాటా యాజమాన్యంలోని 'ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్' అనుబంధ సంస్థ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ అండ్ ఎయిర్ ఏసియా ఇండియా కొత్త బోయింగ్ బి737-8 విమానాన్ని 'ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్'గా ఆవిష్కరించారు. బోయింగ్ 737 మునుపటి డిజైన్‌కు భిన్నంగా కొత్త లోగో, ఎయిర్‌క్రాఫ్ట్ లివరీ పొందుతుంది. ఈ రిఫ్రెష్ బ్రాండింగ్‌ను చైర్ పర్సన్ 'అలోకే సింగ్', సిఇఒ 'కాంప్‌బెల్ విల్సన్' ఆవిష్కరించారు. ఇది కేవలం డిజైన్ మాత్రమే కాదని తామెవరో, విజన్ ఏంటో ఈ మార్పులలో చెప్పదలచుకున్నట్లు సిఇఒ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎయిరిండియా సిఇఒ కాంప్‌బెల్ విల్సన్ మాట్లాడుతూ ఇకపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కొత్త తరానికి చెందిన ఎయిర్‌లైన్స్‌గా నిలుస్తుందన్నారు. రాబోయే 15 నెలల్లో కొత్త డిజైన్, లోగోలు ఉన్న 50 బోయింగ్ 737 విమానాలను సంస్థ అందుబాటులోకి తీసుకురానుందని వెల్లడించారు.



## నోకియా ఉద్యోగులు 14వేల మంది ఔట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** టెక్ దిగ్గజం నోకియా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. వ్యయ నియంత్రణలో భాగంగా 14వేల మంది సిబ్బందికి ఉద్వాసన పలుకుతున్నట్లు గురువారం ప్రకటించింది. ఈ తొలగింపులు దశలవారీగా ఉంటాయని వివరించింది. నోకియా అత్యంత కీలకంగా భావించే ఉత్తర అమెరికా మార్కెట్‌లో 5జి పరికరాలకు డిమాండ్ తగ్గింది. దీంతో మూడో త్రైమాసికంలో విక్రయాలు 20శాతం తగ్గుముఖం పట్టాయి. ఈ ఫలితాల అనంతరం కంపెనీ ఖర్చుల్ని తగ్గించుకోవాలని నిర్ణయించుకుంది. 2026 నాటికి 800 మిలియన్ యూరోల నుంచి 1.2 బిలియన్ యూరోల మేరకు ఖర్చుల్ని నియంత్రించుకొనేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. దీనిలో భాగంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం తీసుకున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఈ నిర్ణయంతో కంపెనీల ఉద్యోగుల సంఖ్య 86 వేల నుంచి 72వేలకు తగ్గనున్నట్లు పేర్కొంది. '2024లో 400 మిలియన్ల యూరోలు, 2025లో 300 మిలియన్ల యూరోల మేరకు ఖర్చును తగ్గించుకోవాలని చూస్తున్నాం. మూడో త్రైమాసికంలో అమ్మకాలు తగ్గినప్పటికీ, రానున్న త్రైమాసికంలో విక్రయాలు పెరగనున్నాయని భావిస్తున్నాం' అని కంపెనీ సిఇఒ పెక్కా లాండ్‌మార్క్ వెల్లడించారు.





## పెట్రోల్, డీజిల్ ధరలతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి!

**ఇస్లామాబాద్, అక్టోబరు 19:** పాకిస్థాన్‌లో ఆర్థిక సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. అధిక ధరలతో ప్రజలు అల్లాడుతున్నారు. భారీ నగదు కొరతను ఎదుర్కొంటున్న పాకిస్థాన్ రష్యాపై ఆశలు పెట్టుకుంది. ఇప్పటికే రాయితీపై ముడి చమురు సరఫరా చేసిన రష్యాను మరింత తగ్గించాలని కోరగా రష్యా తిరస్కరించింది. పాకిస్థాన్‌కు చెందిన ఒక నివేదిక ప్రకారం రష్యాను దీర్ఘకాల చమురు ఒప్పందాన్ని ఖరారుచేయాలని కోరింది. దీర్ఘకాలిక ప్రాతిపదికన తమకు బ్యారెల్ ముడి చమురు గరిష్టంగా 60 డాలర్లకే విక్రయించాలని అభ్యర్థించింది. ఇది



భారత్ విక్రయించిన దానికంటే దాదాపు 6.8 డాలర్లు తక్కువ. భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకారం, గత జులైలో రష్యా చమురు సగటు ధర బ్యారెల్‌కు 68.09 డాలర్లు. ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు చమురు ధరలపై మరిన్ని తగ్గింపులను పొందాలని పాకిస్థాన్ తాత్కాలిక ప్రభుత్వం భావిస్తున్నట్లుగా ఆ నివేదిక వెల్లడించింది. ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు చమురు ధరలపై మరిన్ని తగ్గింపులను పొందాలని పాకిస్థాన్ తాత్కాలిక ప్రభుత్వం భావిస్తున్నట్లుగా ఆ నివేదిక వెల్లడించింది. దీర్ఘకాలిక ప్రాతిపదికన ముడి చమురును దిగుమతి చేసుకునేందుకు, ఓడరేవులో వసూలు చేసే వాస్తవ ధర అయిన 'ఫ్రీ ఆన్ బోర్డ్' (ఎఫ్ఒబి) ఒక బ్యారెల్‌కు 60 డాలర్లు బెంచ్‌మార్క్‌గా నిర్ణయించాలని పాకిస్థాన్ కోరింది. అంటే పాకిస్థాన్‌కు ఎగుమతి చేసే చమురు సరుకు రవాణా ఖర్చును కూడా భవించాలని అభ్యర్థించింది. పాకిస్థాన్‌లో ఆగస్టులో ఆపద్ధర్మ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్, కిరోసిన్ ధరలను రెండు సార్లు పెంచడం విశేషం. సెప్టెంబర్ ప్రారంభంలో అన్వర్ ఉల్ హాక్ కకర్ నేతృత్వంలోని ప్రభుత్వం పెట్రోల్, హై-స్పీడ్ డీజిల్ ధరను లీటరుకు పాక్ రూపాయల్లో రూ.14.91, రూ.18.44 చొప్పున పెంచింది. ప్రస్తుతం అక్టోబరు 19న ఆ దేశంలో సూపర్ పెట్రోల్ ధర లీటరుకు రూ.283.38, హైస్పీడ్ డీజిల్ ధర లీటరుకు రూ.304.05గా ఉంది.

20-10Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:09 AM Page 1





స్వాధీనం చేసుకున్న నగదును పరిశీలిస్తున్న సిపి చౌహాన్

# రాచకొండ కమిషనరేట్ పరిధిలో తనిఖీలు ముమ్మరం

## పది రోజుల్లో రూ. 13 కోట్లు జప్తు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఎన్నికల నియమావళి ని పాటిస్తూ ఎలాంటి అక్రమాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ రాచకొండ కమీషనరేట్ పరిధిలో ప్రతి ఒక్కరూ విధులు నిర్వహిస్తున్నామని రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు. ఎన్నికల బందోబస్తు గురించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి వచ్చినప్పటి నుండి గురువారం వరకు రూ. 13 కోట్లు విలువ చేసే నగదు, బంగారం, మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా చైతన్యపురి పోలీస స్టేషన్‌పరిధిలో గురువారం ఉదయం పోలీసులు తనిఖీలు చేస్తుండగా రాజేష్ అనే వ్యక్తి తన వాహనంలో రూ. 97 లక్షల నగదుతో ప్రయాణి స్తుండగా దొరికిపోయారు. ఈ నగదుకు ఎలాంటి రశీదులు లేకపో వడంతో వాటిని సీజ్‌చేసి అతన్ని అరెస్ట్ చేశామని సిపి తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అందరం అప్రమత్తంగా ఉన్నామని, రోజురోజుకు తనిఖీలు ముమ్మరం చేస్తామని సిపి పేర్కొన్నారు.

## ఎసిబికి చిక్కిన అవినీతి టౌన్‌ప్లానింగ్ తిమింగలాలు

### నిర్మాణ అనుమతికి రెండు లక్షల డిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ మజీద్‌అలీ

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), అక్టోబరు 19, ప్రభాతవార్త:** టౌన్‌ప్లానింగ్ విభాగంలోని అవినీతి అధికారులను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో అధికారులపై ఎన్ని ఫిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. వలవేసిన ఏసీబీ అధికారులు ఎట్టకేలకు ఇద్దరినీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హయాత్‌నగర్ సర్కిల్ టిపిఎస్ ఉమా, చైన్‌మాన్ లక్ష్మణులను గురువారం సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికా రులు పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి మాజీద్‌అలీ తెలిపిన వివరాల ప్రకారం గుర్రంగూడాకు చెందిన సుధాకర్‌రెడ్డి బిఎన్‌రెడ్డిలో ఇల్లు నిర్మించనున్నాడు. ఇంటి నిర్మాణానికి సంబంధించి అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా టిపిఎస్ ఉమా, చైన్‌మ్యాన్ లక్ష్మణులు రూ.2లక్షలు డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేనని బాధితుడు సుధాకర్‌రెడ్డి చెప్పగా ఇరువురు మధ్య రూ.1.50 లక్షకు అవగాహన కుదుర్చుకున్నారు. అనుమతికి తప్పని సరిగా డబ్బులు ఇవ్వాలని వేధించడంతో సుధాకర్‌రెడ్డి ఎబిసి అధికారులను ఆశ్రయించాడు. హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో చైన్‌మ్యాన్ లక్ష్మణ్‌కు రూ.1.50లక్షల నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన టిపిఎస్ ఉమ, చైన్‌మ్యాన్ లక్ష్మణ్‌లను విచారిస్తున్నామని విచారణ అనంతరం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు.

## దసరా, దీపావళి పర్వదినాలకు

# ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

### సికిందరాబాద్, కాకినాడ, విశాఖపట్నం, కర్నూలు పట్టణాలు కవర్

**హైదరాబాద్, అక్టోబుటు 19, ప్రభాతవార్త :** దసరా, దీపావళి పండుగలకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్, కాకినాడ, విశాఖపట్నం, కర్నూలు పట్టణాలను కవర్ చేస్తూ ఈ రైళ్లు నడవనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. సికింద్రాబాద్ సంత్రగాచి మధ్య ఈనెల 20న ఉదయం 8.40కి బయలుదేరి ఆ తరువాతి రోజు గమ్యస్థానాన్ని చేరుకుంటుంది. ఇక 21న మధ్యాహ్నం సంత్రగాచి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.20కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. నాందేడ్ నుంచి కాకినాడ వెళ్లే రైలు ఈనెల 21న 15.25 గంటలకు బయలుదేరి తరువాతి రోజు 7 30కు కాకినాడ చేరుకుంటుంది.

ఇక తిరుగు ప్రయాణంలో ఈనెల 22న 21.00 గంటలకు కాకినాడ నుంచి బయలుదేరి మరుసటి రోజు 13.50కి నాదేడ్ చేరుకుంటుంది. సికింద్రాబాద్ నర్సాపూర్ మధ్య నడిచే రైలు సికింద్రాబాద్ నుంచి 22.05 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 7.10 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. విశాఖ కర్నూలు సిటీ మధ్య నడిచే రైలు విశాఖ నుంచి 17 35కు బయలుదేరి మరుసటి రోజు 13 25కు కర్నూలు చేరుకుంటుంది. ఈ రైలు అక్టోబర్ 24, 31, నవంబర్ 7,14 తేదీల్లో ప్రయాణిస్తుంది.

కర్నూలు సిటీ విశాఖపట్నం మధ్య నడిచే రైలు కర్నూలు నుంచి 15.30కి బయలుదేరి మరుసరి రోజు 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు అక్టోబర్ 25తో పాటు నవంబర్ నెలలో 1,8,15 తేదీల్లో నడుస్తుంది.

# ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు ఎప్పుడో?

- ఇంకా ఖరారుకాని విధివిధానాలు
- అయోమయంలో ఆర్టీసి ఉద్యోగులు
- ఎన్నికల కోడ్ ముగిశాకే
- స్పష్టత వస్తుందంటున్న అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీ విలీనం ప్రక్రియ పూర్తయినప్పటికీ ట్రెజరీ నుంచి వేతనాలు ఎప్పుడు అందుతాయి అనే విషయంపై ఉద్యోగులు అయోమయంలో ఉన్నారు. మిగతా ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందుకుంటామని ఆశించిన ఆర్టీసీ ఉద్యోగులకు ఎన్నికల షెడ్యూల్ రూపంలో తీవ్ర ప్రతిబంధకం కలిగింది. దీనికి సంబంధించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు గవర్నర్ తమిళిసై కొన్ని సందేహాలను నివృత్తి చేసుకుని సంతకం చేశారు. దీంతో ఆ బిల్లును చట్టరూపంగా అమలులోకి తీసుకొస్తూ గత నెల 15న గెజిట్ నోటిఫికేషన్‌ను న్యాయ శాఖ కార్యదర్శి జారీ చేశారు. దీంతో 43,373 మంది ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారినట్లయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ప్రభుత్వం ఖజానా ద్వారా కార్మికులకు వేతనాలు ఇచ్చే ప్రక్రియను సైతం పూర్తి చేస్తుందని కార్మిక సంఘాల నేతలు భావించారు. అయితే, విలీన విధివిధానాలను ఖరారు చేసేందుకు కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా తయారైంది. ప్రభుత్వం కమిటీని వేసిన పక్షంలో ఆ కమిటీ ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంలో ఏయే కేడర్‌లతో సమంగా ఉండాలి ? వారి పే స్కేల్ ఎలా ఉండాలి ? పదవీ విరమణ వయసు, పింఛన్ విధానం, ప్రస్తుతం ఆర్టీసీలో కొనసాగుతున్న బెనిఫిట్స్ ఉండాలా ? వద్దా ? వంటి అనేక అంశాలపై స్పష్టత ఇస్తూ ప్రభుత్వానికి సిఫారసులు అందించాల్సి ఉంది. అయితే, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపిన తరువాత కూడా విధి విధానాల అమలుకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటులో చేసిన జాప్యం కారణంగా ఉపయోగాలు, అందడం లేదని కార్మిక సంఘాల నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గెజిట్ నోటిఫికేషన్ జారీ అయినప్పటికీ గత రెండు నెలలుగా ఆర్టీసీ కార్మికులు కార్పొరేషన్ నుంచే వేతనాలు తీసుకుంటున్నారు. ట్రెజరీ నుంచి వేతనాలు ఎప్పటి నుంచి చెల్లించాలో స్పష్టం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉన్నందున అప్పటి వరకు ఆర్టీసీ నుంచే యధావిధిగా జీతాలు చెల్లించాల్సి ఉంటుందని టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వు జారీ అయితే, ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు ఎప్పుడు అందుతాయి అనే అంశంపై స్పష్టత వచ్చేదని చెబుతున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ ఎంత చెల్లిస్తుందో, ప్రభుత్వం కూడా అంతే చెల్లిస్తుందనీ, విధివిధానాలు ఖరారు అయ్యాకే అసలు జీతాలపై స్పష్టత వస్తుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. ప్రసుతం రాష్ట్రంలో కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రక్రియ పూర్తయితేనే మళ్లీ ఈ అంశానికి సంబంధించిన పనులు వేగవంతం అవుతాయని స్పష్టం చేశారు.

# తగ్గిన షిర్డీ యాత్ర ధర.. 25వ తేదీ నుంచి అందుబాటులోకి

### కొత్త ప్యాకేజీ ప్రకటించిన ద మ రైల్వే

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** పర్యాటక ప్రదేశాలకు కొత్త ప్యాకేజీలను ప్రకటించడం ద్వారా అదనపు ఆదాయంపై ద.మ.రైల్వే దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి షిర్డీతోపాటు శనిసింగనాపూర్‌కు కొత్త టూర్ ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీ ఈనెల 25 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. సాయి సన్నిధి ఎక్స్ హైదరాబాద్ పేరుతో అందుబాటులో ఉండే ఈ టూర్ ప్యాకేజీ 2 రాత్రులు, 3 రోజులు ఉంటుంది. ప్రతీ బుధవారం ఈ ప్యాకేజీని అమలు చేస్తున్నారు. సికిందరాబాద్ రైల్వే స్టేషన్ నుంచి సాయంత్రం 6.50కి బయల్దేరి రాత్రంగా ప్రయాణం ఉంటుంది. రెండోరోజు నాగర్‌సోల్ రైల్వేస్టేషన్‌కు చేరుకుని అక్కడి నుంచి షిర్డీకి వెళతారు. అక్కడ సాయినాథుని దర్శనం చేసుకున్న అనంతరం శనిసింగనాపూర్‌కు అక్కడి నుంచి నాగర్‌సోల్ రైల్వే స్టేషన్‌కు బయల్దేరుతారు. మూడోరోజు ఉదయం 8.50కి సికిందరాబాద్‌కు చేరుకోవడంతో టూర్ ప్యాకేజీ ముగుస్తుంది. కాగా, హైదరాబాద్ షిర్డీ టూర్ ప్యాకేజీ ధరలు చూస్తే సింగిల్ షేరింగ్‌కు రూ.13,100 ఉండగా, డబుల్ షేరింగ్‌కు రూ.8,020గా ఉంది. అలాగే, ట్రిపుల్ షేరింగ్‌కు రూ.6,390గా నిర్ణయించారు. కంపార్ట్ క్లాస్ కోచ్‌లో ఈ ధరలు ఉంటాయి. చిన్నారులకు వేర్వేరు ధరలు ఉన్నాయి. ఇక స్టాండర్డ్‌క్లాస్‌లో చూస్తే సింగిల్ షేరింగ్‌కు రూ.11,410, డబుల్ షేరింగ్‌కు రూ.6,330గా నిర్ణయించారు. గత నెలలో ఈ టూర్ ప్యాకేజీ ధరలు ఎక్కువగా ఉండగా, తగ్గించిన ధరలను ఈనెల 25 నుంచి అమలు చేయనున్నట్లు ఐఆర్‌సిటిసి ప్రకటించింది.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా

# లెక్కకు మించిన నగదు ఖాతాల సమాచారమివ్వాలి

- బ్యాంకు మేనేజర్ల సమావేశంలో ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులలో అనుమానిత నగదు, లావాదేవీలు లెక్కలు మించిన నగదు అకౌంట్‌ల సమాచారాన్ని ఎన్నికల నోడల్ ఆఫీసర్ అకౌంటింగ్‌కు రోజువారీగా రిపోర్టు ద్వారా అందించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. గురువారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో పన్వర్‌హాల్‌లో హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకు మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బ్యాంకులలో జరిగే డిజిటల్ లావాదేవీలలో అనుమానిత, లెక్కకు మించిన నగదు అకౌంట్‌లపై నిఘా ఉంచి వాటి సమాచారాన్నిన ప్రతి రోజు ఉదయం 10గంటలలోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. యుపిఐల ద్వారా ఎక్కువ అకౌంట్‌లకు నగదు ట్రాన్స్ ఫర్ అయ్యే అకౌంట్‌లకు సంబంధించిన సమాచారాన్ని అందించాలన్నారు. ఏటిఎంలలో నగదు డిపాజిట్ చేయడానికి వినియోగించే వాహనాలకు ఆయా బ్యాంకులు తప్పనిసరిగా జిపిఎస్‌ను ఏర్పాటు చేసి వాహనాలను పరిశీలించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకు అధికారులు తరలిస్తున్న నగదుకు తప్పనిసరిగా డాక్యుమెంట్లు, క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు నగదుకు సంబంధించిన రిసిప్టులను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.

డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో పట్టుబడుతున్న నగదును పరిశీలించి ఎటువంటి సమస్య లేనప్పుడు వాటిని వేగవంతంగా రిలీజ్ చేస్తున్నామన్నారు. అభ్యర్థుల తుది జాబితా నవంబరు 13వ తేది నుంచి 30వ తేది వరకు పోటీలో పాల్గొనే రాజకీయ పార్టీల అభ్యర్థుల అకౌంట్ నెంబర్లను సంబంధింత బ్యాంకులను అందించడం ద్వారా వారి లావాదేవీలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అభ్యర్థి, అభ్యర్థి సంబంధీకుల అకౌంట్‌ల నగదును లావాదేవీలను అందించాలన్నారు. పొలిటికల్ పార్టీలు ఒక లక్షకు మించి నగదు లావాదేవీలపై సమాచారం అందించాలన్నారు.

అన్ని బ్యాంకులు, అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు డిపాజిట్ అయిన అకౌంట్‌లు, రాజకీయ పార్టీల అకౌంట్‌లపై సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి శరత్ చంద్ర, ఎలక్షన్ అదనపు కమిషనర్ శంకరయ్య, ఐటి అధికారులు మనీష, ఆర్‌బిఐ మనేజరు, హైదరాబాద్ జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

**రూ.7,91,720 నగదు సీజ్**

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా గురువారం రూ.7,91,720 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్ రోస్ తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ద్వారా ఇప్పటి వరకు రూ.1,07,99,970 నగదును సీజ్ చేయగా, పోలీసు అథారిటీ ద్వారా రూ.11,58,40,600 సీజ్ చేయగా ఇప్పటి వరకు రూ.35,28,48,715 సీజ్ చేసినట్లు తెలిపారు.

# డిజిపి కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలను డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం డీజీపీ కార్యాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకల్లో డీజీపీ అంజనీ కుమార్, అడిషనల్ డీజీ సౌమ్యా మిశ్రా, అభిలాష బిస్ట్, సంజయ్ కుమార్ జైన్, రమేశ్ రెడ్డి, ముఖ్య పాలనాధికారి నవాణీతతో సహా పలువురు పోలీస్ ఉన్నతాధి కారులు హాజర య్యారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో పోలీస్ మహిళా అధికారులతో సహా అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులతో ఒక చోట ఉంచి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ బతుకమ్మ వేడుకలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా అధికారులు బతుకమ్మపై రాసిన కవితలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇటీవల కాలంలో వెలుగులోకి వచ్చిన మున్సిపల్ కార్మికురాలు నారాయణమ్మ తన పాటలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో మహిళలను శక్తి స్వరూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనలో ఉందన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులంతా కలసి పేర్చిన రంగురంగుల బతుకమ్మల ఎదుట పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు.

# 65 టికెట్లు రూ.650 కోట్లకు విక్రయించారు!

### రేవంత్‌రెడ్డిపై ఇడికి కురువ విజయ్ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 65 కాంగ్రెస్ టికెట్లు రూ.650కోట్లకు విక్రయించుకున్నారని గద్వాల కాంగ్రెస్ నాయకులు కురువ విజయ్‌కుమార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. టికెట్ల కేటాయింపులో మనీల్యాండరింగ్ జరిగిందని ఫిర్యాదులో విజయ్ పేర్కొన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారితో రాత్రికి రాత్రి బేరం కుదుర్చుకొని పార్టీ టికెట్లు కేటాయించారని ఆయన ఆరోపించారు. వెంటనే విచారణ జరుపాలని హైదరాబాద్‌లోని ఇడి జాయింట్ డైరెక్టర్‌కు సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేశారు. గద్వాలకు చెందిన కురవ విజయ్‌కుమార్ బహుదూర్‌పుర నియోజకవర్గానికి చెందిన ఖాలిమ్‌బాబాలతోపాటు కాంగ్రెస్ బహిష్కృత నేతలు కూడా రేవంత్‌పై ఫిర్యాదు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# ఉద్యోగాల ఖాళీలు, భర్తీ అంశాల్ని పార్టీల మేనిఫెస్టోల్లో చేర్చాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఇటీవల బిఆర్ఎస్‌తోపాటు వివిధ పార్టీలు ప్రకటించిన తమ మేనిఫెస్టోల్లో ఉద్యోగాల ఖాళీలు, భర్తీల ప్రస్తావన లేదని దీన్ని వెంటనే సరిచేసి ఆయా పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ ఏ పార్టీలు నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ అంశం విస్మరిస్తుందో ఆ పార్టీని చిత్తుగా ఓడిస్తామన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో వారికి భరోసా ఇవ్వాల్సి న బాధ్యత ప్రభుత్వాలు, పార్టీలకు ఉందన్నారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా భువనగిరి సాయిబాబాను నియమిస్తూ ఆర్.కృష్ణయ్య నియామకపత్రం అందజేశారు.

# రైతుల ఆదాయం పెంపునకు కృతనిశ్చయంతో మోడీ సర్కారు

- బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో రబీ పంటకు కనీస మద్దతు ధర పెంపును బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు, ఎంపి డా.లక్ష్మణ్ స్వాగతించారు. రైతులకు దీపావళి కానుకగా అభివర్ణించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ గోధుమల ఎంఎస్‌పిని క్వింటాలుకు రూ.150 నుంచి రూ.2275కు పెంచడం ఇప్పటి వరకు అత్యధికంగా ఉందన్నారు. దీంతో పాటు వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ సిఫార్సు ఆధారంగా మోడి ప్రభుత్వం వరి, ఆవాలకు రూ.200, కుసుమ రూ.150, బార్లీ రూ.115, కంది రూ.105, కందులు రూ.105లు పెంచిందన్నారు. పండగ సీజన్‌కు క్వింటాల్‌కు రూ.425 పెరిగిందన్నారు. రైతుల ఇళ్లలో ఆనందం నింపేందుకు కృషి చేశారన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు మోడి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఆహార భద్రత పెంచేందుకు, దిగుములపై ఆధారపడకుండా ఆహార ధాన్యాల ఉత్పిత్తిని పెచేందుకు రైతులను ప్రోత్సాహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల ఫలితంగానే గత ఎనిమిది సంవత్సరాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 31శాతం పెరిగిందన్నారు. కేంద్ర ఉద్యోగుల, పెన్షనర్ల కరువు భత్యాన్ని నాలుగుశాతం పెంచడాన్ని సైతం లక్ష్మణ్ స్వాగతించారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయంతో దాదాపు కోటి పదిహేడు లక్షల మంది కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు లబ్దిపొందుతున్నారన్నారు. పండగల సీజన్‌లో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లువిరిస్తుందన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదాన్ని పాటిస్తూ సమాజంలోని ప్రతి వర్గానికి మోడీ ప్రభుత్వం శ్రేయోభిలాషి అన్నారు. రైల్వే ఉద్యోగులకు 78 రోజుల జీతంలో సమానంగా బోనస్ ఇవ్వాలని మోడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మోడికి లక్ష్మణ్ కృతజ్ఞుతలు తెలిపారు.

# బంగ్లాను చిత్తుచేసిన భారత్.. 7వికేట్ల తేడాతో ఘనవిజయం

## సిక్స్‌తో సెంచరీ,మ్యాచ్ ముగించిన విరాట్ కోహ్లీ

**పూణే:** ఆఫ్ఘనిస్థాన్ ,నెదర్లాండ్స్‌లు అగ్రశ్రేణి జట్లకు షాకులివ్వడంతో భారత్ -బంగ్లాదేశ్ మ్యాచ్‌లో కూడా అలాంటి ఫలితమేమైనా పునరావృతమవుతుందేమోనని భావించిన క్రికెట్ విశ్లేషకుల అంచనాలు తలకిందులయ్యాయి. సంచనాలను పక్కనపెడితే బంగ్లా పులులు రోహిత్ సేనకు కనీస పోటీని కూడా ఇవ్వలేకపోయారు. లక్ష్యఛేధనలో మొనగాడు విరాట్ కోహ్లికి తోడు శుభ్మన్‌గిల్, రోహిత్‌శర్మ, కెఎల్ రాహుల్ వీరవిహారంతో 41.4ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 7వికెట్ల తేడాతో విజయంసాధించింది. విరాట్ (93బంతుల్లో 103 నాటౌట్, 6ఫోర్లు, 4సిక్సర్లు )మెరుపు సెంచరీకి తోడు శుభ్‌మన్ గిల్ (55బంతుల్లో 53; 5ఫోర్లు, 2సిక్సరున్న ) రోహిత్ శర్మ (40బంతుల్లో 48, 7ఫోర్లు, 2సిక్సర్లు ), ఆఖర్లో కెఎల్ రాహుల్ (34బంతుల్లో 34నాటౌట్ ,3ఫోర్లు ,1సిక్సర్)తో రాణించడంతో భారత్ ఈజీ విక్టరీ కొట్టింది. 257 రన్‌ల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఓపెనర్లు రోహిత్‌శర్మ, శుభ్‌మన్ గిల్‌లు తొలివికెట్‌కు 12.4ఓవర్లలో 88పరుగులు జోడించారు. ఈఇరువురూ కలిసి తొలి పవర్ ప్లేలోనే భారత్‌ను విజయం దిశగా నడిపించాడు. రోహిత్ తృటిలో అర్ధ సెంచరీ కోల్పోయినా 52బంతుల్లో గిల్‌హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. వన్డే ప్రపంచకప్‌లో గిల్‌కు ఇదే తొలి అర్ధ సెంచరీ కావడం విశేషం. రోహిత్ నిష్క్రమణ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లీకూడా అదే దూకుడును కొనసాగించాడు. ఆడిన తొలి మూడుబంతుల్లోనే ఫోర్, సిక్స్ బాది తన ఉద్దేశాన్ని చాటాడు. అయితే అయ్యర్ నిష్క్రమించినా కెఎల్ రాహుల్‌తో కలిసి కోహ్లి విజయం దిశగా నిడిపించాడు. చివర్లో భారత్ విజయం కంటే కోహ్లి సెంచరీ చేస్తాడా ?లేదా ? అన్న ఆందోళన భారత్ అభిమానులను వేధించింది. కెల్‌రాహుల్ మ్యాచ్‌ను ముగించేందుకు దాటిగా ఆడటంతో ఆందోళన మరింత ఎక్కువైంది. కానీ ఒక్కోపరుగు కూడబెడుతూ 90లోకి వచ్చిన కోహ్లి ..నసుమ్ వేసిన 42ఓవర్ మూడోమంతికి సిక్సర్‌బాది సెంచరీ చేయడమేకాకుండా భారత్‌కు విజయాన్ని అందించాడు. కాగా వన్డే ప్రపంచకప్‌లో భారత్‌కు ఇది నాలుగో విక్టరీ కాగా బంగ్లాదేశ్‌కు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో మూడో ఓటమి.



**టాస్‌గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్...**

తొలుత టాస్‌గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 50ఓవర్లలో 257 పరుగులు చేసింది. షకిబుల్‌హసన్ గైర్హాజరీలో బంగ్లాదేశ్‌కు నజ్ముల్ హోసెన్‌శాంతో సారధిగా వ్యవహరించాడు. తొలి ఐదు ఓవర్లు ఓపెనర్లు తాంజిద్, లిటన్‌దాస్‌లు పరుగులు చేయడానికి తంటాలు పడ్డా ఆతర్వాత జూలు విదిల్చారు. 41బంతుల్లో అర్ధసెంచరీ చేసుకున్న తాంజిద్..కుల్‌దీప్ వేసి 14.4వ ఓవర్లో ఎల్బీగా నిష్క్రమించాడు. దీంతో 93 పరుగులకు తొలివికెట్ భాగస్వామ్యానికి తెరపిడింది. కెప్టెన్ శాంతో (8)ను జడెజా పెవిలియన్‌కు పంపగా క్రీజ్‌లో ప్రమాదకరంగా మారే హెహిదిహసన్ మిరాజ్‌ను సిరాజ్ తన సెకండ్ స్పెల్‌లో తొలిబంతికే ఔట్ చేశాడు. లిటన్‌దాస్‌ను కూడా జడ్డూ పెవలియన్‌కు పంపడంతో బంగ్లా ఆత్మరక్షణలోపడింది. తౌహిద్ హృదక్ (16)తో కలిసి ఐదో వికెట్‌కు 42పరుగులు జోడించిన ముష్ఫికర్ బంగ్లా ఇన్నింగ్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. కానీ శార్దూల్ ఠాకూర్ వేసిన 37వ ఓవర్‌లో రెండో బంతికి తౌహిద్ ..గిల్ చేతికి చిక్కాడు. ముష్ఫికర్ కూడా బుమ్రా బౌలింగ్‌లో జడ్డూకు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. ఆఖర్లో మహ్మదుల్లా ధాటిగా ఆడి బంగ్లాకు గౌరవ ప్రథమైన స్కోర్‌ను అందించాడు. మిడిల్ ఓవర్స్‌లో లైవ్‌అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ వేసి భారత బౌలర్లు ..చివర్లో చేతులు ఎత్తేయడంతో బంగ్లా 257రన్స్‌ను భారత్ ముందు నిలిపింది. టీంఇండియా బౌలర్లలో బుమ్రా, సిరాజ్ జడేజా రెండు వికెట్లు పడగొట్టారు. కుల్‌దీప్ యాదవ్, శార్దూల్ ఠాకూర్‌లు తలా వికెట్ తీశారు.

# ఓట్ల కోసం మంత్రి కెటిఆర్ దిగజారుడు వ్యాఖ్యలు

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:** ఓట్ల కోసం మంత్రి కెటిఆర్ చేస్తున్న వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. నాడు పేపర్లు లీకై నిరుద్యోగులు రోడెక్కి ధర్నాలు చేస్తున్నప్పుడు, టిఎస్‌పిఎస్‌సి పారదర్శకంగా పనిచేస్తుందని చెప్పడం దారణం అన్నారు. ఇప్పుడు టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన అంటున్నారంటే చిన్న దొర తప్పు ఒప్పుకున్నట్లే కదా అన్నారు. ఉద్యోగాలు ఇవ్వండని నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు పలకలేదు కానీ, ఇప్పుడు జాబ్ క్యాలెండర్ ఇస్తామని బొంతున్నారన్నారు. బోర్డు పారదర్శకంగా నడుస్తుందని ప్రకటించిన మీరే, పరీక్షల నిర్వహణలో లోపాలు జరగలేదని మీరే అంటున్నారు. ఇప్పుడు తప్పు జరిగిందని సర్వీస్ కమిషన్ ప్రక్షాళన అంటున్నది మీరే అన్నారు. ఇన్ని డ్రామాలన్ని ఎందుకు దొర? ఓట్ల కోసమే కదా అన్నారు. ఇన్ని రోజులు టిస్‌పిఎస్‌సిలో జరిగిన అవకతవకలు నిజం అన్నారు. మీరే పరీక్ష పేపర్లు అమ్ముకున్నారన్నది వాస్తవం అన్నారు. ఏళ్ల తరబడి నిరుద్యోగ జీవితాలో చెలగాటమేటి, ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ కురిపిస్తున్నారన్నారు.

## ప్రజారోగ్యమే కోసమే ఆరోగ్యసురక్ష - ప్రభుత్వ ప్రధాన ధ్యేయం



మాకవరపాలెం అక్టోబరు 19 ప్రభాతవార్త :

ప్రజారోగ్యమే పరమావధిగా ప్రతీ గ్రామీణ కుటుంబంలోని వారంతా ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలన్న ఉద్దేశంతోనే ఆరోగ్యసురక్ష ఏర్పాటుచేసారని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని తూటిపాల సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏరాటుచేసారు. తూటిపాల సర్పంచ్ గవిరెడ్డి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటులో ఎంపిడిఓ ఎ.ఆరుణశ్రీ పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ఆరోగ్యశిబిరానికి విశేషమైన స్పందన వచ్చింది. ప్రజలను ముందుగా సదస్సు పట్ల జాగ్రత్త పరచడంతో ఉదయం 9గంటలకే ప్రజలు శిబిరంలో బారులు తీరారు.ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి రావలసిన ప్రత్యేక వైద్యనిపుణులు రావడం అల్పం కావడంతో ప్రజల్లో కాస్త అసహనం కనిపించింది. మాకవరపాలెం బూరుగు పాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చెందిన వైద్యులు సీతామహాలక్ష్మి సాయి శరత్ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఏఒక్కరూ ఆరోగ్యంకు ఇబ్బంది పడకూడదని వారి ప్రభుత్వం నేరుగా పరీక్షలు నిర్వహించి ఎంత ఖర్చుఅయినా భరించివారికి మెరుగైన వైద్యం ఉచితంగా అందివాలన్న ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతీ సచివాలయ పరిధిలో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు రుత్తల శ్రీనివాసు సెంట్రల్‌బ్యాంక్ మాజీడైరెక్టర్ వైసిపిసీనియర్ నాయకులు పెట్లబుద్దావలం మామిడిపాలెం సర్పంచ్ బుద్ధారపు శివ వైసిపి నాయకులు రుత్తల రాజు బీమిరెడ్డి గోవింద ఎంపిడిఓ సిబ్బంది మండల విద్యాశాఖ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల ఆరోగ్యంమే సీఎం ఆశయం

కశింకోట,అక్టోబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయమని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. గురువారం మండలంలోని తాళ్లపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని అక్కడున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అధిక సంఖ్యలో రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు వారిని అమర్నాథ్ వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.అలాగే శిబిరంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ఆరోగ్య నికి సంబంధించిన స్టాల్స్ ను పరిశీలించారు.రోగులకు ఏ ఏ వైద్య సేవలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు జడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజు రాష్ట్ర వాటర్ వేస్ బోర్డు ఛైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ వైస్ ఎంపీపీలు,సమ్మిమీనా పెంటకోట జ్యోతి ఎంపీటీసీ బగిసెట్టి భవాని గణేష్ నాయకులు మలసాల కిషోర్ గొల్లవిల్లి శ్రీనివాసరావు వైద్యులు డాక్టర్ తిరుపతి రావు ఎంపీడీవో వివి రవికుమార్ తమసిల్దార్ జి.సత్యనారాయణ,అధ్దంకి సతీష్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పీలాకు సత్కారం



కశింకోట,అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట గ్రామంలో బుధవారం రాత్రి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా భవానీలు పీలా ను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో వేగి గోపి కృష్ణ,సిదిరెడ్డి శ్రీనివాసరావు, పెంటకోట రాము,ఆదారి నర్సింగరావు పాల్గొన్నారు.

## 'పొత్తు'కు కట్టుబడతాం..వైసిపిని 'చిత్తు'చేస్తాం!

### వైసిపితో అన్నివర్గాలవారికి ఇబ్బందులే..అభివృద్ధిపై ఎంపి,ఎమ్మెల్యేలు చర్చకుసిద్దమా?

### ముఖ్యకార్యకర్తల సమావేశంలో జనసేననియోజకవర్గ ఇన్‌ఛార్జి గంగులయ్య

కొయ్యూరు, అక్టోబర్19, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,జనసేన పొత్తుకు కట్టుబడిఉనిచేసి, అధికారవైసిపిని చిత్తుచేస్తామని పాడేరుజనసేనపార్టీ పాడేరునియోజకవర్గ ఇన్‌ఛార్జి వంపూరుగంగులయ్య ప్రకటించారు. గురువారం మండలకేంద్రంలో పార్టీముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా రాజేంద్రపాలెంలో ర్యాలీనిర్వహించి అటుపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందన్నారు. అధికారేసుడైన సింఎంజగన్ ఎన్నికలముందు ప్రజలకు ముద్దులుపెట్టి, గద్దెనెక్కాక ప్రజలకు పిడిగుద్దులు గుద్దుతున్నాడన్నారు. గోపెట్టుకున్న రైతులందరి వాని పెట్టుకున్న ఉద్యోగులకు అన్నివర్గాల వారిని జగన్ మోసంచేసాడన్నారు. యువతకు ఉద్యోగాల్లేవని, విద్యార్థికి మంచివిద్యాభ్యాసంలేదని విమర్శించారు. ఒక్కపాడేరు నియోజకవర్గంలో 42పాఠశాలలను మూతపడ్డాయన్నారు. అలాగే గిరిజనుల పక్షపాతి అంటూ గిరిజనజాతికే అన్యాయం చేస్తున్నారని, అలాగే కేవలం 18లక్షలజనాభాగల 32ఉపకులాల జాబితాలో 50లక్షలుగల బోయవాల్మీకులను విలీనచేయడం గిరిజనజాతికే తీరని అన్యాయమన్నారు. జోసీవ్యవస్థతోనూ గిరిజనులకు అన్యాయం జరిగిందన్నారు. గిరిజనాభివృద్ధికి వెచ్చించాల్సిన నిధులను కూడా పక్కదోవ పట్టిసున్నారన్నారు. దీనిపై గిరిజన ఎంపి,ఎమ్మెల్యేలు ఎందుకు నోరుమెదపరని ఆయన ప్రశ్నించారు. జగన్ ఎంపి,ఎమ్మెల్యేలు ప్రశ్నించలేకపోతున్నారా?లేక వారు అవగాహనలేని దద్దమ్మలా?అని గంగులయ్య ప్రశ్నించారు. వైసిపిప్రభుత్వానికి చెల్లుచిట్టి న్యాయాలు గొరవలేదని, సిగ్గుశరంలేని నేతలు వైసిపిలో ఉన్నారన్నారు. నిజమైన విద్యావంతులు, సంస్కారవంతులు వైసిపిలో ఇమడలేరన్నారు. వైసిపిప్రజాప్రతినిధులు రాజకీయ అజ్ఞానులని అభివర్ణించారు.

అభివృద్ధిపై వైసిపిప్రజాప్రతినిధులు చర్చకు సిద్ధమా?

గిరిజనప్రాంతంలో వైసిపి ఎటువంటి అభివృద్ధి పనులు జరపలేదని, ఏజన్సీలోని రోడ్లు,సాగు, తాగుగునీరు, డ్రైనేజీలు, తదితర మౌళికవసతుల సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. గిరిజనప్రాంతానికి వైసిపిప్రభుత్వం చేసింది శూన్యమని, దీనిపై వైసిపిప్రజాప్రతినిధులు బహిరంగచర్చకు సిద్ధమా? అని గంగులయ్య సవాల్ విసిరారు. జగనన్న ఆరోగ్యసురక్ష అంటూ గ్రామాల్లో హడావుడి చేస్తున్న వైసిపిప్రజాప్రతినిధులు, మరి ఆసుపత్రులలో మందులు ఎందుకు పూర్తిస్థాయిలోలేవో? సిబ్బంది కొరత ఎందుకుందో చెప్పగలరా? అని ప్రశ్నించారు. ప్రజలు మార్పుకోరుకోవాలన్నారు. గిరిజనప్రాంత అభివృద్ధికి జనసేన కట్టుబడిఉందన్నారు. రానున్న ఎన్నికల్లో పాడేరులో జనసేనజెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలీగల్ అడ్వయిజర్ కిలోరాజన్న, జి.మాడుగుల పార్టీ అధ్యక్షుడు మాకాడభీమన్న, చింతపల్లినేత దేపురంరాజు, ఐటివిభాగంనేత అశోక్‌కుమార్, మండలనేతలు గూడెంలక్ష్మణ్, సాగినబుజ్జి బాబు, పీటాసుధీర్, కారంగినవీన్,చిలకానాగార్జున, నివాస్, దుచ్చరిరమేష్, పొట్టికరాంప్రసాద్, కూడాదేముడు, పుర్రారాజేష్, నత్తూరుశ్రీనుబాబు, నాగేంద్ర, జుర్రాసూర్యప్రకాష్, సిహెచ్.సిద్దూ పాల్గొన్నారు.

## అట్టహాసంగా జగనన్నఆరోగ్యసురక్ష

కొయ్యూరు, అక్టోబర్19, ప్రభాతవార్త



మండలంలోని కొమ్మిక గ్రామసచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుండి విచ్చేసిన ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడు తూ-జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్రట్రైకా ర్ చైర్మన్ శతకబుల్లిబాబు, ఎంపిపి బడుగురమేష్, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, మండలసచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, వైసిపినేత గాడిసత్యనారాయణ, స్థానిక సర్పంచ్ సెగ్గెసూరిబాబు, ఎంపిటిసి కమటం అర్జమ్మ, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు రేగటిముసిలినాయుడు, ఎంపిటిసిలు బిడిజనఅప్పారావు, మల్లేశ్వరి, సర్పంచులు కూడారాజుబాబు, సావిత్రి, జిల్లాప్రచారకమిటి అధ్యక్షులు ధోనిబాబ్జీ, జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలాపుసూరిబాబు, గ్రామస్థాయినేతలు గంగరాజు, కమటంచెల్లారావు, శ్రీధర్ అలాగే అధికారులు తహశీల్దార్ తిరుమలరావు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, అంగనవాడి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పాయకరావుపేట, నక్కపల్లి పలుప్రాంతాలలో విద్యుత్‌సరఫరా నిలిపివేత

నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఈనెల 20వతేదీ శుక్రవారం ఉదయం 9నుండి 2గంటలవరకూ 132కెవి పాయకరావుపేట ఫీడర్ మరమ్మత్తులకోసం పెద్దాపుర ంవారు లైన్‌క్లియరెన్సు తీసుకుంటున్నట్లు అనకాపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురువారం ఒక ప్రకటనలో తెలియచేసారు. నక్కపల్లి మండలంలోగల ఉపమాక, గొడ్డిచెర్ల, వేంపాడు అలాగే పాయకరావుపేట మండలంలో శ్రీరామపురం, పాల్మన్‌పేట పరిధిలో గల వ్యవసాయ ఫీడర్‌లకు పైన తెలిపిన సమయాలలో 3పిహెచ్‌కి బదులు 1పిహెచ్ సప్లై ఇవ్వడం ఉంటుందన్నారు. దీనికోసం 20వతేదీన వ్యవసాయ ఫీడర్‌లను ఉదయం 4నుండి 9గంగటలవరకూ, సాయంత్రం 2నుండి 6గంటల వరకూ 3పిహెచ్ సప్లై ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో గొడ్డిచెర్ల అలాగే పాయకరావుపేట పరిధిలో ఉన్న వ్యవసాయదారులు సహకరించవలసిందిగా కోరుచున్నట్లు ఈసంధర్భంగా తెలియచేసారు.

## పొత్తులో పాడేరునియోజకవర్గం జనసేనకే..!

### నియోజకవర్గ జనసేనఇన్‌ఛార్జి వంపూరుగంగులయ్య విశ్వాసం



కొయ్యూరు, అక్టోబర్19, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంభధించి రాష్ట్రంలో టిడిపి,జనసేనపార్టీల మద్య పొత్తు కుదిరిన నేపధ్యంలో పాడేరు నియోజకవర్గం ఈ రెండింటిలో ఏ పార్టీకి కేటాయించబడుతుందోనన్న అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. అయితే గురువారం మండలానికి విచ్చేసిన జనసేన పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంపూరుగంగులయ్య విలేకరులతో మాట్లాడుతూ-పాడేరు తమ జనసేనకే కేటాయిం చబడు తుందని తనకు విశ్వాసముందన్నారు. గతంలో టిడిపి సిపిఐ.బిజెపిలతో పొత్తుకుదుర్చుకున్న సంధర్భా ల్లో పాడేరును మిత్రపక్షాలకే టిడిపి వదిలేసిన విషయాన్ని గంగులయ్య గుర్తుచేసారు. ఇదే సాంప్రదాయం ప్రకారం ఇప్పుడుకూడా పాడేరు జనసేనకే టిడిపి కేటాయిస్తుందని తనకు పూర్తి నమ్మక ముందన్నారు. అయితే తాము మిత్రధర్మాన్ని పాటించి టికెట్ ఎవరికి ఇచ్చినా పనిచేస్తానన్నారు. కాగా రాష్ట్రప్రజలు సిఎంగా పవన్‌కళ్యాణ్‌ను కోరుకుంటున్నారని కొసమెరుపుగా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్ర మంలో పార్టీలీగల్ అడ్వయిజర్ కిలోరాజన్న, జి.మాడుగుల పార్టీ అధ్యక్షుడు మాకాడభీమన్న, చింత పల్లినేత దేపురంరాజు, ఐటివిభాగంనేత అశోక్‌కుమార్, మండలనేతలు గూడెంలక్ష్మణ్, సాగినబుజ్జి బా బు, పీటాసుధీర్, కారంగినవీన్,చిలకానాగార్జున, నివాస్, దుచ్చరిరమేష్, పొట్టికరాంప్రసాద్, కూడా దేముడు, పుర్రారాజేష్, నత్తూరుశ్రీనుబాబు, నాగేంద్ర, జుర్రాసూర్యప్రకాష్, సిహెచ్.సిద్దూ పాల్గొన్నారు.

## క్షతగాత్రునికి గ్రామవాలంటీర్ రూ.5వేల ఆర్ధికసాయం

కొయ్యూరు, అక్టోబర్19, ప్రభాతవార్త



ఈనెల18న బుధవారం మండలంలోని అంతాడ పంచాయితీ, గరుడ గ్రామానికి చెందిన గెమ్మెలిరాంబాబు చెట్టుపైనుండి ప్రమాదవుశాత్తూ జారిపడి గాయపడ్డాడు. అయితే ఈ విషయం తెలుసుకున్న పారికెల గ్రామానికి చెందిన వాలంటీర్ అయినటువంటి, అలాగే అంతాడసర్పంచ్ సుర్లచంద్రరావు సతీమణి అయినటువంటి సుర్ల సలోమి గురువారం క్షతగాత్రుడ్ని పరామర్శించి వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలను ఆర్ధికసాయంగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుర్ల చంద్రరావు, తదితర గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గ్రామవాలంటీర్ సుర్లసలోమి మానవతాధృక్పధం తెలుసుకున్న పలువురు ఆమెను అభినందనలతో ముంచెత్తుతున్నారు.

### చంద్రబాబు అక్రమఅరెస్టుకు నిరశనగా...

## రావణాపల్లిలో టిడిపినేతల 'రచ్చబండ'

కొయ్యూరు, అక్టోబర్19, ప్రభాతవార్త



టిడిపిఅధినేత చంద్రబాబు అక్రమఅరెస్టు నిరశనగా గురువారం మండలంలోని రావనాపల్లిలో జిసిసిమాజీఛైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృత్వంలో టిడిపినేతలు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు చంద్రబాబు అక్రమఅరెస్టును గూర్చి వివరించారు. టిడిపికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే వైసిపిప్రభుత్వం అక్రమకేసులు బనాయించిందని టిడిపినేతలు చెప్పారు. బాబుతోనేనుసైతం, రచ్చబండ కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. అలాగే బాబుషూరిటి,భవిష్యత్ గ్యారంటి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపినేత అనిశెట్టిచిరంజీవి, సర్పంచ్ కాకూరులక్ష్మి, పల్లికృష్ణంనాయుడు, మంటాప్రసాద్, శివప్రసాద్, మంటావెంకటేశ్వర్లు, జనసేననేతలు తదితరులు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## తెదేపా నాయకులు కాకి పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్నసమారాధన

గాజువాక,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సాగర గిరి కనకదుర్గ దేవాలయంలో అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా తెదేపా నాయకులు, జింక్ ఆంజినేయస్వామి మాజీ ట్రస్టీ కాకిపోలిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొని మాట్లాడుతూ దసరా ఉత్సవాలు అంటే తెలుగువారికి అత్యంత ఇష్టం అని అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మికభావంతో మెలగాలని అన్నారు. తొలుత అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 61వ వార్డు తెదేపా అద్యక్షుడు మజ్జి సోమేష్ నాయకులు, భవానీలు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు



గాజువాక అక్టోబర్19,ప్రభాతవార్త

గాజువాకలో కొలువైన శ్రీ కన్య కాపరమేశ్వరి అమ్మవారికి వేద పండితులు మత్రోచ్ఛరణతో వైభవంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ధనలక్ష్మిగా అలంకరణతో భక్తులకు శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. గాజువాక ఆర్య సంఘం, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సంధర్భంగా గురువారం వేద పండితుల మంత్రోచ్ఛరణతో తెల్లవారుజా మునుంచే మూలవిరాట్ కు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, లలిత సహస్రనామ, కుంకుమ అర్చనలు, అష్టోత్రం,కలశాల అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు,భవానీలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శిం చుకొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దసరా నవరాత్రులు సంధర్భంగా ఒక్కోక్క రోజు ఒక్కోక్క అవతారంతో అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. అమ్మవారికి ప్రతీ రోజు ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు వైభవంగా నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులకావాలని కోరారు.భక్తులకు ప్రత్యే ఏర్పాట్లు చేసామని తెలిపారు. 9రోజులు పాటు ఉత్సవాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యసంఘం ప్రతినిధులు, ఉత్సవకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ

గాజువాక,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త




స్కిల్ డవలప్మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలుగు తమ్ముళ్ళ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీయంసీ 58వ వార్డు అన్నపూర్ణనగర్ నుంచి ఉప్పరకాలనీ, అజంతాకాలనీ, మీదుగా ఈ ర్యాలీ కొనసాగింది. గురువారం నిర్వహించిన ఈ నిరసన ర్యాలీలో తెదేపా నాయకులు శ్రీభరత్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబులు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు అమానుషం అని అన్నారు. మచ్చలేని చంద్రుడులా తిరిగి వస్తారని, భేషరతుగా చంద్రబాబునాయుడును వైకాపా ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. సైకో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు రాష్ట్రం నుంచి బయటకు పంపాలని అన్నారు. రానున్నది తెదేపా కాలం అని, తప్పకుండా తెదేపా విజయం సాధించి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా నాయకులు కాకి పోలిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు జోజిబాబు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగణపతిరావుకు ఘనసన్మానం



నక్కపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షావైద్య శిబిరాలలో నేత్రవిభాగంలో విశిష్టసేవలు అందించిన మోపాడ ఆప్తాలిక్ ఆఫీసర్ మజ్జిగణపతిరావుకు నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చేతులమీదుగా ఘనంగా సన్మానం జరిగింది. ఈకార్యక్రమంలో డొంకాడ మండల ఎంపిపి, వైస్ఎంపిపి, స్థానిక ఎంఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకత్వం నిర్లక్ష్యం వీడితే -విజయం తధ్యం



కుసర్లపూడి(మాకవరపాలెం) అక్టోబరు 19 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలే తెలుగుదేశంపార్టీ మరింత బలోపేతం అయ్యిందని రోలుగుంట మండలటిపిపి సీనియర్ నాయకులు గండి సింహాద్రి అన్నారు. ఈమేరకు గురువారం రోలుగుంట మండలం కుర్ల పూడిలో తన నివాసంలో విలేకరుల సమావేశంలో వైసిపిప్రభుత్వ విధానాలపై విమర్శిస్తునే తెలుగుదేశంపార్టీకి గ్రామస్థాయిలో భలమైన కార్యకర్తలకు ఉన్నప్పటికి నాయకత్వ లోపం ఉందంటూ సొంతపార్టీ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తపరిచారు. ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాలు వలనే తెలుగుదేశంపార్టీకి అనుకూలమైన వాతావరణం కనిపిస్తుందన్నారు. కార్యకర్తలను పోత్సహించి పార్టీని బలోపేతం చేసే నాయకులు టిడిపిలో కరువయ్యారని సింహాద్రి అసహనం వ్యక్తపరిచారు. నాయకులు పోటోలను పరిమితం కాకుండా గ్రామాల్లో నిజమైన కార్యకర్తలను గుర్తించి వారి వెన్నుతట్టి వారిని పోత్సహించే నాయకత్వం అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడును అరస్టు చేయడంతో కేసులు పెడతారన్న నాయకులు బయపడతారేమో కాని కార్యకర్తలు బయపటే ప్రసక్తే లేదన్నారు.అంసెబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి నాయకులు మరింత భాధ్యత తీసుకొని పనిచేస్తే విజయం తధ్యమని సింహాద్రి ధీమా వ్యక్తపరిచారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు గండి తాతాజీ గొల్లు కన్నబాబు గొల్లు అప్పలనాయుడు పాలసొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి జోగినాయుడు పెంటకోట అప్పారావు రమణ వెంకటరావు రొంగల చంటిబాబు పాల్గొన్నారు

## లలితా త్రిపుర సుందరీదేవి అవతారంలో పూజలందుకున్న దుర్గాదేవి

రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త



దేవీశరన్నవరాత్రులు సందర్భంగా లలితా త్రిపురసుందరీదేవి అవతారంలో గురువారం దుర్గాదేవి భక్తులు పూజలను చేసారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో అలితాత్రిపుర సుందరిదేవికి కట్టుపొంగలి, పరమాన్నంను నైవేద్యంగా పెట్టి పూజలు చేయడం జరిగింది. లలితా త్రిపురసుందరదేవిని శ్రీచక్ర అధిష్టాన దేవతగా ముక్కోటి దేవతల సేవలతో శ్రీచక్రమద్య అమ్మవారు ఉంటారు. అమ్మవారికి ఒకచేతిలో చెరుకుగడ, మరొక చేతిలో వరముద్రతో లలితాదేవి అవతారంలో ఉండటం జరుగుతుంది. మండలంలో అన్ని గ్రామాల్లో విజయదశమి పూజలు కొనసాగుతున్నాయి..

## జగన్నన ఆరోగ్య సురక్షలో 10 వేల మందికి వైద్యసేవలు

### యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో ఈనెల 3 తేదీ నుండి 18 తేదీ వరకూ 13 ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరా లను నిర్వహించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి యల్. యాదగిరేశ్వరరావు, తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారిలు తెలిపారు. 13 వైద్యశిబిరాలు ద్వారా 10 వేల మందికి వైద్యసేవలను అందించడం జరిగిందని యంపిడిఓ అన్నారు. 3,357 మంది ఓపి నమోదు కాగా, బిపి 1,131 మంది, సుగర్ పరీక్షలు 579 మంది, హెమోగ్లోబిన్ పరీక్షలు 1,325 మంది, రేన్‌డమ్ బ్లడ్ సుగర్ పరీక్షలు 1,371 మంది, 859 మందికి కంటి పరీక్షలను చేయడం జరిగిందన్నారు. ఇవి కాకుండా ఇసిజి, చిన్నపిల్లలు, గర్భవతులు, బాలింతలకు ప్రత్యేక పరీక్షలను కలిపి 10 వేల మందికి వైద్యసేవలను అందించారని యంపిడిఓ అన్నారు. రోగులకు నీడ నివ్వడానికి టెంట్లు, త్రాగునీరు, బోజన ఏర్పాట్లపట్ల సర్పంచులు, యంపిటిసిలు, మండలస్థాయి ప్రజాప్రతినిధులకు యంపిడిఓ కృతజ్ఞతలు తెలిపారు. మూడు పిహెచ్‌సిల వైద్యులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు వారి ప్రాంతాల్లో వైద్యశిబిరాలు వద్ద సేవలను అందించారన్నారు. ప్రతీ వైద్యశిబిరం వద్ద సిడిపిఓ యల్.దేవమణి ఆద్వర్యంలో సూపర్‌వైజర్లు అరుణలత, అమ్మిరాజు, నాగజయలక్ష్మి, అమ్మాజీలు ఏర్పాటు చేయించి పోషకాహారస్టాల్ వలన ప్రతీ ఒక్కరిలో పోషకాహార సమస్య రాకుండా తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన మరింత కలిగిందన్నారు. దోమలు నియంత్రణ, దోమతెరలు వాడటం వలన కలిగే ఉపయోగాలను మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, యంటియస్ పల్లాల సోమరాజురెడ్డిల అవగాహన సదస్సులు చాలా ఉపయోగకరమన్నారు. మూడు పిహెచ్‌సిల వైద్యులు,104 డిఇఓ శ్రీనివాస్, సిబ్బంది, యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల సొసైటీ అద్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, జిల్లా వైకాపా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సర్పంచులు, యంపిటిసిలు, అందరికీ యంపిడిఓ అభినందనలను తెలిపారు.

## నేడు రెండు పంచాయతీల్లో విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి విద్యుత్ ఫీడర్‌లో గల లోదొడ్డి, వాతంగి ప్రాంతాల్లో విద్యుత్ లైన్లపై ఉన్న చెట్టు కొమ్మలు తొలగింపు పనులు నిమిత్తం 20 తేదీ శుక్రవారం 8గంటలు నుండి మద్యాహ్నం రెండు గంటలు వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుం దని డిప్యూటీ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ సమస్య రాకుండా చేస్తున్న ఈపనులకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సబ్ఇంజనీర్ సురేష్‌కుమార్ కోరుతున్నారు.

## సచివాలయ భవన పనులు వేగవంతంగా పూర్తి చేయించాలి

### - యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి సచివాలయ భవనం, రైతు బరోసా భవనాల నిర్మాణ పనులను యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి తనిఖీ చేసారు. పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ రెడ్డి లోవకుమారిని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలతో భవనాల పనులను దగ్గర ఉండి చేయించాలన్నారు. ఎప్పటి పని అప్పుడే నమోదు చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, జుర్రా జాన్‌బాబు, బూసరి దేవుడు, పంచాయతీ కార్యదర్శి పరిశిక సూరిబాబు పాల్గొన్నారు.

## అత్యాధునిక విజువల్ డిజైన్‌తో అబ్జల్యూట్ గ్లాస్‌వేర్

విశాఖపట్నం అక్టోబర్ 19, ప్రభాతవార్త

ప్రపంచపు 10 మ్యూజిక్ ఫెస్టివల్ ఆసియా ప్రీమియర్ ఈడీఎం ఫెస్టివల్ గా ప్రసిద్ధి చెందిన సన్‌బర్న్ తో తన మూడేళ్ల అనుబంధానికి కొనసాగింపుగా దేశంలోని యువతకు సంతోషకరమైన అనుభవాలు అందించడం కోసం అబ్జల్యూట్ గ్రాస్‌వేర్ మరోసారి సంసిద్ధమైంది ఆరు మంది గ్లోబల్ ఆర్టిస్టులు ప్రపంచ ప్రసిద్ధి డిజెలతో 10కిపైగా నగరాల్లో నిర్వహించనున్న 24ప్రదర్శనలతో పాటుగా గోవాలో ఈఏడాది డిసెంబర్ 28నుంచి 31వరకు జరిగే ప్రపంచ ప్రసిద్ధి సంగీత ఉత్సవానికి సహ సమకర్పక భాగస్వామిగా అబ్జల్యూట్ గ్లాస్‌వేర్ స్ఫూర్తి నిపంనుందని పెర్నోడ్ రికార్డ్ ఇండియాలో ఇంటర్నేసనల్ బ్రాండ్స్‌కి మార్కెటింగ్ హెడ్‌గా ఉన్న పుల్కిత్‌మోడీ చెప్పారు. సమ్మిళిత నిష్పాక్షిక పర్యావరణాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో అబ్జల్యూట్ తో భాగస్వామ్యం కలిగిన ఈ సన్‌బర్న్ ఎడిషన్ లో మహిళలు విభిన్న డీజేలు వేదిక మీదకు రానున్నారన్నారు. ప్రధానంగా విభిన్న నేపథ్యాల వ్యక్తులను ఒక చోటుకి తీసుకురావడంతో పాటు సంగీతమనే విశ్వభాష ద్వారా ఐక్యతా రాగం ఆలపించడమే లక్ష్యంగా ఈకా క్రమంసాగనుందనితెలిపారు.

వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి,, అనంతగిరి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## అనకాపల్లి ఎంపీని కలిసిన రవాణా శాఖ అధికారి



అనకాపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనకాపల్లి జిల్లా రవాణా అధికారి మనోహర్ గురువారం ఉదయం అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ ని వారి క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## పోషకాలు కలిగిన బాదం ఆధారిత వంటకాలతో ఆరోగ్యం



విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగలలో నవరాత్రి ఒకటని తొమ్మిది రోజులపాటు సాగే ఈ పండుగ లో బాదం ఆధారిత వంటకా లను భాగం చేయాలని పలువురు ఆహార రంగ నిపుణులు సూచిం చారు. ఆరోగ్యకరమైన పదార్థాలను అర్థం చేసుకోవడం ముఖ్యమని బాదంపప్పులు రుచిగా ఉంటాయి అన్ని రకాల ఆహార పదార్థాలతో జతగా ఉంటాయన్నారు. బాదం యొక్క అనేక ఆరోగ్య ప్రయోజనాలు అనేక ఆయుర్వేదం యునాని సిద్ధ గ్రంధాలలో వెల్లడి చేయడ్డాయన్నారు. ప్రతిరోజు బాదంపప్పును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరడంలో బరువు టైప్ 2 మధుమేహం నిర్వహణలో సహాయపడుతుందన్నారు. బాదంలో విటమిన్ మి 2 విటమిన ఇ, మెగ్నీషియం, ఫాస్పరస్ పుష్కలంగా ఉన్నాయన్నారు. నవరాత్రి కోసం బాదం చన్నా మసాలా బాదామి సంఖాటై వంటి ఆరోగ్యకరమైన బాదం ఆధారిత వంటకాలను ప్రయత్నించాలని కోరారు.

## 24న గింజర్తిలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

**- సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి**



రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండపంచాయతీ గింజర్తి గ్రామంలో 24 తేదీ విజయదశమి సందర్భంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి తెలిపారు. సమరసత ఫౌండేషన్ వారు ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఇస్తున్నట్లు వెల్లడించారు. 24 తేదీ ఉదయం 4.30ని.లకు విగ్రహప్రతిష్ట, పూజలు, అన్నదాన కార్యక్రమం కూడా గ్రామస్థులు అందరూ కలిసి ఐక్యంగా చేస్తున్నామన్నారు. భక్తులు ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామి ఆశీస్సులను పొందాలని సర్పంచ్ శుభలక్ష్మి కోరుతున్నారు.

## ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దానబోయినని అభినందించిన అఖిలపక్ష నాయకులు

అగనంపూడి అక్టోబర్ 19, ప్రభాతవార్త

అగనంపూడి సిడబ్ల్యు సి లో ఏడి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యం లో స్థానిక అఖిల పక్ష నాయకులు ఆల్ ఇండియా అసంఘటిత సంఘటిత కాంగ్రెస్ రాష్ట్ర కమిటీకి ప్రధాన కార్యదర్శిగా దానబో యిన అప్పలనాయుడు నియమించినందుకు ఘనంగా సన్మానం చేశారు. దానబోయిన అప్పలనాయుడు మాట్లాడుతూ నాకు ఊహ తెలిసిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేశానని జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గా బ్లాక్ కాంగ్రెస్ ప్రెడెంట్గా పౌర సరఫరా సభ్యులుగా వివిధ పదవుల్లో పనిచేశానని నా సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కార్మిక విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానంకి కృతజ్ఞతలు తెలిపారు. వారి ఇచ్చినపదవులతో కార్మిక వర్గానికి సంక్షేమం సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.పదవులతో కార్మిక వర్గానికి సంక్షేమం సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఏడిసి చైర మ్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ దానబోయిన అప్పలనాయుడు కాంగ్రెస్ పార్టీకి కురుడుగట్టిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆంధ్ర రాష్ట్రానికి విశాఖపట్నం శ్రామిక వర్గానికి కేంద్రముగా ఉన్నదని సంఘటత అసంఘటిత కార్మిక వర్గానికి ఉపాధికి వారి సమస్యలు పరిష్కారానకి కృషి చేయాలని కోరారు. దువ్వాడ రైల్వే స్టేషన్ ఎస్ సిసి సభ్యులు కొలిపాక అప్పారావు, సభ అధ్యటతన జరిగిన కార్యక్రమంతలో అగనంపూడి సిడబ్ల్యు కార్యదర్శి కరణం పైడ్రాజు , ఐఎన్‌టియుసి నుంచి విందుల వరహాలు ఏఐటీయుసీ నుంచి సాయన సన్యాసిరావు సిఐటియు నుంచి బోయిన హరిబాబు, వివిధ సంఘాల నాయకులు సీతన రమణరావు, పి బ్రహ మ్మనందం తలారి సంజీవరావు కళ్ళుబంటి అప్పలనాయుడు ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు

## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 గణనీయ ఆరంభ నమోదు

విశాఖపట్నం అక్టోబర్ 19, ప్రభాతవార్త

అమెజాన్ డాట్ ఇన్ తమ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023లో అత్యధిక ఆర్డర్‌లు లావాదేవీలు కస్టమర్‌ల సందర్శనలతో అతిపెద్ద ప్రారంభోత్సవాన్ని నమోదు చేసుకుంది. ఈసందర్భంగా అమోజన్ ఇండియా కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ మార్కెటింగ్ డైరెక్టర్ కిషోర్ తోట మాట్లాడుతూ 9.5కోట్ల కస్టమర్ సందర్శనలతో ప్రేమ్ సభ్యులు ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ మొదటి 24గంటల్లో సగటు రోజువారీ కొనుగోలు కంటే 18రెట్ల ఎక్కువ షాపింగ్ చేసారన్నారు. దాదాపు 80శాతం మంది కి పైగా కస్టమర్‌లు నాన్ మెట్రోల నుంచి వచ్చారు ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ మొదటి గంటలో సెకనుకు 75ప్లస్ స్మార్ట్‌ఫోన్‌లు విక్రయించబ్డాయన్నారు. కస్టమర్‌లు స్మార్ట్ ఫోన్‌లు లా ల్యాప్‌టాప్‌లు టీవీలు, ఫ్యాషన్ బ్యూటీ గృహాలంకరణ, ఫర్నిచర్ కిరాణా వంటి వర్గాలలో 5వేలు కంటే ఎక్కువ కొత్త ఆవిష్కరణలకు యాక్సెస్ పొందారన్నారు కస్టమరలు అగ్రశేణి బ్రాండ్‌ల నుంచి విశాళమైన ఎంపికకు యాక్సెస్ ను పొందారని విశాఖ నుంచి కస్టమర్లు ప్రధానంగా వస్త్రాలు, స్మార్ట్‌ఫోన్‌లు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు వంటి అగ్ర ఉత్పత్తి వర్గాల నుంచి కొనుగోలు చేశారన్నారు. .


వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు
భీమిలి, ఆనందపురం, తగరపువలస, పద్మనాభం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9052142215


## మానవాళి హితంగా జీవశాస్త్ర పరిశోధనలు

**-గీతంలో ప్రముఖ శాస్త్రవేత్తల సూచన**



విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

వివిధ రకాల రుగ్మతలకు మూలాలను శోధించడంతో పాటు మానవాళి శ్రేయస్సును కోరేవిధంగా జీవ శాస్త్ర పరిశోధనలు చేపట్టాలని ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ రాకేష్ మిశ్ర ప్రొఫెసర్ ఎల్ ఎస్ శశిధర్ పిలుపు నిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ అధ్యాపకులను పరిశోధకులకు విద్యార్థులను ఉద్దేంచి గురువారం జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు నేషనల్ సెంటర్ ఫర్ బయలాజకల్ సైన్సెస్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ ఎల్ ఎస్ శశిధర్ మాట్లాడుతూ మానవ పరిణామ క్రమంలో జను య్పరంగా వచ్చిన మార్పులను ప్రస్తుత ప్రపంచంలో మనిషికి జంతవులకు క్రిమికీటకాలకు గల వ్యత్యాసాన్ని ఆయన వివరించారు. జీవశాస్త్ర పరిశోధకులు తమ అధ్యాయనాలను ఏ విధంగా చేపట్టాలో సూచించారు. టాటా ఇనిస్టిట్యూట్ ఫర్ జెనిటిక్స్ అండ్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ మిశ్రా మాట్లాడుతూ తమ పరిశోధన కేంద్రం ద్వారా మానవ జన్యువులలో లోపాలను సరిదిద్దడం పంటల దిగుబడి పెంచేలా పరిశోధనలు జరపడం వివిధ రకాల రోగాల నివారణకు జన్యపరమైన పరిష్కారం చూపడం చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ కృష్ణ మాట్లాడుతూ వివిధ విభాగాల మధ్య పరస్పర సహకారంతో జరిగే పరిశోధనల ద్వారా శాస్త్ర విజ్ఞానం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి వివిధ విభాగాల సీనియర్ ప్రొఫెసర్ లు తదితరులు పాల్గొన్నారు.

## నాభూమి నా దేశం నేల తల్లికి వందనం



విశాఖపట్నం అక్టోబర్ 19, ప్రభాతవార్త

శ్రీ గాయిత్రీ వెల్ఫేర్ కల చ్చరల్ యూత్ అకాడమీ రూపాకుల విశాలక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట ఆవరణలో జరిగిన ఈకార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శిష్టా లక్ష్మీనారాయణ ముందుగా వివిధ ప్రాంతాలలో తులసి కోటలలో సేకరించిన మట్టి కళశాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రసంగిస్తూ సమరయోధులు అమర జవానులు త్యాగల ఫలితమే నేటి 76వ స్వాతంత్ర వేడుకలు స్వాతంత్ర వేడుకలు జరుపుకున్నాయని ఆజాదికా అమృత్ మహోత్సవ్ జి 20 సదుస్సులు నా భూమి నా దేశం నేల తల్లికి వందనం కార్యక్రమాలన్నీయు విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శిష్టా శ్రీలక్ష్మి, ఎస్ మహేష్, రాజీవ్‌గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, క్షరాబ్ధి దుతి గేదెల శ్రీహరి, గౌరీ శంకర్ ఏ మంగ రమణ, బంగారమ్మ, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆప్కో లేపాక్షి షోరూం ప్రారంభం

జగదాంబ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘం ఆప్కో గురువారం 'ఆప్కో లేపాక్షి' షోరూమ్ విఎంఆర్‌డిఎ షాపింగ్ కాంప్లెక్స్ విశాఖపట్నంలో ప్రత్యేకంగా ప్రారంభించారు. ఈ సంస్థ ముఖ్యోద్దేశ్యం చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను మార్కెటింగ్ చేయడం, ఆప్కోకు 94పైన షోరూములు ఉన్నాయి. ఎపిలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఉన్నాయి. చెన్నై , హైదరాబాద్, బెంగుళూర్, మైసూర్, కలకత్తా, ఢిల్లీ మొదలైన చోట్లఉన్నాయి. ముఖ్యమంత్రివర్యులు సొంత మగ్గం కలిగిన చేనేత కార్మికుడిని సంవత్సరానికి 24 వేల రూపాయలు చొప్పున ప్రతి సంవత్సరం సుమారుగా 200 కోట్లు నేతన్న నేస్తం పథకం ద్వారా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా కొండపల్లి బొమ్మలు, బొబ్బిలి వీణ, ఏటూకొప్పాక,శ్రీకాళహస్తి చిత్తూరు జిల్లా వస్తువులు, బొమ్మలు తదితర వస్తువులు ప్రదర్శించారు. ఈ మొత్తాన్ని చేనేత కార్మికులు వారికి కావాల్సిన పరికరాలు ఇతర ఆధునిక పనిముట్లు కొనుక్కుని కొత్త డిజైన్లు తయారుచేసి మార్కెటింగ్ పెంచుకుని, తద్వారా ఆర్థిక పరిపుష్టికలగాలని ఇంత పెద్దమొత్తంలో ఆర్థిక సహాయం చేస్తుందని అతిధులు తెలిపారు. కార్యక్రమంలో ఆప్కో లేపాక్షి అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ వైభవసత్ గోష్టి మహిళా బృందంచే శ్రీ విష్ణుసహస్రం, లలితా సహస్రం

**-దేవాదాయ ధర్మాదాయ శాఖ**



విశాఖపట్నం అక్టోబర్ 18, ప్రభాతవార్త

శ్రీకరకచెట్టు పోలమాంబ అమ మ్మవారి దేవస్థానంలో మంగళధ్వని మంత్రాలతో అత్యంత వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు, ధర్మప్రచార వారోత్సవాలు సాంప్రదాయరీతిలో ఘనంగా జరుగుతున్నాయి. సన్నిధిలో వేంచేసి ఉన్న పోలమాంబ కుంచుమాంబ, నిలమాంబ అమ్మవార్లకు ఉత్సవమూర్తికి ఉపాలయాల్లో ఉన్న అమ్మవార్లకు శ్రీ దుర్గాదేవికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు జరిపి చండీహోమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా గురువారం జి శేషాచారయ స్వామివారి మంగళా శాసనములతో శ్రీ వైభవ సత్ గోష్టి మహిళా బృందంచే శ్రీ విష్ణు సహస్రం, శ్రీ లలితా సహస్రం , హనుమాన్ చాలీసా గోవింద నామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఆలయ ఈవో కే గాయిత్రి ఆలయ చైర్మన్ శంకర్‌రెడ్డి ఆలయ అర్చకులు సిబ్బంది నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి



జగదాంబ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో దసరా మహోత్సవాలు, ధర్మప్రచార వారోత్సవాలను పురస్కరించుకుని జరుగుతున్న భక్తికార్యక్రమాల్లో భాగంగా గురవారం సాయంత్రం 6 గంటల నుండి 8.30 గంటలవరకు శ్రీగాయత్రి సంగీత కళాసమితి వారిచే భక్తి రంజని కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మవారిని స్తుతిస్తూ పలు భక్తిగీతాలు కొండూరి గాయత్రి ఆలపించారు. 'కొలువై యున్నది జగదాంబ, శ్రీకనకదుర్గ శ్రీతపారిజాత, 'ఏమని పొగడుదమే', 'అలిమేు మంగ, 'చక్కని తల్లికిచాంగుభళా', 'వచ్చెను అలమేలుమంగ,సేవింతు మీవేళ కన్యాకుమారి,' 'దండాలందుకో దుర్గమ్మ, తదితర పలు భక్తిగీతాలు, న్నమయ్య కీర్తనలు, జానపద గీతాలతోకార్యక్రమం రమ్యంగా గింది. సహకార గానం, టి.జగదీష్, అందించగా వాద్యసహకారం కీబోర్డుపై ఎఎస్ జాన్, తబలపై నర్సింగరావు సహకరించారు. దేవస్థానం ఇఒ. కె.గాయత్రి కళాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాంతి,సైమణి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్,హరిత తదితరులు పాల్గొన్నారు.

## మంచి తయారీ పద్ధతుల సాధనలో తొలిదశ ప్రామాణిక పదార్థాల వినియోగం

జగదాంబ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

కొన్ని భారతీయ ఫార్మా కంపెనీలు అవలంబించే తక్కువస్థాయి ప్రమాణా తయారీ పద్దతులు ఆయా బ్రాండ్లపై ప్రభావం చూపడమే కాకుండా భారీ స్థాయిలో భారతీయ ఫార్మా పరిశ్రమ ఇమేజ్, ఖ్యాతిపై నీలినీడను ఏర్పరుస్తున్నాయని వరుస వార్తా కథనాలు తెరపైకి తెచ్చాయి. ఫలితంగా, ప్రభుత్వం ఫార్మాకంపెనీలను ముఖ్యంగా ఎంఎస్ఎంఇలను రాబోయే 6 నుండి 12 నెలలలోపు గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ లేదా జిఎంపి సర్టిఫికేట్ పొందాలని ఆదేశించింది. మొత్తం 10,500 తయారీ సంస్థలలో రెండువేలు మాత్రమే జిఎంపి సర్టిఫికేట్ కలిగ ఉన్నాయనే వాస్తవం ప్రభుత్వం పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్న సమస్య తీవ్రతను నొక్కి చెబుతుంది. ఫార్మా ఉత్పత్తులలోతయారీ పద్దతులు, ప్రమాణాలను మెరుగుపరచడంపై దృష్టిసారించి జిఎంపి సర్టిఫికేట్ పొందడం కోసంఈ డ్రైవ్ జరుగుతున్నపుపడు, ఎపిఐలు, ఫైనల్ ఫార్ములేషన్స్, ఫార్మా ఉత్పత్తుల తయారీలో భారతీయ ఔషధ తయారీదారులచే ఐపిఎ, అసిటోన్, ఒడిసి తదితర ఆర్యాకోపాయియా మోనోగ్రాఫ్డ్ సాల్వెంట్స్/ఎక్సిపియెంట్‌ల వినియోగంపై ప్రభుత్వం మరింత చురుకైన వైఖరిని తీసుకోవాలి.

## గెలాక్సీ ఎఒ 5ని ఆవిష్కరించిన సాంసంగ్

జగదాంబ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

భారతదేశంపు అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ సాంసంగ్ గెలాక్సీ ఎవో 5 ఎస్ ఆవిష్కరణ గురించినేడు ప్రకటించింది. శామ్‌సంగ్ యొక్క ప్రసిద్ధిచెందిన గెలాక్సీ ఎ సిరీస్ ఈ సరికొత్త చేరిక ప్రభావితం చేస్తుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. 6.7 ఫుల్ హెచ్‌డి ప్లస్ డిస్‌ప్లే, 50 ఎంవి మెయిన్ కెమెరాతో గొప్ప ఫోటోగ్రఫీ సామర్థ్యాలు ,లీనమయ్యే వ్యూయింగ్ అనుభవంతో వినియాఎగదారులకు కేటాయించాలని లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. గెలాక్సీ ఏ సిరీస్‌తో, ర్థవంతమైన టెక్నాలజీ మరింత అందు బాటులో ఉండేలా చేయడమే మా మిషన్ ఉద్దేశం అన్నారు. గెలాక్సీ ఎ సిరీస్‌తో, అర్థవం తమైన టెక్నాలజీ మరింత అందుబా టులోఉండేలా చేయడమే మా మిషన్ ఉద్దేశం అన్నారు. కొత్త గెలా క్సీ ఎ05లు స్టైల్ పనితీరుకు సరైన మిశ్రమం. సాంసగ్ ఆవిష్కర ణలను అన్వేసిం చడానికి జెన్ ఎంజెడ్ వినియో గదారులకు వీలు కల్పిస్తుంది. అని సాంసంగ్ ఇండి యా బిజినెస్ విభా గ జనరలల్ మేనేజర్ అక్షయ్ ఎస్. రావు అన్నారు.

## అమేజాన్ 'పే రుపే'తో వినియోగదారులకు కొనుగోలు సౌకర్యం

జగదాంబ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

పండగ సంబరాలు పూర్తిగా ఊపందుకోవడంతో అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023 గణనీయమైన ఆరంభం చేయడంతో, ఆన్‌లైన్ షాపింగ్ కస్టమర్స్‌కు సౌకర్యవంతంగా చవకగా చేయడానికి అమేజాన్‌పే 'రుపే క్రెడిట్‌కార్డ్స్‌పై ఈఎంఐని పరిచయం చేసిందని అమేజాన్‌పే ఇండియా క్రెడిట్ లెండింగ్ డైరెక్టర్ మయాంక్ జైన్ తెలిపారు. రేపే క్రెడిట్ కార్డ్స్‌పై ఇఎంఐ ఎనిమిది ప్రముఖంగా జారీచేసే బ్యాంక్‌లు పై వర్తిసు ందన్నారు. రుపే క్రెడిట్‌కార్డ్స్‌పై ఈఎంఐతో కస్టమర్స్ పండుగ సమయంలో షాపింగ్‌ను మరింత చవకగా సరళంగా చేయవచ్చునన్నారు. అమేజాన్‌గ్రేట్ ఇండియన్‌ఫెస్టివల్ యొక్క మొదటి 48 గంటల సమయంలో, ఇఎంఐలు ఇన్‌స్టాల్మెంట్‌పై నాలుగు షాపింగ్ ఆర్డర్స్‌లో 1తో, నోకాస్ట్ ఇఎంఐలు పై 4 ఈఎంఐ ఆర్డర్స్‌లో 3తో అత్యంత ప్రాధాన్యతనిచ్చే చెల్లింపు విధానంగా అభివృద్ధి చెందాయన్నారు.




## ఆధారాలు లేని కేసులో బాబును ఇరికించే ప్రయత్నం: మాజీ మంత్రి మణికుమారి



పాడేరు,అక్టోబర్19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం బంధన్ పొలం గ్రామంలో గురువారం మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మణికుమారి మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపులో భాగంగా చంద్రబాబు నాయుడ్ని అరెస్టు చేయించారని ఆమె అన్నారు. నిరంతరం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పని చేసే నాయకుడ్ని అరెస్టు చేసి రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తును అంధకారంలో నెట్టేసిన వైస్సార్సీపీ ప్రభుత్వం అన్నారు గిరిజన ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేసిన గిరిజన ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. అటువంటి నాయకుడ్ని అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాజీ జడ్పీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, మాజీ ఎంపీటీసీ దుంబిరి కొండమ్మ, మాజీ ఎంపీటీసీ మాడెల బంగారమ్మ టీడీపీ నాయకులు మాడెలా రామారావు, మాడెలా రాంబాబు పాల్గొన్నారు.

వంచుల పంచాయితీలో జగనన్న ఆరోగ్య సురక్ష

## సంక్షేమం తరహాలోనే వైద్య సేవలు : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

### అత్యధికంగా వంచులలో జగనన్న ఆరోగ్య సురక్షలో 1000 టోకెన్ల రిజిస్ట్రేషన్



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఇంటింటికి సంక్షేమ పథకాలను ఏ విధంగా అందిస్తున్నామో, వైద్యాన్ని కూడా పల్లె పల్లెకు తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీధి మండలం వంచుల సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడకు హాజరైన ప్రజలతో అందుతున్న సేవలు గురించి మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పల్లె పల్లెకు వైద్యుల వచ్చి సేవలందిస్తున్నారన్నారు. ఇంతకుముందు ఈ తరహా కార్యక్రమం మనమెప్పుడూ చూడలేదన్నారు. గడపగడపకు జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ఏ స్థాయిలో అందిస్తున్నారో అదే స్థాయిలో వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. అనారోగ్య సమస్యలు ఉన్న సరే హాస్పటల్‌కి వెళ్లి వైద్యం చేయించుకోలేని వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందని అటువంటి వారందరికీ కూడా జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జగనన్న ఆరోగ్య వైద్య శిబిరంలో ఏడు రకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తారని మెరుగైన వైద్య చికిత్స కోసం హాస్పిటల్స్‌కి రిఫర్ చేసి అక్కడ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించడం చికిత్స పొందుతున్న సమయంలో వైయస్సార్ ఆరోగ్య ఆసరా కింద ఆర్థిక సహకారం కూడా ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఎక్కడా లేని విధంగా అత్యధికంగా ఈరోజు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 1000కి పైగా టోకెన్లు రిజిస్ట్రేషన్ జరిగిందని భాగ్యలక్ష్మి చెప్పారు. వైద్య శిబిరానికి వచ్చే వారికి ఉచిత భోజన సౌకర్యం కూడా ఐటిడిఏ ఏర్పాటు చేస్తుందన్నారు. ఈరోజు వైద్య శిబిరంలో ఆప్తిమాలజిస్టు, గైనకాలజిస్ట్ మరో ఇద్దరు వైద్య నిపుణులు హాజరయ్యారని వీరి సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడంలో జాగ్రత్తలు పాటించాలని అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం మిగతా పోషకాహారలను క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. పౌష్టికాహారం తీసుకున్నప్పుడే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా వ్యాధులు మన దరికి చేరవని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు దూరంగా ఉన్నవారికి వారం వారం వచ్చి తీసుకునే పరిస్థితి లేని వారికి నెలకు ఒకేసారి సరుకులు ఇచ్చే ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేసిందని అన్నారు. బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా తమ ప్రాంతానికి వచ్చి వైద్య సేవలు అందించేందుకు సుముఖత చూపిన వైద్యులందరికీ కూడా గిరిజన అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ, వనపలా రాజేష్, స్థానిక ఎంపిటిసి జోరంగి సరస్వతి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి, అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గెమ్మిలి జోగిరాజు,మండల కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, మండల పార్టీ కార్యదర్శి జోరంగి ప్రసాద్, నాయకులు వంతల అరుణకుమార్, గణపతి, సర్పంచ్ వంశీకృష్ణ, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, నాయకులు మూర్తి, కృష్ణ, సచివాలయ కన్వీనర్ రీమల బుజ్జి, నాయకులు, కార్యకర్తలు డాక్టర్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డి.చింతలవీధిలో జ్వరాలతో విలవిలలాడుతున్న గిరిజనులు



హుకుంపేట, అక్టోబర్ 19,ప్రభాతవార్త

మండల కేంద్రానికి కూతవేటు దూరంలో గల డి.చింతల వీధి గ్రామంలో జ్వరాలతో గిరిజనులు విలవిలలాడుతున్నారు. గత వారం రోజులుగా తీవ్ర తలనొప్పి, జ్వరం, జలుబుతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. గ్రామానికి చెందిన గుంట కామేశ్వరరావు(43) కొర్ర ధనుంజయ్ (50) గుంట భరత్ (8) పాంగి నాగేంద్ర(30) గుంట అర్జున్(50) పాడి కాంతమ్మ (35)పాడి గణేష్ (45) పాంగి కామేష్(40) పాంగి వరహాలమ్మ (35) పాంగి భాను(5) గుంట కర్రమ్మ (50) కుర్ర విశ్వనాథం (100)పా పాంగిమచ్చలమ్మ, బురిడీ సూరిబాబు, బురిడీ విశ్వనాథం, బురిడీ పార్వతి, బురిడీ దిలీప్, పాంగి, ఆకాంక్ష, బురిడీ హిందు, జి రామ్మూర్తి, జి సీతమ్మ, టి ఆదిత్య, జి శివ శంకర్, జి చిట్టిబాబు, జి కృష్ణమ్మ, జి హారిక, జి హర్ష వర్ధన్, జి జ్వాల, వి రాజమ్మ, పి ప్రవీణ్, పి శైలు. తీవ్ర జ్వరాలతో బాధపడుతున్నారు. ప్రతి ఇంటికి చిన్నపిల్లల దగ్గర నుండి ముసలి వరకు జ్వరాలతో బాధపడుతూ తమకు దగ్గరలో ఉన్న ప్రైవేటు మందుల షాపు నుండి మందులు వాడిన తగ్గుముఖం పట్టడం లేదు, కావున గ్రామానికి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేసి జ్వరాలు అదుపులో తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.


## పేద ప్రజల ఆర్థిక తోడ్పాటుకు కృషి చేయాలి



ములగాడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసి కాలనీలో ప్రియతమ నేత ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు సచివాలయం కన్వీనర్లు ఆర్పీలతో నిర్వహించిన సమావేశంలో వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తుందని, మునుపెన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు ఆర్థిక తోడ్పాటును అందిస్తూ వారి జీవితాలలో వెలుగులు నింపుతున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు అర్హులైన వారందరికీ చేరేలా మీరందరూ చూడాలని సూచిస్తూ ఇంకా అర్హులెవరైన ఉంటే వారిని గుర్తించి పథకాలకు దరఖాస్తులు చేయించాలని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికలలో మరలా జగనన్నే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అలాగే విశాఖ పశ్చిమ నియోజకవర్గానికి వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనందకుమార్‌ను ఎమ్మెల్యేగా చేసే బాధ్యతను మనందరం తీసుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించి మన జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షులు వరపల మహేష్, కన్వీనర్లు దండి శ్యామ్, గుండపు అశోక్, పెంట్ల బాలకృష్ణ శరగడం గంగరాజు, ఆర్‌పి ఈశ్వరి, ఉమా, గృహ సారథులు పాల్గొన్నారు.


## ప్రజా పనులను త్వరితగతిన చేపట్టాలని కమీషనర్‌కు వినతి



ములగాడ,అక్టోబర్ 19,ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 40వ వార్డులో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తీ చేయాలని అలాగే టెండర్లు వేసి ఖరారైన పనులను వెంటనే ప్రారంభింపజేయాలని, క్రొత్త వర్క్‌లను టెండర్లకు పంపించాలని ముఖ్యంగా ఎకేసీ కాలనీలో గల వాంబే గృహాల మరమ్మత్తు పనులను చేపట్టిన కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపి వేసారని అయా నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభింపజేయాలని గురువారం వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జీవీఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మకు వినతిపత్రం అందజేసారు. ఆ వినతిపత్రంపై కమీషనర్ సానుకూలంగా స్పందించారని త్వరలోనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని జీఎన్నార్ తెలిపారు.


## ఘనంగా అన్నసమారాధన



గాజువాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త

జీవీఎంసీ 67 వార్డులో హైస్కూల్ రోడ్‌లో శ్రీ విజయ దుర్గ నవరాత్రి మహోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్న సమరాధనా కార్యక్రమం జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి ఇన్‌చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి పాల్గొని అన్న సమరాధనా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజన వెంకట్రావు, గౌస్, పల్లా పెంటారావు, అచ్చం నాయుడు, రామలక్ష్మి, అన్నపూర్ణ, విజయ దుర్గ కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు మహిళల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ



గాజువాక, అక్టోబర్ 19,ప్రభాతవార్త

వ్యవస్థలు అడ్డుపెట్టుకొని జగన్మోహన్ రెడ్డి నీచమైన రాజకీయాలు చేస్తూ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు పెట్టి 40 రోజులుగా అన్యాయంగా జైల్లో పెట్టి వేధిస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి చర్యలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరుతూ గాజువాక నియోజకవర్గం జంక్షన్ ను కరపత్రాలు పంపిణీ చేసి స్కిల్ డెవలప్మెంట్ కేసులో ప్రభుత్వ కుట్రలను ప్రజలకు తెలియజేశారు. గాజువాక తెలుగు మహిళా అధ్యక్షురాలు సిగటాపు సుజాత ఆధ్వర్యంలో తెలుగు మహిళలు సమ్మిడి ఉమా,కనితి సన్యాసమ్మ, స్వర్ణపుడి రాంబాయి,సరోజిని, పోలవరపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపులకు ఓబీసీ సర్టిఫికెట్ ఇవ్వాలి

### తహశీల్దారు తోట శ్రీవల్లికి బీజేపి కన్వీనర్ నరసింగరావు వినతి



గాజువాక,అక్టోబర్ 19,ప్రభాతవార్త

గాజువాక మండల తహశీల్దారు తోట శ్రీవల్లిని తహశీల్దారు కార్యాలయంలో కలసి తూర్పు కాపులకు ఎటువంటి మైగ్రేషన్ సర్టిఫికేట్ లేకుండా ఓబీసీ,బీసీ–డి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరుతూ బీజేపి కన్వీనర్, శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఎంపి జీవీఎల్ నరసింహారావు చొరవతో జిల్లా కలెక్టర్ మల్లికార్జున తూర్పు కాపులకు ఎటువంటి మైగ్రేషన్ సర్టిఫికేట్ అడగకుండా ప్రతి తూర్పు కాపుకి ఓబీసీ, బీసీ–డి కుల ధృవపత్రాలు మంజూరు చేయాలని సర్క్యులర్ జారీ చేసారన్న విషయం తహశీల్దారు తోట శ్రీవల్లి దృష్టికి తీసుకొని వెల్లానని అన్నారు. గాజువాకలో ఉంటున్న ప్రతి తూర్పు కాపుకి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఓబీసీ, బీసీడి సర్టిఫికెట్లు మంజూరు చేసి న్యాయం చేయాలని అన్నారు.

## విండ్ బాల్ క్రికెట్ పోటీలను ప్రారంభం



గాజువాక, అక్టోబర్ 19,ప్రభాతవార్త

గంగవరం బడివారి వీధి మైదానంలో బీఎస్.ఎన్.ఎల్ యూత్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి విండ్ బాల్ క్రికెట్ పోటీలు నాలుగు రోజులు జరగనున్నాయి. ముఖ్య అతిధిగా పాల్గొన్న బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రుల వేడుకల్లో భాగంగా గురువారం నుండి శుక్రవారం వరకు పోటీలు జరుగుతాయని అన్నారు. మొదటి స్థానంలో గెలుపొందిన వారికి రూ.6వేలు, రెండవ స్థానం వారికి రూ.4 వేలు మూడు నాలుగు స్థానాల్లో గెలుపొందిన వారికి మూజు, 2 వేల నగదు బహుమతులు ట్రోఫీలను అందజేస్తామని అన్నారు. వచ్చే ఒలెంపిక్ లో క్రికెట్ కూడ ఉంటుందని అన్నారు. తొలిత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం కాసేపు క్రికెట్ ఆడారుతీ కార్యక్రమంలో నాయకులు పేర్ల అప్పారావు, నిర్వాహకులు బడి.తాతారావు, పేర్ల ధనరాజు నూకరాజు, తరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాది సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా డి.నరేష్



పీఎం పాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

అంతర్గత బదిలీల్లో భాగంగా కొమ్మాది ఏఈఈగా విధులు నిర్వహిస్తున్న సురేష్ కుమార్ ఏడిగా పదోన్నతి పొందారు. ఆయనను సోంపేటకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో గోపాలపట్నం ఎల్‌టి మీటర్స్ ఏఈఈగా విధులు నిర్వహిస్తున్న డి నరేష్‌ను కొమ్మాది అసిస్టెంట్ ఇంజనీర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది పలువురు పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈఏఈ డి.నరేష్ మాట్లాడుతూ కొమ్మాది సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు సకాలంలో విద్యుత్ సేవలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## స్వర్ణ రజితాలంకృత దుర్గాదేవిగా చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు



పీఎం పాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఐదవ రోజు అంగ రంగ వైభవంగా జరిగాయి, ముందుగా అమ్మవారి విరాట్‌కు పంచామృత సుగంధ ద్రవ్యాలు, జలాభిషేకములు జరిపించి అనంతరం ఈరోజ స్వర్ణ రజితాలంకృత దుర్గాదేవిగా అలంకరించి అనంతరం సహస్ర కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. సూర్య నమస్కారాలు, ప్రత్యక పూజా కార్యక్రమాలు పసుపు కొమ్ములు పూజ భక్తులు అందరితో చేయించడం జరిగింది. అనంతరం ఖడ్గ మాలా హెూమం, నీరాజన మంత్రపుష్పం, మొదలగు కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, బృందం నిర్వహించడం జరిగింది. ఎండాడ వాస్తవ్యులు, పూర్వ జ్యోతి థియేటర్ పొప్రైటర్ కొల్లి కృష్ణచంద్ర, గౌతమి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం తో ఆలయంలో ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, కమిటీ ప్రతినిధులు పిళ్లా సూరిబాబు, ఎస్.ఎన్.మూర్తి, పి.వి.జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిళ్లా శ్రీనివాసరావు, పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పోతిన శివ, గూడేల రాజు, పిళ్లా సన్యాసిరావు, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా రమణ, పిళ్లా రాజు, మరుపిల్లి ఆనంద్, బంక వాసు, పిళ్లా శ్రీను చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు, బి. సత్యన్నారాయణ, జగుపిల్లి నాని, పిళ్లా సత్యన్నారాయణ సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, ఆలయ ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, జగుపిల్లి అప్పారావు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, గూడేల కామేశ్వరరావు, ఎం.వెంకటరావు, గరె రామారావు, పిళ్లా లక్ష్మణ పాత్రుడు, మరుపిల్లి బుల్లిబాబు, ఎస్.రమేష్, సతీష్, పిళ్లా సూరి పాత్రుడు, ఎస్.శ్రీను, పిళ్లా శ్రీను, కనకరావు, పి.రాంబాబు, అమ్మవారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## మాధవధారలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



పీఎం పాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

యుపిహెచ్‌సి అంబేద్కర్ కోలనీ పరిధిలో గల మాధవ ధార–02 సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు సందర్శించి పలు సూచనలు చేశారు. పేషెంట్‌లతో సంభాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన సొంట్యం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో గల రామవరం, రేవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గల బి.ఆర్.తాళ్లవలస, పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 23 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం 2 కేంద్రములలో ఓపీ సాయంత్రం 6 గంటల వరకు 997 మంది, పట్టణ ప్రాంతంలో 5265 మందికి మొత్తం 6262 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపీలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్‌ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవోపేతంగా పల్లకీ సేవ శోభాయాత్ర

### అమ్మవారి నామస్మరణలతో ఘటాల ఊరేగింపు -ఘనంగా విజయదుర్గా దేవి సారె ఊరేగింపు -శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు దర్శనం



పీఎం పాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

విశాఖలోని మధురవాడ సందడిగా మారింది. మధురవాడ, టైలర్స్ కోలనీలో శ్రీ విజయదుర్గా దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా గురువారం సాయంత్రం వైభవోపేతంగా పల్లకీ సేవ శోభాయాత్ర,ఘటాల ఊరేగింపులు కనుల పండువగా సాగాయి. ఆ ఘట్టాలను కనులారా వీక్షించిన భక్తులు తన్మయత్వం పొందారు. తల్లి.. చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.అమ్మా బైలెల్లినాద .. తల్లి బైలెల్లినాదో.. అంటూ పాటల సందడి.. డప్పుల దరువు, కోలాటాల నృత్యాల మధ్య అమ్మవారి పల్లకీ సేవ శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారు పల్లకీపై శ్రీ లలితా త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి వేద పండితుల మంత్రోశ్చరణలు, మంగళ వాయిధ్యాల మధ్య పురవీధుల్లో పల్లకీ సేవ, కలశ యాత్ర, సారె ఊరేగింపును నిర్వహించారు. అంగరంగ వైభవంగా బయలుదేరిన అమ్మవారి పల్లకీ సేవ చేయడానికి భక్తులు పోటీ పడ్డారు. మహిళలు అడుగడుగునా మంగళహారతులతో ఘన స్వాగతం పలికి కలశాలు ఎత్తుకొని పల్లకీ ఉత్సవం వెనుక అమ్మవారి నామస్మరణతో నడిచారు. కార్యక్రమానికి ముందుగా ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు లక్ష్మి దంపతులు దీపారాధన గావించి పల్లకీ సేవను ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మకర్తలు మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని మహెూత్సవాలు నిర్వహిస్తున్నట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, తెంటు మాధవి, బంగారు అశోకు కుమార్, బంగారు ఝాన్సీ, వట్టికుల నాగమ్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## 20న విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సీపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

నర్సీపట్నం పాయకరావుపేట 132 కెవి సబ్ స్టేషన్, పెద్దాపురం 132 కెవి లైన్లో మరమ్మత్తులు, అదే విధంగా 132కెవి కొరుప్రోలు నుండి నర్సీపట్నం బలిఘట్టం 132 కెవి లైన్లో మరమ్మత్తుల కారణంగా ఈ నెల 20న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని నర్సీపట్నం విద్యుత్శాఖ డివిజనల్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి పెదబొడ్డేపల్లి, గబ్బాడ, బలిఘట్టం, మాకవరపాలెం, రోలుగుంట, కోటవురట్ల, నాతవరం, పాములవాక, కన్నూరుపాలెం, గొలుగొండ, ఏటి గైరంపేట, కేడిపేట సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 9 గం.ల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతులకు అందిస్తున్న తొమ్మిది గంటల 3 ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ 21వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత డబ్బు, ఆస్తులు ఉన్నా సరియైన ఆరోగ్యం లేకపోతే వృధా అని, అందరికీ మంచి ఆరోగ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశ పెట్టారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతీ గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి. మందులు ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కర్రి వినేలా చైతన్య, రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, నర్సీపట్నం సచివాలయాలు కన్వీనర్ తమరాన శ్రీను, వైసీపీ టౌన్ అధ్యక్షులు ఏకా శివ తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధన కోసం ఆర్టీసి ఉద్యోగులు ఆందోళన



నర్సీపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

నర్సీపట్నం ఆర్టీసీ డిపో వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయం లో డిమాండ్ల సాధన కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ జాయింట్ సెక్రటరీ జి.శంకర్రావు మాట్లాడుతూ ఉద్యోగులకు స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, కేంద్ర కార్యాలయ ఉత్తర్వులను బట్టి సస్పెండ్ అయిన ఉద్యోగులకు అదే డిపోలో ఉద్యోగాలు ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే అసోసియేష్ సభ్యులపై చూపుతున్న వివక్షతను రూపుమాపాలన్నారు. అన్ని కేటగిరిలో ఖాళీగా ఉన్న ప్రమోషన్లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో డిపో జోనల్ సభ్యులు రమణ, జయ, డిపో అధ్యక్షులు శంకరరావు, సెక్రటరీ నారాయణ, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు కట్టారో బహిరంగంగా చెప్పండి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర సవాల్



నర్సీపట్నం (నాతవరం), అక్టోబర్ 19, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలో వైసిపి అధికారం చేపట్టిన ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో ఎన్ని ఇళ్లు కట్టారో బహిరంగంగా సమాధానం చెప్పాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సవాల్ విసిరారు. గురువారం ఆయన నాతవరంలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనలో నియోజకవర్గంలో పేద వారి సొంత కల సాకారం అయ్యే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే కడుతున్న జగనన్న ఇళ్లకు బిల్లులు చెల్లించని పరిస్థితి ఉందన్నారు. నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో అర్హత గల వారికి జగనన్న కాలనీ ఇళ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. నాతవరం మండలం ఎస్సిపట్నం 1, కె ఆర్ సి. పురం 1, 1.మన్య పురట్ల 1, చెర్లోపాలెం 2, ఎంబి.పట్నం 4, గన్నవరం మెట్ట, జంపేట 1, గునుపూడి 2, శగవరం 1 మొత్తం 14 లేఅవుట్లను రద్దు చేశారన్నారు. అసలు ఎందుకు లేఅవుట్లను ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు. మండలం మొత్తం 1680 ఇళ్లకు కనీసం 200 ఇళ్లు కూడా పూర్తి చేయించలేకపోయారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలోని మొత్తం ఇదే పరిస్థితి ఉందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చి ఎమ్మెల్యే అయిన గణేష్ నర్సీపట్నం నియోజకవర్గంలో పేదలకు ఎన్ని ఇళ్లు కట్టారో ప్రజలకు బహిరంగంగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. నాతవరం తాండవ రోడ్డుకు కనీసం మరమ్మత్తులు చేయలేని దుస్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని ఘటుగా విమర్శించారు. నాలుగేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేసింది అభివృద్ధి ఏమి లేదన్నారు. విమర్శలకు ప్రాధాన్యత ఇస్తున్నారే కానీ అభివృద్ధిపై కనీస బాధ్యత లేదని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో ఇంత వరకు ఏమి అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతురాజు, ఎస్సీ సెల్ నాయకులు చినరాజు, బద్రి, సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, జన్నాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



నక్కపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

నక్కపల్లి టోల్ ప్లాజా వద్ద గురువారం కారు ఢీ కొట్టిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని చిన్న దొడ్డిగల్లు కు చెందిన బొల్లం అప్పలరాజు (26) మినీ వ్యాన్ డ్రైవర్ తన వ్యాన్‌కు కాగిత టోల్ ప్లాజా వద్ద టైర్లకు గాలి చెక్ చేసుకుని తన వాహనాన్ని యూటర్న్ తీస్తుండగా అదే రహదారిలో వస్తున్న కారు ఢీకొట్టడంతో కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అప్పలకొండ స్థానిక 50 పడకల ఆసుపత్రికి తరలించగా పరిస్థితి శృతిమించడంతో అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడి చికిత్స పొందు మృతి చెందినట్లు నక్కపల్లి పోలీసులు తెలిపారు. ఎస్సై శిరీష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన వాసవి మాత



మాడుగుల, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మాడుగుల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారు మహాలక్ష్మి అమ్మవారుగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు లక్షల రూపాయలతో అమ్మవారిని గర్భగుడిని అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాదల స్వీకరించారు. శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారని విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## తారకరామ రిజర్వాయర్లో చేప పిల్లలు విడుదల



మాడుగుల, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా శ్రీ మోదమాంబ అజయ్ గిరిజన మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో తాటిపర్తిలో గల నందమూరి తారక రామారావు జలాశయంలో గురువారం 80 మిల్లీమీటర్ల సైజ్ గల బొజ్జె, ఎర్రమైలా, మోసు రకాలు 36,000 చేప పిల్లలను ఎంపీపీవీ రామధర్మజ, వైస్ ఎంపీపీ టి రాజారామ్ చేతుల మీదుగా విడుదల చేశారు. స్థానిక ప్రతినిధులు గ్రామ సర్పంచ్ అల్లంగి సంజీవరావు, సహకార సంఘ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్, మాజీ అధ్యక్షుడు పి అప్పలనాయుడు, పంచాయతీ సెక్రెటరీ మత్స్యశాఖ అధికారి నాగమణి, విఎఫ్ఏ హేమలత, సొసైటీ ప్రెసిడెంట్ పాగి బాలరాజు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష సద్వినియోగపరుచుకోండి



మాడుగుల, అక్టోబర్ 19, ప్రభాతవార్త

అందరికీ సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చరాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఎంపీపీవీ రామధర్మజ విజ్ఞప్తి చేశారు. గురువారం మాడుగుల రెండో సచివాలయం పరిధిలో ఆర్సియం పాఠశాలలో జరిగిన సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఉచిత సేవలను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ కే సంతోష్ కుమార్, కే రేవతి, కే లీల ప్రసాద్, డాక్టర్ ఎల్ వి వీఎస్ ప్రసాద్ పాత్రుడు, డి నాగ దివ్య తదితరులు వచ్చిన రోగులను తనిఖీ చేసి అవసరమైన మందులు అందజేశారు. అలాగే అవసరమైన వారికి బీపీ షుగర్ పరీక్షలతో పాటు నేత పరీక్షలు ఈసీజీలు నిర్వహించారు. అలాగే డీఈవో మురళీధర్, ఎండిఓ మీనా కుమారి ఈ కార్యక్రమాలను ప్రత్యేక పర్యవేక్షణ జరిపారు. వైద్య సిబ్బంది కేజిపురం పిహెచ్సి సిహెచ్ఓ పుష్పమ్మ, ఎంపీహెచ్ఎస్ వెంకటరావు, ఎంపీహెచ్ఏలు శంకర్, శ్రీను, నీలాంబరం ఆరోగ్య ఆశ కార్యకర్తలు తదితరులు కూడా రోగులు అందించారు. జడ్పిటిసి కె రమణమ్మ ఎంపీటీసీలు కే మహేశ్వరి, వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాడుగుల ఏరియా పశు వైద్య శాల సంపూర్ణ తనిఖీ



మాడుగుల, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మాడుగుల ఏరియా పశు వైద్యశాలను పాడేరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ సి.హెచ్. నరసింహులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. మాడుగుల, చీడికాడ మండలాలలో పశు వైద్యశాలలు, రైతు భరోసా కేంద్రాల పనితీరును మాడుగుల సహాయ సంచాలకులు డాక్టర్ వీ. చిట్టి నాయుడును అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ప్రతి రైతుభరోసా కేంద్రంలో కాకిజొన్న, అలసంద పశు గ్రాస విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉండి సకాలంలో పశువులకు వైద్యం అందించాలని పశు వైద్య సిబ్బందికి సూచించారు. సహాయ సంచాలకులు డా.చిట్టి నాయుడు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సౌజన్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ దేముడు, ల్యాబ్ టెక్నిషియన్ కుమారి పాల్గొన్నారు.

## అమ్మవార్లను దర్శించుకున్న డిప్యూటీ సీఎం



మాడుగుల, అక్టోబర్ 19 ప్రభాతవార్త

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గురువారం సాయంత్రం మాడుగుల గల దుర్గాలమ్మ అమ్మవారిని, దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఆయా ఆలయ కమిటీ వారు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పండిత ఆశీర్వచనం అందజేసి సత్కరించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డెడ ప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ, ఎంపీపీ రామధర్మజ పాల్గొన్నారు.

# జీవిఎంసి కమిషనర్ గారూ... విజి"లెన్స్" ఎక్కడ సారూ..?

గోపాలపట్నం, అక్టోబరు 19, ప్రభాతవార్త:

మహా విశాఖ 90వ వార్డు పరిధి బుచ్చిరాజుపాలెం గ్రామంలో అనధికార నిర్మాణం (బిఎ నంబరు 1086/0520/బి/జెడ్8/బిఇఎం/2023) పనులు మరింతగా ఊపందుకున్నాయి. చర్యలు చేపట్టామంటూ ఇటు స్థానిక సచివాలయ సిబ్బంది, అటు టౌన్‌ప్లానింగ్ అధికారుల మాటలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. ముఖ్యంగా అనధికార అంతస్తును తొలగించామంటూ చెప్పుకొస్తున్న వైనాన్ని వెక్కిరిస్తున్నట్టుగా సదరు బిల్డరు దర్జాగా పనులు చేపడుతున్నాడు. దీని వెనుక స్థానిక వార్డు సచివాలయం ప్లానింగ్ కార్యదర్శి అండదండలు దండిగా వున్నాయన్న విమర్శలు వినవస్తున్నాయి. అలాగే టౌన్‌ప్లానింగ్ అధికారులు కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిస్తుంది.

**రూటు మారిన విజి"లెన్స్"!**

కాగా టౌన్‌ప్లానింగ్ విభాగంలో పేరుకుపోయిన అవినీతిని నియంత్రించేందుకు గాను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విజిలెన్స్ విభాగం దారి తప్పిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న చిన్న కట్టడాలపై ఉక్కుపాదం మోపుతూ, సంబంధిత ఫోటోలను ఉన్నతాధికారులకు పంపుతూ విధి నిర్వహణలో కఠినంగా వ్యవహరిస్తున్నామని కలరింగ్ ఇస్తున్న విజిలెన్స్ విభాగం సిబ్బంది పెద్ద భవనాల విషయంలో మరో రకంగా వ్యవహరిస్తున్నారన్న వాదనలు వినవస్తున్నాయి. నిబంధనలను ఉల్లంఘిస్తూ కడుతున్న బహుళ అంతస్తుల భవనాలను గుర్తించి సదరు నిర్మాణదారులతో (బిల్డర్లు) లాలూచి పడుతూ దండిగా ఆర్జిస్తున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. విజిలెన్స్ సిబ్బందికి కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల సంగతంతా తెలుసని, అయితే తమకు అనుగుణంగా వ్యవహరిస్తే ఒకలా, లేకుంటే మరోలా చర్యలు చేపడతారన్న వాదనలు వినవస్తున్నాయి. తమ డిమాండ్ మేరకు తలొగ్గే నిర్మాణదారుల విషయంలో చూసీచూడనట్టు వ్యవహరిస్తారని, అవసరమైతే ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించేందుకు కూడా వెనుకాడరన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అదే తాము డిమాండ్ చేసిన మేరకు అంగీకరించని వారి విషయంలో మాత్రం కఠినాతికఠినంగా చర్యలు చేపడతారని పలువురు చెబుతున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జీవిఎంసి ఉన్నతాధికారులు ప్రవేశపెట్టిన విజిలెన్స్ పనితీరు హేళన కలిగించే రీతిలో వుందని, సంబంధిత సిబ్బందిని నియంత్రించేందుకు వారిపై మరో విజిలెన్స్ విభాగాన్ని ప్రవేశపెట్టాల్సి వుందన్న చలోక్తులు వినవస్తున్నాయి.

**జీవిఎంసికి లక్షల్లో నష్టం:**

సదరు భవన నిర్మాణదారుడు రోడ్డు విస్తరణకు అనువుగా జీవిఎంసికి గిఫ్టడీడ్ చేసిన సుమారు 25 అడుగుల స్థలం విలువ 20 లక్షల రూపాయలు చేస్తుందని తెలుస్తుంది. ప్లాన్ కోసం గిఫ్టడీడ్ చేసి ఇప్పుడు అదే స్థలంలో దర్జాగా కాలమ్స్ వేసి మరీ 5 అంతస్తులు నిర్మించేయడం దారుణమని స్థానికులు విమర్శిస్తున్నారు. దీంతో రహదారి కుచించుకుపోవడంతో పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయమేర్పడి తాము తీవ్ర ఇబ్బందులపాలవుతామని, అలాగే అనధికార అంతస్తు వల్ల యూనిట్ల సంఖ్య పెరిగి ఆ విధంగా కూడా ఇక్కట్లకు గురవుతామని వారు వాపోతున్నారు.

**స్పందనలో ఫిర్యాదుకు సమాయత్తం!**

ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో స్పందనలో ఫిర్యాదు చేసేందుకు స్థానికులు సమాయత్తమవుతున్నారు. అవసరమైతే కమీషనరును నేరుగా కలిసి సచివాలయ సిబ్బంది పనితీరుపై కూడా ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్నట్టు తెలుస్తుంది.

# జిల్లాలో 13,332 మంది లబ్ధిదారులకు జగనన్న చేదోడు

విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

పేదలకు అండగా ప్రభుత్వం పనిచేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లిఖార్జున అన్నారు. గురువారం ఉదయం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు బహిరంగ సభ నుంచి వరుసగా నాలుగో ఏడాది జగనన్న చేదోడు పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక నాయీ బ్రాహ్మణ టైలర్ అన్నదమ్ములు అక్కచెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. విశాఖ జిల్లా కలెక్టరేట్ ఏర్పాటు చేసిన జగనన్న చేదోడు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పథకాలు అందిస్తోందని వీటి వల్ల చాలా మందికి ప్రయోజనం కలుగుతోందన్నారు. జగనన్న చేదోడు పథకం క్రింద జిల్లాలో 5,942 మంది రజక లబ్ధిదారులు 1,521 మంది నాయిబ్రాహ్మణులు, 5,862 మంది దర్జీ లబ్ధిదారులకు మొత్తం రూ. 13.33కోట్ల రూపాయలు లబ్ది చేకూరిందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులై ఉండి మిగిలిపోయిన వారు ఉంటే సంబంధిత సచివాలయలో నమోదు చేసుకున్నట్లయితే వారికి వచ్చే ద్వైవార్షిక కార్యక్రమంలో మంజూరు చేయటం జరుగుతుందన్నారు. శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. సచివాలయాల ద్వారా అర్హులను గుర్తించి నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేసి పథకాలను పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు వివరించారు. దక్షిణ నియోజకవర్గం కొబ్బరి తోటకు చెందిన రజక లబ్ధిదారులు రాలి రవణమ్మ మాట్లాడుతూ రజక నాయీ బ్రాహ్మణ టైలర్ల జీవితాల్లో మార్పు రావాలని వారు మిగతా ప్రపంచంతో పోటీ పడి ఎదగాలని వారికి చేదోడునిస్తూ వారికి అండగా నిలివాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అయిన నవరత్నాల ద్వారా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దక్కిందన్నారు. ఉత్తర నియోజకవర్గం బార్మ క్యాంపు ప్రాంతానికి చెందిన సమ్మిని కనకమహాలక్ష్మి మాట్లాడుతూ సంవత్సరానికి 10వేలు చొప్పున గత మూడు సంవత్సరాలు నుంచి జగనన్న చేదోడు పథకం ద్వారా నగదు అందుకోవడం జరుగుతుందని తద్వారా తమ వృత్తుల అభివృద్ధికి చాలా దోహదపడ్డాయన్నారు. చేదోడు డబ్బులతో తాము నిర్వహిస్తున్న షాపులను కొంత మదుపు పెట్టి వ్యాపారం అభివృద్ధికి సహకారం లభించిందన్నారు ప్రతి ఒక్కరి అభ్యున్నతే తన లక్ష్యంగా నిరంతరం పలు పథకాలు అందించే ఇటువంటి ముఖ్యమంత్రి తమకు కావాలని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ యువశ్రీ, నాయి బ్రాహ్మణుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ ప్రసాద్, రజక, నాయి బ్రాహ్మణ, దర్జీ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల బతుకుల్లో వెలుగులు నింపాలంటే మళ్ళీ జగనన్నే రావాలి

విశాఖపట్నం, అక్టోబరు 19, ప్రభాతవార్త:

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చెన్నా ఫంక్షన్ హాలు లో భీమిలి నియోజకవర్గం స్థాయి వైసీపీ శ్రేణులు తో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం కి మూడు జిల్లాల కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర వైసీపీ పార్టీ పరిశీలకులు లేళ్ళ అప్పిరెడ్డి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు హాజరైనారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రతినిధులకు అవంతి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలకడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం కి పూల మాలలు వేసి సుమాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేసి వైయస్సార్ అమరహే అంటూ నినాదాలు పలికడం జరిగింది. రాష్ట్రానికి జగనన్న ఎందుకు మళ్లీ కావాలి అనే విషయంపై గడప గడపకు వెళ్లి ప్రచారం చేసి పేదలు బ్రతుకులు బాగు పడాలంటే జగనన్న మళ్ళీ రావాలి కావాలి అని సమావేశం కి హాజరైన నియోజకవర్గం వైసీపీ శ్రేణులు కి వై వి సుబ్బారెడ్డి పిలుపు ఇవ్వడం జరిగింది. సమీక్ష సమావేశం కి హాజరైన అశేష నాయకులు కార్యకర్తలు పట్ల సంతోషం వ్యక్తం చేసి భీమిలి అభ్యర్థి విషయంలో ఎలాంటి ఆపోహలు పడవద్దు రాబోయే ఎన్నికల్లో భీమిలి అభ్యర్థి సోదరుడు అవంతి ని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంను ఉద్దేశించి వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో నేటి వరకూ పేదల పక్షాన నిలిచి వారి కోసమే బ్రతికే జగన్మోహన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రి నాయకుడు లేరని ప్రజలకు మంచి సేవలు అందించడం లో తండ్రి ఒక అడుగు వేస్తే తండ్రి వేసిన బాటలో పది అడుగులు వేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లో సంక్షేమ పథకాల రూపకల్పన లో ప్రజలను సొంత కుటుంబం లా అక్కున చేర్చుకోవడం లో ఇలా ఒక్కటేంటి చెప్పే ప్రతీమాటలో చేసే ప్రతీ పనిలో వేసే ప్రతీ అడుగులో రాజన్న నే గుర్తు చేస్తున్నాడని ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలనిఅది జగనన్న కు ఉందని ఆయన ఆలోచన ఎప్పుడూ ప్రజా శ్రేయస్సు వైసీపీ ఉంటుందని గత ప్రభుత్వాలు పాలనలో లాగా కులం మంతం ప్రాంతం పార్టీ చూడకుండా ఏ ఒక్కరు కూడా నాకు సంక్షేమ పథకం అందలేదు అనకూడదని అందరికీ చేరేలా చేస్తున్నారని ఇప్పుడు జరుగుతున్న యుద్ధం అధికార పక్షం ప్రతిపక్షం మధ్య కాదు అని పేదలకి పెత్తందార్లుకి మధ్య అని జగన్ పేదల పక్షాననిలబడి పాలన అందిస్తుంటే అది చూసి ఓర్వలేక ప్రజల్లో జగనన్నకు మద్దతు తోపాటు ఎనలేనంత ఆదరణ కలుగుతుండంటంతో అక్కసుతో రాష్ట్రంలో లేనిపోని అల్లర్లు సృష్టించేందుకు ఎన్నో కుట్రలు పన్నుతున్నారని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్ర ప్రజలు జగనన్న వైపే ఉన్నారని ఆయన పాలనకే జై కొడుతూ మొగ్గుచూపుతున్నారు. అని ఇప్పుడు ఆయన చేపడుతున్న ప్రతీ పథకం ప్రతీ కార్యక్రమం ప్రజలు సంక్షేమం కోసమే అనిఆయన పాలనలో అన్ని వర్గాలు తో పాటు బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేసారని ఇది పేదల ప్రభుత్వం అని మీరంతా బాధ్యత తొ పనిచేసే రాబోయే ఎన్నికల్లో జగనన్న ను ముఖ్యమంత్రి ని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను రాజకీయంలోకి వచ్చింది పదవులు అలంకరించడం కోసం కాదు నిరంతరం ప్రజలు మధ్య ఉండి ప్రజలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తోడ్పాటు తో ఇదే భీమిలి నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా వేయి కోట్లు రూపాయలు నిధులు తో సంక్షేమం క్రింద పలు అభివృద్ధి పనులు చేయడం జరిగింది. అని ఈ నాలుగు ఏళ్లలో నియోజకవర్గం నాయకుల సహాయ సహకారాలు అందించారు. అని జగన్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని దానికి సాదృశ్యమై ఈరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కి ప్రజలు మధ్యకు వెళుతుంటే ప్రజలు నుంచి వస్తున్న మంచి స్పందన అని అంచెలంచెలుగా భీమిలీ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని నాకు మాటలు చెప్పడం రాదని చేసేది ఏదో చేతలతో చేసి చూపడమే తెలుసు అని నేను ఎంత అభివృద్ధి పనులు చేసానో వాట్సప్ లలో చూసే వారికి కనబడుదు వారు ప్రజలు మధ్యలోకి వెళ్లి వార్డు లలో గ్రామాల్లో తిరిగితే కనపడుతుంది అని రాబోయే ఎన్నికల్లో మీ అందరి చల్లని దీవెనలతో మళ్ళీ గెలిచి నియోజకవర్గం నుంచి మరింత అభివృద్ధి పథంలో నడుపుతానని అన్నారు. ఈకార్యక్రమంలో మూడు జిల్లాల కోఆర్డినేటర్ వై విసుబ్బారెడ్డి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర వైసీపీ పార్టీ పరిశీలకులు లేళ్ళ అప్పిరెడ్డి భీమిలి నియోజకవర్గంపరిశీలకులు పసుపులేటిబాలరాజు, భీమిలి నియోజకవర్గం శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి కెకె రాజు పాలాభిషేకం

విశాఖపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయిబ్రాహ్మణులకు రజకులకు టైలర్లకు జగనన్న చేదోడు పథకం ద్వారా వరుసగా నాలుగోవ ఏడాది 10వేల ఆర్థిక సమాయం చేసిన శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ ం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో లబ్దిదారులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు అయిన మొదటి రోజు నుంచి ఈరోజు వరకు కూడా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనగారిన వర్గాల వారి అభ్యున్నతి కోసం పేద ప్రజల యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపరచటం కోసం జగన్మో హన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తు జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలు భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే చూసి ఓర్వలేక ప్రజా సంక్షేమాని్న అభివృద్ధి ని చూసి తట్టుకోలేని పరిస్థితిలో టిడీపీ నాయకులు ఉన్నారన్నారు. నీలి రవి, కె పి రత్నాకర్ పేడాడ రమణకుమారి నూకరాజు, యన్ రవికుమార్, కె సుశీల, ఎం. లక్ష్మీ కర్రి రామారెడ్డి, హరిపట్నాయక్ బొడ్డేటి కిరణ్ గంగామహేష్, బోగపల్లి గోవింద్ కె సత్యనారాయణ నవాబ్ నేపాల్ శ్రీను, లింగేశ్వరరావు శంకర్, సత్యనారాయణ రెడ్డి రవి, సంతోష్ వెంకటేశ్, అశోక్,శ్రావణ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విశాఖ ఆర్కే బీచ్‌లో విషాదం

జగదాంబ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని ఆర్కే బీచ్ వద్ద విషాదం చోటుచేసుకుంది. బీచ్‌లో ఈతకు వెళ్ళిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులు గల్లంతయ్యారు. గల్లంతైన ఇద్దరిలో ఓ యువకుడి మృతదేహం లభ్యమయ్యింది. మరో యువకుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసులు సమాచారం నగరంలోని ఎన్నారై జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థులకు దసరా సెలవులు రావడంతో గురువారం ఉదయం 8 మంది యువకులు బీచ్‌కి వెళ్ళారు. బీచ్‌లో దిగి స్నానం చేస్తుండగా సముద్రంలోని భారీగా ఎగసిపడిన అలలకు ఇద్దరు విద్యార్థులు లోనికి కొట్టుకుపోయారు. దీంట్లో కంచరపాలెం ప్రాంతానికి చెందిన దాడి హర్షవర్ధన్ (17), ఎండాడ ప్రాంతానికి చెందిన గొల్లపల్లి రాహుల్ (17)లు ఉన్నారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనలో వీరిద్దరూ లోనికి కొట్టుకుపోగా కల్లూరిరాజేష్, పప్పుల హరీష్, శశికిరణ్, నిమ్మకాయల చైతన్య, సోము సంజయ్ ప్రాణాలతో బయటపడ్డారు. సముద్రంలోకొట్టుకుపోయిన ఇద్దరిలో హర్షవర్ధన్ మృతదేహం ఒడ్డుకు కొట్కుఉ వచ్చింది.రాహుల్ జాడ కోసం పోలీసులు వెతుకులాట చేస్తున్నారు. విహారం కోసం వెళ్ళిన ఈ విద్యార్థులకు విషాదం మిగిలింది.మీ కుటుంబీకులకు ఓకాన్ని గిల్చింది. హర్షవర్ధన్ రాహుల్ కుటుంబీకులు సాగర తీరాన కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గుండెలవిసేలా రోధిస్తున్నారు. కేసు నమోదుచేసి త్రీటౌన్ ఎస్ కోరాడ రామారావు నేతృత్వంలో దర్యాప్తు జరుగుతుంది.

# ప్రజల ఆరోగ్యానికి జగనన్న ప్రభుత్వం భరోసా

7వ పేజీ తరువాయి..

ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ వైద్యం అందించాలనే లక్ష్యంతో గ్రామ వార్డు స్థాయిలో చిన్నారులు నుంచి మంచాన పడ్డ పండు అవ్వా తాతల వరకూ అందరికి చేయిపట్టి నడిపించి ఉచిత వైద్యా సేవలు అందించడంతో పాటు తగిన మందులు సలహాలు సిబ్బంది అందించడం ఓ ఉద్యం లా నడుస్తుంది అని ప్రతీ పేదవాడికి కనీసం కావాల్సింది కూడు గూడు వైద్యం కూడు అనేద సంక్షేమ పథకాలు అమలు రూపంలో గూడుఅనేది జగనన్న కోలనీలు నిర్మాణం రూపంలో ఇప్పటికే అందించడం జరిగింది. వైద్యం విషయంలో పల్లెలలో పట్టణలలో మున్సిపాలిటీ నిర్మాణం చేపట్టి ప్రతీ పేదవాడి ఆరోగ్య భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాలన అందిస్తున్న దేశంలో ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఇప్పుడైతే ఏకంగా ప్రతీ గడపకు ఇంటి వద్దకే ఉచిత వైద్యం అంటూ చేపట్టిన జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వమణ తో ప్రజలు మనసుల్లో సుస్థిరత స్థానం సొంత చేసుకున్నారని అంతేకాక వైద్య సేవలు పొందుకున్న ప్రతీ ఒక్కరు జగనన్న నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని కృతజ్ఞతులు తో దీవిస్తున్నారు ఈఆరోగ్య సురక్ష కార్యక్రమం నియకులు వైద్య సిబ్బంది వాలంటీర్లు ఇలా ప్రతీ ఒక్కరు భాధ్యత తో పని చేసి ప్రభుత్వాం కి మంచి పేరు తీసుకురావాలని అలాగే వైద్యసేవలు నిమిత్తం వచ్చే వారికి సకల సదుపాయాలు కల్పించాలని తెలిపారు. అనంతరం అవంతి చేతుల మీదుగా వైద్యసేవలు చేయించుకున్న వారికి ఉచిత మందులు కిట్టులను అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ చీఫ్ విప్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రియాంక మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ప్రభుత్వ వైద్యులు సిబ్బంది, 6వ వార్డు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 86వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాఖపట్నం అక్టోబర్ 19, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం 86వ వార్డు భరత్‌నగర్-1 జగనన్న ఆరోగ్యసురక్ష నిర్వహించన కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు,86వ వార్డు ఇంచార్జ్ దామా సుబ్బారావు పాల్గొన్నారు. దామా సుబ్బారావు మాట్లాడు తూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటింటి జల్లెడ పడుతూ ప్రనజలు ఆరోగ్యసమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగింది అని అన్నారు ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు సచివాలయ కన్వీనర్లు శ్రీనివాస్ పట్నాయక్, చిట్టి బాలకృష్ణ పట్నాల చంద్రిక, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది హెల్త్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి దేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

జగదాంబ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



విశాఖ నగరం కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి దేవాలయలో జరగుతున్న వాసవిదేవి శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు మంగళవారం అమ్మవారిని గాయత్ర దేవి అవతారంరూపంలో ఒకరించి భక్తులకు దర్శనం కలిగించినట్లు ఆలయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, గ్రంధి రామకృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున అమ్మవారి మూల విరాట్‌కు 108 రకాల ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం గావించి అమ్మంవారిని వివిధ రకాల పూలతో, 108 స్వర్ణపుష్పములతో నివేదన గావించారు. ఒతరం దేవస్థాన ఆస్థాన మండపంలో సుమారు 200 మంది మహిళలచే సామూహిక సుహాసిని పూజలు దేవస్థానం ప్రధాన అర్చకులు ఆర్‌బిబి కుమార్ శర్మ నేతృత్వంలో జరిపించారు. సామూహిక పూజలలో కావాల్సిన సామాగ్రి యావత్తు, ప్రసాదాలు దేవస్థానం వారు సమకూర్చినట్టు కోశాధికారి సుగ్గుశివకుమార్ తెలిపారు. సాయంత్రం ఆలయ మండపంలో కడిమిశెట్టిజ్యోతిర్మయి కంచర్ల పరమేశ్వరిజీవిత చరిత్ర గానామృతం కడురమ్యగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహక వర్గం , సిబ్బంది పాల్గొన్నారు.

# సుజాత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



ఆరిలోవ, అక్టోబర్ 19, ప్రభాతవార్త :

విశాఖ ద్వారకానగర్ సత్యశ్రీదేవి కాంప్లెక్స్‌లో బుధవారం జరిగిన హత్య కేసులో ఆరిలోవ టీఐసీ పాయింట్‌కు చెందిన సుజాత ఇంటికి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి గురువారం వెళ్ళి సుజాత పిల్లలను, కుటుంబికులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఖచ్చితంగా ఈ కేసు ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పెట్టి నిందితుడికి కఠినంగా శిక్ష పడేటట్లు చేయడం జరుగుతుందని, సుజాత పిల్లలు చదువులకుగాను వారి కుటుంబికులు కోసం కలెక్టర్‌తో మాట్లాడి అండగా ఉంటామన్నారు. సుజాతను కత్తితో పొడిచి హత్య చేసిన ఉమామహేశ్వరరావును పోలీసులు వెంటనే స్పందించి అదుపులో తీసుకున్నారని, ప్రభుత్వం తరుపున, పోలీసులు తరుపున సుజాత కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్సీ కళ్యాణి హామీ ఇచ్చారు. ఆమెతో పాటు దిశ ఎసీపీ సి.హెచ్. వివేకానంద, ద్వారకా సీఐ సి ఒహాద్రి నాయుడు, ఆరిలోవ సీఐ సోమశేఖర్‌తో పాటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# షరా మామూలుగా రసాభాస

గోపాలపట్నం, అక్టోబరు 19, ప్రభాతవార్త:

అరుపులు, కేకలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు, వ్యక్తిగత దూషణలు, పోడియం వద్ద నిరసన కార్యక్రమాలతో గురువారం చేపట్టిన జివిఎంసి కౌన్సిల్ సమావేశం రసాభాసగా తయారయ్యింది. ప్రజల సమస్యల పరిష్కారం కంటే ఆధిపత్యం కోసం పడిన ఆరాటమే అధికంగా కనిపించింది. ముఖ్యంగా వైఎస్సార్సీపి, తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ల మధ్య ప్రతి అంశంలోను వాదనలు ప్రతివాదనలే వినిపించాయి. ప్రతిపాదించిన అంశాలపై కాకుండా తాము ముందుగా నిర్ధేశించుకుని వచ్చిన అంశాలపైనే వాదులా డేందుకు కార్పొరేటర్లు ఆరాటపడడంతో సమావేశం పక్కదారి పట్టినట్టనిపించింది. తెలుగుదేశం కార్పొరేటర్లు పలుమార్లు మేయర్ పోడియం వద్దకు వెళ్ళి నిరసన చేపట్టడంతో కొంత గంధరగోళం వాతావరణం నెలకొంది. మేయర్ హరివెంకట కుమారి అభ్యర్థన మేరకు శాంతించిన తేదేపా కార్పొరేటర్లు తిరిగి తమ తమ స్థానాలకు వెళ్ళడంతో కౌన్సిల్ ప్రారంభమయ్యింది.

**కె.నగరపాలెం రహదారిపై..**

ముఖ్యంగా బీచ్‌రోడ్డును అనుసంధానిస్తూ కె.నగరపాలెం మీదుగా పనులు చేపడుతున్న 60 అడుగుల రహదారిపై వివాదం మొదలయ్యింది. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి బంధువులు విలాసం పేరిట నిర్మిస్తున్న విల్లాలకు ఆఘమేఘాల మీద రహదారిని నిర్మిస్తున్నారని విమర్శించారు. కేవలం రహదారి కోసం ఒక వార్డులో 9.18 కోట్ల రూపాయల వెచ్చించడం అభ్యంతరకరమన్నారు. నగరంలో పలు రహదా రులు పూర్తి అధ్వాన్నస్థితికి చేరిపోయాయని, వాటిని పట్టించుకోకుండా కె.నగరపాలెం రహదారిని స్థానికులను భయభ్రాంతులకు గురిచేసి మరీ వేస్తుండడం బట్టి అసలు విషయం అర్థమవుతుందని విమర్శించారు. ఈ దశలో కలుగజేసుకున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తెంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రహదారి వల్ల పలు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ముందు చూపుతో రహదారిని అభివృద్ధి చేస్తుంటే విమర్శించడం తగదన్నారు. త్వరలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాదిరిగానే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ విశాఖకు తరలి వస్తారని, వారికి కూడా రహదారులు ఉపయోగపడతాయన్నారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు విషయంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని, కరోనా సమయంలో సేవలందించి చనిపోయిన వారికి అన్యాయం చేయడం తగదని తెదేపా ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఆరోపించారు. ఉద్యోగాల కేటాయింపులో ఎటువంటి పక్షపాతధోరణి వుండకూడదని, అర్హత వున్న ప్రతి ఒక్కరికి వీలైనంత త్వరగా ఉద్యోగాలు కేటాయించాలని సిపిఎం కార్పొరేటర్ గంగారాం కోరారు. దీనికి ప్రతిగా డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కె.సతీష్, బాణాల శ్రీనివాసరావులు స్పందిస్తూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జివిఎంసి వివిద విభాగాలలో ఆ పార్టీ కార్యకర్తలు దొడ్డిదారిన చేరి విధులను సక్రమంగా నిర్వహించకుండా ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని, వారిని తొలగించి వారి స్థానంలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కేటాయించేలా చర్యలు చేపడితే బాగుంటుందన్నారు.ముఖ్యంగా వీధి దీపాల నిర్వహణ పూర్తి అధ్వాన్నంగా వుందని అధికశాతం కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి కమీషనరును వివరణ కోరారు. దీనికి స్పందించిన కమీషనరు సిఎం.సాయికాంత్ వర్మ మాట్లాడుతూ వీధి దీపాల నిర్వహణ ఒక ప్రయివేటు సంస్థకు అప్పగించడం జరిగిందన్నారు. అయితే సదరు సంస్థ పూర్తి స్థాయిలో సంతృప్తికరంగా సేవలందించడం లేదన్నది గుర్తించామన్నారు. మూడు మార్లు షోకాజ్ నోటీసులు జారీచేయాల్సి వుందని, ఆ విధంగా చేసిన తర్వాత తప్పిస్తామన్నారు. గతంలో సరాసరిన 18500 వీధి దీపాలు రిపేర్లకు గురయ్యేవని, వాటి సంఖ్యను 5 వేలకు తగ్గించామన్నారు.టిడిఆర్‌ల జారీలో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని, అధికార పార్టీ నేతల కనుసన్నలలో టిడిఆర్‌లను విచ్చలవిడిగా, పారదర్శకత లేకుండా జారీచేసారని ప్రతిపక్ష కార్పొరేటర్లు ఆరోపించారు. నగరంలో పలు స్మశానవాటికలు దుర్భర పరిస్థితులలో కొనసాగుతున్నాయని, వాటిని అభివృద్ధి పరచాలని పలువురు కార్పొరేటర్లు కోరగా నెల రోజులలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి మూడునెలలులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ఇదే రీతిన సమావేశంలో ప్రవేశపెట్టిన 11 అంశాలపై అధికార ప్రతిపక్షాల కార్పొరేటర్లు తమదైన బాణీలో గళం వినిపించారు. మొత్తం మీద వైఎస్సార్సీపి మెజారిటీ సంఖ్యాబలం కలిగి అధికారపక్షంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్క అంశం ఆమోదానికి నోచుకుంది.



# రంజింపచేసిన మనుపల్లా చిత్రగీతికలు

జగదాంబ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ప్రముఖ గాయని మనుపల్లా సారథ్యంలో మను మెలోడీస్ సమర్పించిన సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస ధ గాయనీ, గాయకులు మనుపల్లా,సివి రాజేశ్వరి,భాగ్యలక్ష్మి, శైలజామెరాజ్, నాగులాపల్లి వెంకటేశ్వరరావు, బొమ్మిడి సత్యనారాయణ,పి. శ్యామ్‌సుందర్, జగదీష్‌కుమార్, నారాయణమూర్తి, వెంకట్ బొట్టానాగేశ్వ రరావు,రమణి, గుణశ్రీ,సుదీర్ తదితరులు ఆపాత, కొత్త మధురగీతాలతో శ్రోతలను రంజింపచేసారు.

# నంది అవార్డు గ్రహీత ఎస్‌కె మిశ్రోకు ఘన సన్మానం

## -ఘనంగా అక్కినేని శతజయంతి ఉత్సవాలు

జగదాంబ, అక్టోబర్ 19,ప్రభాతవార్త

నవరస ఆధ్వర్యంలో ఘనంగా అక్కినేని శతజయంత్రి ఉత్సవాల సందర్భంగా నరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ విశాఖపట్నం వారు, ప్రముఖ రంగస్థలం నటుడు, దర్శకులు, ప్రయోక్త, న్యాయనిర్ణేత, నంది అవార్డుగ్రహీత,ఎస్‌కె మిశ్రోని ఘనంగా సన్మానించారు. ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో వర్రె నాంచారయ్య సంధానకర్తగా జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ ఎస్.వి.ఆదినారాయణరావు, బొబ్బా ధవళేశ్వరరావు, చలసాని కృష్ణప్రసాద్, మేడా మస్తాన్‌రెడ్డి, మళ్ళ సురేంద్ర, డాక్టర్ ఎస్.విజయ్‌కుమార్,జి.భీమేశ్వరరావు పాల్గొన్నారు. అక్కినేని నాటకోత్సవాల సంస్థ అధ్యక్షులు పొనానడమోహనరావు మాట్లాడుతూ మిశ్రో రంగస్థలానికి ఎనలేని సేవలు చేసారని ఎంతోమంది శిష్యులను ఈ రంగానికి పరిచయం చేసారన్నారు. అక్కినేని నాగేశ్వరరావు వంటి వారు అటు రంగస్థలంలోను సువర్ణాక్షరాలతో లిఖించబడిన వానపి మిగతా అతిధులు వారి ప్రసంగంలో అక్కినేని గురించి వారి అభిప్రాయాలను తెలియచేసారు. విశాఖ నగర రంగస్థల కళాకారులు కెవియన్‌డి ప్రసాద్, గౌరీశ్వరరావు,, మురళీ, యస్.కె.మిశ్రో అభిమానులు,బాదంగీర్‌సాయి, సీనియర్ జర్నలిస్టు ఎన్ఎన్ఆర్, యస్‌కె.మిశ్రోకి అభినందనలు తెలిపారు. అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.





# జగనన్న సురక్ష ప్రారంభం

పెదబయలు అక్టోబర్ 19 ప్రభాతవార్త

జగనన్న సురక్ష ప్రారంభిస్తున్న ఉమ్మడి జిల్లాల జడ్పీ ఛైర్పర్సన్ సుభద్రమ్మ సురక్ష సంచులు అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ అందజేశారు. అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ సొంతూ రుసీకారి గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లాల జడ్పీ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రమ్మ హాజరై వైద్య కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసారు అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ మరో వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో మాట్లాడిన అనంతరం హుకుంపేట అరకు జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనుటకు వెళ్లారు అనంతరజం ఉమ్మడి జిల్లాల ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రమ్మ వైద్యులు వ్యాధి గ్రాస్తులకు వైద్యం అందిస్తున్న తిరును అడిగి అడిగి తెలుసుకొన్నారు, శిషు సంక్షేమ సమగ్ర అభివృద్ధి (ఐడిఎస్) ఏర్పాటుచేసిన స్టాల్స్ మరియు గిరిజన ప్రాంతంలో పండిస్తున్న ఆహార ధాన్యములు పచ్చి ఆకుకూరల స్థాల్స్ పౌష్టిక ఆహార పదార్థాలు పాటిసలించి ఎస్ఎసంతృపి వ్యక్తం చేశారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం లో హాజరైన ప్రజల నుద్దేశించి ఛైర్పర్సన్ సుభద్రమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహనరెడ్డి ఆదివాసీ గిరిజల పక్షపాతి అన్నారు మారుమూల గిరిజన గ్రామాల్లో ఆర్థికంగా వెనకబడిన పేదవారు వ్యాధుల బారిన పది మెరుగైన వైద్యంనకు ప్రభుత్వ హాస్పిటల్ లో వెళ్లలేక మృత్యు వాతపడి కుటుంబ్బన్ని ఆనాథలు చేసుకొంటున్న తరుణంలో ప్రభుత్వం తరుపున గడప గడపకు వెళ్లి వ్యాధుల నిర్ధారణ అనంతరం వారి స్వగృహంలో ప్రభుత్వ వైద్యాధికారులు సేవలు అందిస్తున్నరన్నారు తీవ్ర మైన వ్యాధులు ఉంటే కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్య సేవలు సందిస్తుందన్నారు. ప్రజలు క్షేమంగా ఉంటేనే ప్రభుత్వాలు సాంక్షే మంగా ఉంటాయన్నారు గత పాలక ప్రభుత్వసలు ప్రజల సంక్షేమము గాలికి వదిలేసిందని జగన్ మోహనరెడ్డి ప్రభుత్వంలో నవరాత్నాల పేరిట అనేక సంక్షేమపథకాలు నేరుగా మీ మీ ఇంటి వద్దకే చేతుందన్నారు గృజంజంలో ఎసమస్యలు ఉన్న పంచాయతీ తీర్మానంతో ఉన్నత అధికారులకు లిఖితంగా రిలీయాపరిస్తే రెండు ముదువరాల్లో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఆదివాసీ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయమన్నారు. అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ తన మొదటి ఎమ్మెల్యే జీతాన్ని సీకారి గ్రామానికి అభివృద్ధి పనులకు కేటాయించిన విషయాన్ని గుర్తు చేసారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైస్సార్సీపీ విజ యానికి మీరందరు సహకరించాలని కోరారు. ఎంపీడీఓ విగ్గిన్స్ ఇంచార్జి ఎంపీడీఓ ఎల్ పూర్ణయ్య ఎంపీపీ బోండా వరహాలమ్మా సర్పంచ్ గుళ్లేలా కృష్ణారావు వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ అల్లూరి జిల్లా ప్రధానకార్యదర్శి సల్లంగి ఉమామహేష్ (మాజీ ఎంపీపీ) జడ్పీటీసీ కూడా బొంజుబాబు ఎంపీటీసీ వంతల ఆనందరావు వైస్ ఎంపీపీ కొర్ర రాజబాబు కన్వీనర్ కొర్ర కనకరాజు రూడా కోట సర్పంచ్ కె సురేష్ కుమార్ ఈఓఆర్డి నరసింగరావు పాల్గొన్నారు

# 51వ వార్డులో నవరాత్రులు పూజల్లో పాల్గొన్న గంటా



మాధవధార, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు 51వ వార్డులో నవరాత్రులు పూజల్లో పాల్గొని దేవీ లలితా అమ్మవారికి పూజలు చేసి బాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబు ఆరోగ్యం బాగుండాలని అన్యాయంగా అతన్ని అరెస్ట్ చేసినందుకు రేపు బాబు క్యాష్ పిటిషన్ కొట్టేయాలని హోమం చేశారు. దీనికి ముఖ్య అతిథులు అబ్జర్వేజర్ రాజాన రమేష్ దువ్వారపు రామారావు ఇన్చార్జి చిక్కాల విజయబాబు అందరిని ఈ 51వ వార్డు స్వర్గీయ సనపల ఆంజనేయులు కుమారుడు సనపల కీర్తి అందరినీ ఆహ్వానించి వాళ్లకి కండువాలు పూజలు హోమాలు చేయించారు. అలాగే వివిధ వార్డుల నుంచి వచ్చిన నాయకులకు 51వ వార్డు నాయకులకు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచార ఆర్భాటాల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

## ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వైసిపి టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగ స్వామి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్ మండల కేంద్రంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కిల్లో బలరాం అధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈసందర్భం గా టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగ స్వామీ మాట్లాడుతూ జగన్నన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఎన్నికల ప్రచారం చేసుకుంటుందని ఒక మెడికల్ క్యాంపు ద్వారా మెరుగైన వైద్యం మందులు ఇవ్వాలని ఆరోగ్య సురక్ష ద్వారా అది జరగటం లేదనీ మెడికల్ క్యాంపు అయిపోయిన తరువాత ఎనెం, ఆశ వర్కర్లు ఇచే మత్రలే మెడికల్ క్యాంపులో ఇస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వైసిపి ఎన్నికల ప్రచారం కోసమే ఇ మెడికల్ క్యాంపు లని మెడికల్ క్యాంపు అంటే కార్పొరేట్ స్థాయిలో ప్రైవేట్ నాణ్యమైన మందులు ఉండలని జిల్లా ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లను సురక్ష పేరుతో తిప్పడం వల్ల జిల్లా హాస్పత్రిలో ఉన్న రోగులు ఇబ్బందీ పడుతున్నారని కార్పొరేట్ స్థాయిలో వైసిపి ఫోటోలు పెట్టుకొని కాష్ షీట్స్, సంచులు తయారు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వైసిపి ఎన్నికల ప్రచారం చేసుకుంటుందని ఇది ప్రజలు గమనిస్తున్నారని ప్రభుత్వానికి చితతశుద్ధి ఉంటే జిల్లా ఆసుపత్రిలో సిహెచ్‌సీ పిహెచ్‌సిలో పూర్తి స్థాయిలో అన్ని రకాలు మందులను సప్లై చెయ్యాలని, అలాగె పూర్తీ స్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని అలాగె పాడేరు సిహెచ్సిని జిల్లా ఆసుపత్రిగా, ముంచింగిపుట్టు సిహెచ్‌సిని 50 పడకల ఆసుపత్రిగా చేశామని చేసినా ఘనత టిడిపిదే అని ఆరోగ్య సురక్ష కేవలం ప్రచారం కోసమేనని ఇది ప్రజలకూ తెలుసని ప్రభుత్వాన్ని పాండు రంగ స్వామీ ఎద్దేవా చేశారు. మండల సెక్రెటరీ కొంతెరి జగత్రయ్, టిడిపి నియోజక వర్గ మహిళ ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యసమ్మ, యూత్ నాయకులు మజ్జి చిన్ని, రెయ్యల కృష్ణ, చెండ బాబుజ్జి తదితరులు పాలొన్నారు.

# పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

పెదబయలు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా పేదలు కూడా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలనే ఉద్దేశంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. పెదబయలు మం డలం సీకరి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జల్లిపల్లి సుభద్ర ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. అక్కడికి వచ్చిన వారితో వైద్య శిబిరంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం సుభద్ర మాట్లాడుతూ 2004కు ముందు ఉన్నత స్థాయి వైద్యం చేయించుకోవలసి వస్తే ఆస్తులు నమ్ముకోవాల్సి వచ్చేదన్నారు. వైఎస్సార్ అధికారంలోకి రాగానే ఉన్నత వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు అందుబాటులో తెచ్చారన్నారు. దేశంలోనే తొలిసారిగా కార్పొరేట్ హాస్పటల్లో ఉచిత వైద్య సేవలు పొందే పరిస్థితులను ఒక ఆంధ్రప్రదేశ్లో మాత్రమే రాజశేఖర్ రెడ్డి తీసుకురాగలిగారన్నారు. ఈరోజు భారతదేశమంతటా ఆరోగ్యశ్రీని, 108ని అమలు చేస్తున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డిజగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా హాస్పిటల్‌కి పరిమితమైన వైద్య సేవలను పల్లె పల్లెకు తీసుకొచ్చారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తే రూ.500 ఉంటే గాని ఓపి చీటీ రాసే పరిస్థితి లేని ఈ రోజుల్లో ఉచితంగా ఇంటి వద్ద ఉన్నత వైద్యం అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరాహాలమ్మ, జడ్పిటిసి కూడా బొంజుబాబు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎంపిలపై ప్రభుత్వ దాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం : సిపిఎం

ఎటపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలో ఇటీవల వైద్య శాఖ అధికారులు ఆర్ఎంపి వైద్యులపై దాడులు చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది అని పార్టీ మండల కార్యదర్శి ఐ.వి.అన్నారు. ఎందుకంటే గ్రామాల్లో నిరుపేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్నది ఆర్ఎంపీ వైద్యులు మాత్రమే అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నప్పటికీ సరైన వైద్య సౌకర్యాలు లేక, మందులు లేక, సిబ్బంది లేక వైద్య సేవలు ప్రజలకు అందడం లేదని, అందుకే నిరుపేద ప్రజలు ఆర్ఎంపీ డాక్టర్లను ఆశ్రయిస్తున్నారన్నారు. డబ్బులు ఉన్నా లేకున్నా పేదలు వైద్య సేవలు పొందుతున్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనక ఆర్ఎంపి వైద్యులు పేదలకు వైద్యం అందిస్తున్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడితే ఆర్ఎంపీల వద్దకు, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం వారికి ఉండదన్నారు. ప్రభుత్వం తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఈ పనికిమాలిన చర్యలు చేస్తుందని సిపిఎం పార్టీ తీవ్రంగా విమర్శిస్తూ ఉన్నది. ఆర్ఎంపీ డాక్టర్లను కట్టడి చేసేందుకు, వాళ్లు నిర్వహిస్తున్న వైద్య కేంద్రాలను మూసివేసేందుకు ప్రభుత్వ వైద్య అధికారులు అత్యుత్సాహం చూపుతూ ఈ మధ్య దాడులకు పాల్పడుతున్నారు. దీని అర్థం పేద ప్రజలను కార్పొరేట్ ఆసుపత్రులకు పంపించే కుట్ర తప్ప మరొకటి కాదు. డబ్బు లేని నిరుపేదలు ప్రభుత్వం ద్వారా వైద్యం అందక, కార్పొరేట్ వైద్యం అందుకోలేక చనిపోవడం తప్ప దిక్కులేని పరిస్థితి. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న ఆర్ఎంపి వైద్యులను వేధించటం అనేది దుర్మార్గమైన చర్య. ఎవరైనా ఆర్ఎంపీలు తప్పు చేసి ఉంటే అంతవరకు వారి మీద చర్యలు తీసుకోవాలి తప్ప, మొత్తం ఆరెంపిలను తప్పు బట్టి వారి వైద్య కేంద్రాలను మూసేయడం సరికాదన్నారు.



మండలంలోని నక్కపల్లి సచివాలయం నందు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్‌ను పరిశీలిస్తున్న పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు వీసం, నానాజీ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు వారితో తోపాటు ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, వైకాపా నాయకులు అయినంపూడి బంగార్రాజు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, ఈవో పీవీపీ రాజశేఖర్‌లు ఉన్న దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

# ఆరోగ్యం బాగుంటే ఆస్తులు లేకపోయినా పర్వాలేదు : రాష్ట్ర వైకాపా నేత వీసం



## జగనన్న సురక్షకు విశేష స్పందన

నక్కపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

జీవితంలో మంచి ఆరోగ్యం ఉన్నవాళ్లకు ఆస్తులు లేకపోయినా పరవాలేదని ఆ ఒక్క లక్ష్యంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు ఈ జగనన్న సురక్ష ద్వారా అవగాహన కల్పిస్తున్నారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని నక్కపల్లి సచివాలయం(2) పరిధిలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఎంపీటీసీ వీసం దేవి, ఉప సర్పంచ్ వీసం రాజు, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, ఏవో దెందుకూరు సీతారామరాజు సారధ్యం లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా గుడిచర్ల పిహెచ్‌సి వైద్యాధికారి మురళీ కృష్ణారెడ్డి సమక్షంలో ప్రారంభిం చారు. ముందుగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి, ఆర్థికంగా ఎదగాలనే ఉద్దే



శంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. మంచి ఆరోగ్యం ఉన్నవారు ఆస్తులు లేకపోయినా ఆనందంగా ఉండగలరని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ఆరోగ్య శిబిరంలో చికిత్స చేయించుకున్న వారికి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకొని మరలా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. దేశంలోనే అత్యున్నతమైన ప్రజా సంక్షేమ పథకంలో ఒకటైన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలు నిత్యము సంతోషంతో సంపూర్ణమైన ఆరోగ్యంతో ఎటువంటి ఆర్థిక పరిస్థితులకు లోన్ కాకుండా ఉండాలనే ఏకైక లక్ష్యంతో ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను దేశంలో ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రవేశపెడుతున్నారని అన్నారు. అనంతరం డాక్టర్ మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సుకన్యతో పాటు పలువురు వైద్యులు సిబ్బంది శిబిరంలో హాజరైన వందలాది మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిబిరంలో పిఎసిఎస్ వేంపాడు అధ్యక్షులు ఐనం పూడి బంగారు రాజు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వేంపాడు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, ఎంఈఓ నరేష్, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు అల్లాడ కొండబాబు కోల్నాటి నానాజీ, దుర్గాప్రసాద్, మాజీ వార్డు సభ్యులు దేవరపు వెంకట సత్తయ్య, ఎల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీను, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి పలువురు మండల స్థాయి అధికారులు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు, ఉన్నారు.

# వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వార్డు సభ్యులు

నక్కపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి సచివాలయం రెండు నందు జరిగిన కార్యక్రమంలో సచివాలయ వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజుతో సహా అందరూ పలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, కార్యదర్శి పివిపి రాజశేఖర్‌లు పర్యవేక్షించారు.

# ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం లో భాగంగా శిబిరంలో హాజరైన వారికి డా.మురళి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు అనంతరం ఉచితంగా వారికి అవసరమైన మందులను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వేంపాడు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు, సర్పంచ్ నేతల జయ రత్న కుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, ఎండిఓ శ్రీనివాసరావు, పంచాయతీ ఈవో పివిపి రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వాములు ఉన్నారు.

# జనసేన నాయకురాలు లక్ష్మి శివకుమార్‌కి సత్కారం...



నక్కపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ జనసాని పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు వంగూరి శివలక్ష్మి కుమారి గురువారం ఉద్దండపురంలో పర్యటించారు. ముందుగా దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు ఆ సమయంలో ఆలయ ఆవరణ లో టిడిపి, జనసేన కార్యకర్తలు లక్ష్మీ శివకుమార్‌ని సత్కరించారు. ఆమెతోపాటు దర్శించుకున్న వారిలో గురు భవాని పొడగట్ల వెంకటరమణ ఉన్నారు.

# చీడిక గ్రామం వద్ద ఒకరు హత్య



## దోసలపాడు అగ్రహారంకు చెందిన వ్యక్తిగా గుర్తింపు

నక్కపల్లి, అక్టోబరు 19, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం దోసలపాడు అగ్రహారం గ్రామానికి చెందిన కొల్లి సూరి బాబు (49) అనే వ్యక్తి గురువారం హత్యకు గురయ్యాడు. ఈయన గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ గ్రామానికి ఆనుకుని వున్న చీడిక గిరిజన గ్రామం కొండలకు వెళ్లే ప్రాంతంలో సూరిబాబు మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో సీఐ అప్పన్న, ఎస్ఐ శిరీష సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సూరిబాబు తలపై గాయాలు వుండడంతో హత్యకు గురైనట్టుగా పోలీసులు భావిస్తున్నారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. ఈ సంఘటన చీడిక, దోసలపాడు అగ్రహారం గ్రామాల్లో సంచలనం కలిగించింది. అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నామని సీఐ అప్పన్న, ఎస్ఐ శిరీష చెప్పారు.

# తెగుళ్లు.. నివారణకుపై అవగాహన

యలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



యలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహయకులు ప్రస్తుతం వరి పంటపై వచ్చే పురుగులు. తెగుళ్లు గుర్తించి వాటి నివారణకు ఎటువంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలో వాటిపై యలమంచిలి వ్యవసాయ సహాయ సంచాలకులు రవీ ప్రకాష్, వ్యవసాయ అధికారి మోహన్ రావు సంయుక్తంగా అవగాహనా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొంగళిపురుగు ఆకుమడతలోని నుండి పత్రహరితాన్ని గోకి తినివేయ్యడం వలన ఆకులు తెల్లబడతాయి పోటాకు(బూట్ లీఫ్) దశలో నష్టం ఎక్కువ పిలక దశలో క్లోరోపైరిఫోస్ 20 ఈసీ 2.5మీలీ.లేక ప్రీపనోపాస్ 50 ఈసీ. 2.0మీలీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని చిరుపొట్టదశలో కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 50ఎస్పీ 2.0గ్రాములు లేక ఏసిఫేట్ 1.5గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని గోధుమ వర్ణపు /తెల్ల వీపుమచ్చల దోమలు దుబ్బుల అడుగున నీటి మట్టంపై ఉండి దుబ్బు నుండి రసాన్ని పీలుస్తాయని పైరు సుడులు సుడులుగా ఎండి పోతుందని పిలక దశలో 10నుండి 15పురుగులు ఈనికదశలో దుబ్బుకు 20 నుండి 25పురుగులు నివారణకు ఇథోపేన్ ఫ్రాక్స్ 2.0మీలీ ఏసిఫేట్ 1.5గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని పై మెట్రో జిన్ 0.6 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని పొడతేగులు నివారణకు హేక్షాకోనజోల్ 2మీలీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఆకు ఎండుతెగులు నివారణకు ఎన్ నత్రజని 3నుండి 4 డోసులు పోటాష్ 15నుండి 20 కేజీలు పోటాష్ ఏరువును నాటే ముందు అంకురం ఏర్పడే దశలో వాడాలని బ్యాక్టీరియా ఎండు తెగులు బ్యాక్టీరియా ఆకులోపలకి ప్రవేశించడం వలన అంచులనుండి పసుపు రంగు నీటి డగుమచ్చలు ఏర్ప డుట ఆకుల అంచులనుండి ఎండిపోవును పైవాటి గురించి గ్రామ వ్యవసాయ సహాయకులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి మోహన్‌రావు రూప పాల్గొన్నారు.

# తెరువుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

యలమంచిలి, అక్టోబర్ 19,ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో తెరువుపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యు వి రమణ మూర్తిరాజు, గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ జగన్ అన్న సురక్ష ద్వారా నిరు పేదల ఇంటి వద్దకు వైద్యులు వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షలు ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి ఉచితంగా వైద్యం మందులు అందించడంతోపాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారని అన్నారు. పేదవాడికి అవసర మైన విద్య ఆరోగ్యం సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఏ పథకం పెట్టిన అందరికీ ఉపయో గపడే విధంగా ఉంటుందని అందరు సద్వినియోగపరుచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ,ఎంపీపీ బోదేపు గోవిందు, తాసిల్దార్ రాణి అమ్మాజీ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, ఎలమంచిలి వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్యదొర, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వైసిపి నాయకులు శేఖర్, బాలికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గంధం శివ, సచివాలయం ఉద్యోగులు, వెలుగు ఉద్యోగస్తులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పులపర్తి పద్మరాజుపేట తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

నేడు 132 కెవి లైన్‌లో మరమ్మత్తుల నిమిత్తం యలమంచిలి మండలంలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కే రాజశేఖర్ తెలిపారు. అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయంగా ఉదయం 6 గంటల నుండి తొమ్మిది గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేయబడినని తెలిపారు. పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలో గల పులపర్తి పద్మరాజుపేట బయ్యవరం పురుషోత్తపురం పోతిరెడ్డి పాలెం రుక్మిణీపురం రామభద్రపురం రేగుపాలెం, వెంక నాయుడుపాలెం గ్రామాలకు కొత్త విద్యుత్ లైన్స్ నిర్మాణం కొరకు ఉదయం 8గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడును కావున వినియోదారులు సహకరించవలసిందిగా కోరారు.

# సముద్రంలో బోట్లపై బాబుతో నేను కార్యక్రమం

యలమంచిలి,అక్టోబర్ 19, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం పూడిమడక గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా సముద్రంలో బోట్లపై సీనియర్ నాయకులు మేరుగు బాపు నాయుడు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్దా నాగ జగదీశ్వర్ రావు, ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు రాజన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు, అచ్యుతాపురం మండల అధ్యక్షులు జనపరెడ్డి నరసింగరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పలు చలపతిరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, తెలుగుదేశం పార్టీ నాయకులపై అనేక అక్రమ కేసులు పెడుతున్నారని ఈ చర్యలను ప్రభుత్వం ఉపసహరించుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు, లోకేష్ బాబుకు ప్రజల్లో వస్తున్న మద్దతు చూసి ఈ ప్రభుత్వం ఓర్వలేక జైల్లో పెట్టిందని, చంద్రబాబు నాయుడు త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. నియోజవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం దుర్మార్గం వ్యవహరిస్తుం దని, చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ దేశ విదేశాల్లో ఎంతోమంది వ్యక్తులు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని, ప్రభుత్వం ఎప్పటికైనా కళ్ళు తెరిచి చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు విడుదల చేయాలని, నిజాయితీపరుడైన చంద్రబాబు నాయుడును, అవినీతికి అన కొండైనా జగన్మోహన్ రెడ్డి జైల్లో బంధించి మానసికంగా హింసిస్తున్నారని, చంద్రబాబు నాయుడుకు జైల్లో సరైన సదుపాయాలు కల్పించడంలో, ఆయన ఆరోగ్య విషయంలో ఈ ప్రభుత్వం విఫలం చెం దిందని, వెంటనే చంద్రబాబు నాయుడును కార్పొరేట్ హాస్పిటల్లో చూపించి సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. చంద్రబాబు నాయుడుకు మద్దతుగా శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే ఈ ప్రభు త్వం కావాలని కేసులు పెడుతుందని, త్వరలోనే ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఎంపీటీసీ నర్సిం గరావు, గ్రామ శాఖ అధ్యక్షులు మేరుగు వెంకటరావు,సమ్మింగా లక్ష్మణ, మేరుగు మహేష్, చోడిపిల్లి యర్రయ్య తాత, కోవిరీ బంగారయ్య, ఉమ్మిడి కొండయ్య, యజ్జాల శ్రీ రామ్, సూరద నూకరాజు, మేరుగు తాతాజీ,ధోనీ నూకరాజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగనన్న చేదోడు నాల్గవ విడత లబ్ధిదారులు 3,839

## లబ్ధి రూ.383.90 లక్షలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త



జగననన్న చేదోడు పథకం నాయీ బ్రాహ్మణులకు, రజకులకు, ధర్జీలకు ఎంతో ఉపయుక్తమని, వారు ఆర్థికంగా ఎదగాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న చేదోడు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. గురువారం కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరులో ముఖ్యమంత్రి ప్రారంభించిన నాల్గవ విడత జగనన్న చేయూత కార్యక్రమంలో కలక్టరేట్ సమావేశ మందిరం నుండి కలెక్టర్, బిసి కార్పోరేషన్ అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బిసి సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, వాటి ఫలాలు అర్హులందరూ పొందాలని కోరారు. నాయీ బ్రాహ్మణులు, రజకులు, ధర్జీలకు ప్రతి ఏటా రూ.పది వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించటం గొప్ప విషయమని, ఇప్పటి వరకు నాలుగు విడతలలో రూ.40 వేలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. జిల్లాలో ఈ ఏడాది నాల్గవ విడత కింద 3,839 మంది లబ్దిదారులకు పది వేల రూపాయలు చొప్పున రూ.3,83,90,000లు చెక్కును లబ్దిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందచేసారు. నాలుగేళ్ళలో 9,859 మంది లబ్దిదారులకు రూ. 9,85,90,000లు అందజేయటం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అరకు నియోజక వర్గంలో 881 మంది, పాడేరు నియోజకవర్గంలో 1126 మంది, రంపచోడవరం నియోజక వర్గంలో 1832 మంది లబ్ది పొందారని వివరించారు. అందులో నాయీ బ్రాహ్మణులు 202 మంది, రజకులు 301 మంది, ధర్జీలు 3,336 మంది ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పోరేషన్ ఎఇఓ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధనకై నిరవధిక దీక్షలు: యుటిఎఫ్

పాడేరు,అక్టోబర్19,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పాత పెన్షన్ సాధనకై అల్లూరి సీతారామరాజు జిల్లా-పాడేరు లోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరవధిక దీక్షలను జిల్లా సహా అధ్యక్షులు సి. హెచ్.నాగేశ్వర రావు చేతుల మీదుగా దీక్ష ను గురువారం ప్రారంభించారు దీక్షలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు వై.విల్సన్ బాబు, వి.మహేశ్వరరావు, కె.రఘునాథ్, పి.దేముడు చేపట్టారు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అప్పలనర్స సిపిఎస్ ఇవి. జిల్లా అధ్యక్షుడు ఈశ్వర రావు, ఆర్థిక కార్యదర్శి ఎస్.లోహిత్ సంఘీభావం ప్రకటించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా, మండల నాయకులు కె.ఆంద్రేయా, విశ్వరాజు ఎం.బాబురావు, జె.సత్యనారాయణ, ఎస్.కన్నయ్య, జి.ప్రసాద్,బి. కమల కుమారి, సీసాగోపి, ఎస్.కర్రిబాబు, ఎస్.బాల కృష్ణ, ఎం.రామకృష్ణ, జి.సతీష్, ఎం.మోహాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు దేవులపల్లి అమర్ పర్యటన



పాడేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఈ నెల 20, 21 తేదీలలో జాతీయ మీడియా, అంతర్ రాష్ట్ర వ్యవహారాల సలహాదారు (కేబినేట్ మినిస్టర్ ర్యాంక్) దేవులపల్లి అమర్ అరకులో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 20వ తేదీ ఉదయం 9గం.కు విశాఖపట్నంలో బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు అరకు చేరుకుంటారని, స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రామలో పాల్గొని రాత్రి బస చేస్తారని తెలిపారు. మరుసటి రోజు ఉదయం స్థానిక కార్యక్రమాలలో పాల్గొని మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటారని వివరించారు.

# భూముల మ్యూటేషన్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు అక్టోబరు 19, ప్రభాతవార్త

భూముల మ్యుటేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో భూముల రీ సర్వే, ఓటరు జాబితా తయారీ, డీ ఫారం పట్టాల పంపిణీ, పి.ఎం.కిసాన్, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం పంపిణీపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విఆర్ఓలు, సర్వేయర్లు బృందంగా పని చేసి భూముల రీ సర్వే సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారం 8 రికార్డులు పరిశీలన, 9(2) నోటీసుల పరిశీలన పక్కాగా చేయాలని సూచించారు. జనన, మరణాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలో 33 వేల మంది పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు లేవని అన్నారు. ఇప్పటికే మంజూరు చేసిన జనన ధృవీకరణ పత్రాల పంపిణీ ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు. 600 మ్యుటేషన్లు పెండింగ్ ఉన్నాయని మ్యుటేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన ఫారం 6,7,8 దస్త్రాలను పకడ్బందీ గా తయారు చేసి నిర్వహించాలన్నారు. మృతి చెందిన ఓటర్ల వివరాలు నమోదులో లోపాలు ఉండకూ డదని అన్నారు. ఎన్నికల పరిశీలకులు వచ్చినపుడు పక్కాగా వివరాలను చూపించవలసి ఉంటుంద న్నారు. ఈ-క్రాప్ బుకింగ్ శత శాతం పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లాలలో 96 శాతం ఈ క్రాప్ బుకింగ్ చేసారని, రెవెన్యూ అధికారులు, వ్యవసాయాధికారులు సమవ్యయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అడ్డతీగల, హుకుంపేట, అనంతగిరి, అరుకు వ్యాలీ, ముంచింగ్‌పుట్టు తహ శీల్దారులు, వ్యవసాయాధికారులు ఈ క్రాప్ బుకింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వేగంగా పూర్తి చేయాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతీ రైతుకు పి.ఎం. కిసాన్ అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రతీ నెలా సకాలంలో నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని చెప్పారు. నిత్యావసర సరకులు పంపిణీ లో జాప్యం చేయకుండా రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ, పిఓ వి.అభిషేక్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నంద్, 22 మండలాల తహశీల్దారులు, సర్వే అధికారులు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి ఉపాధ్యక్షులు సుబ్బన్నకు సత్కారం

నర్సీపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన మీసాల సుబ్బన్నను గురువారం నర్సీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. మీసాల సుబ్బన్న స్వగృహంలో నర్సీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సుబ్బన్న కలిసి అభినందనలు తెలియజేసిసన్మానించారు.

## జీతాలు ఇవ్వకుండా వర్కర్ల శ్రమ దోపిడీ



విజయనగరం అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

జీతాలు ఇవ్వకుండా వర్కర్ల శ్రమ దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పెస్టికంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్లు తదితర కాంట్రాక్టు వర్కర్లకి సక్రమంగా జీతాలు, పిఎఫ్ డబ్బులు చెల్లించకుండా శ్రమని దోచుకుంటున్న కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో పెట్టి తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల్లో అన్ని ఆసుపత్రుల్లో నల్లబ్యాడ్జీలు ధరించి రెండు గంటల పాటు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టాలని యూనియన్ జిల్లా సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఉదయం విజయనగరంలో ప్రభుత్వ సర్వజన, ఘోషాసుపత్రిలలో నిరసన కార్యక్రమం జరిగింది. రానున్న రోజుల్లో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరంగా చేస్తామని అశోక్ హెచ్చరించారు. తదుపరి జరగబోయే పరిస్థితులకి మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## నటనలో తండ్రికి తగ్గ తనయుడు బాలయ్య : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త



నటనలో బాలయ్య తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి సినిమా గురువారం ఎస్.కోటలోని శ్రీనివాస సినిమాహాల్లో విడుదలైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ళ సినిమాహాల్ వద్ద ముందుగా కేక్‌కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భగవంత్ కేసరి సినిమా అద్భుతంగా తీశారని ఇందులో బాలయ్య మంచి నటనను ప్రదర్శించాడని నటనలో తండ్రికి తగ్గ తనయుడుగా బాలయ్య నిరూపించుకున్నాడని ఆమె తెలిపారు. కుటుంబం సమేతంగా ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలని కోళ్ళ తెలిపారు. అలాగే ఈ సినిమాలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు ఈ సందర్భంగా కోళ్ళ అభినందనలు తెలిపారు. రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలరాప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, టీడీపీ నేతలు కె.ఈశ్వరరావు, సి.హెచ్.కిరణ్, ఎ.వెల్లయ్య, వాణాద బాలు, బ్రహ్మాజీ, పెదగాడ రాజు, అనిల్, రమేష్, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వర్షాభావాన్ని తట్టుకునే చర్యలు చేపట్టాలి

పాచిపెంట, అక్టోబర్ 19 ప్రభాతవార్త



రైతులు వర్షాభావాన్ని తట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో గత వరదై రోజులుగా వర్షాలు లేకపోవడం వల్ల మెట్టు పంటలు వర్షాభావ ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందని రైతులు తగు చర్యలు చేపట్టడం ద్వారా పంటలను రక్షించుకోవచ్చని వ్యవసాయాధికారి అన్నారు. పి.కోనవలస రైతుభరోసా కేంద్రం పరిధిలోగల పంటలను పరిశీలిస్తూ రైతులకు పలు సూచనలు జారీ చేశారు. వరిపంట వర్షాభావానికి గురయ్యే పంటపై రెండు శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేసుకోవడం ద్వారా పది రోజుల పాటు పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. ఎండ వేడిమికి దోమపోటు, పాముపొడ తెగులు ఉధతి ఎక్కువగా ఉండని ఆర్.జి.ఎల్ 2537, సాంబమసూరి రకాలు నీటిని తట్టుకోలేవని నివారణ చర్యలుగా ఇమిడా క్లోప్రిడ్, డయో పెర్మెత్రిన్, చెస్, అప్పుడే వంటి మందులతో వంటి మందులలో ఒకదానిని సాఫ్ లేదా హెక్సా పత్తి పంట వర్షాభావానికి గురయ్యే పత్తి పంటపై మళ్లీకి ఐదు గ్రాముల లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని, రెండు శాతం యూరియా ద్రావణాన్ని ఫిజికల్ చేసుకోవాలని సూచించారు. వర్షాభావానికి రసం పీల్చు పురుగులు ఉధతి ఎక్కువ అయ్యే అవకాశం ఉందని నీటి నివారణకు ఎసిటమిప్రిడ్ లేదా థయో మెథాక్సామ్ లో ఒకదానిని 0.4 గ్రాములు ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిఎ నాగమని, రైతులు పాల్గొన్నారు.

## 424 మందికి ఆరోగ్య తనిఖీలు

కొత్తవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త



కొత్తవలస పిహెచ్‌సి పరిధిలో మంగళపాలెం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్య శిబిరంలో 424 మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ వర్మ, డాక్టర్ సీతామహలక్ష్మి తెలిపారు. సర్పంచ్ బి దుర్గ, ఎంపిటిసిలు శెట్టి నాగమని, వైసిపి నాయకులు అనిల్, శెట్టి శ్రీను, ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సెక్రటరి జి హైమావతి తెలిపారు. జగనన్న సురక్ష క్యాంపుకి ముఖ్య అతిథిగా ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి విద్య వైద్యానికి ప్రాముఖ్యత ఇచ్చారని, నిరుపేద ప్రజలకి ఇంటి వద్దకే వైద్య పరీక్షలు, వైద్య సేవలు మందులు, స్పెషలిస్టు డాక్టర్ల సేవలు అందివ్వడం జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నవరత్నాలతో పాటు అభివద్ధి సంక్షేమం చేయడం ముఖ్యమంత్రికి దూరపి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోపమ్మ, జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడు బాబు, ఎంపిడిఒ వై. పద్మజ, మాజీ ఎంపిపి జె.శివ, మండల వైసిపి నాయకులు మిలాక్షి అప్పారావు, మాజీ ఎంపిపి శివ, వైసిపి నాయకులు టిప్పు, డి.జి రమేష్, ఎంఇఒ బి.శ్రీనివాసరావు, వైద్య శిబిరాలను అంగన్వాడీ ఫుడ్ స్టాల్స్ సందర్శించారు. డాక్టర్ తనికి చేసే గది తదితరులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అర్బన్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార ప్రదర్శన

సాలూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఉన్న గర్ల్స్ హైస్కూల్లో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించగా అందులో భాగంగా అర్బన్ ఐసిడిఎస్ అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలకు పోషకాహారం అందించే వివిధ రకాలైన వంటకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, గర్భిణీల కోసం ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు ద్వారా బాలింతలు, గర్భిణీలు, ప్రీ స్కూల్ పిల్లలకు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని అభినందించారు. అనంతరం గర్భిణీలకు చైర్‌పర్సన్ చేతుల మీదుగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ అధ్యక్షురాలు బలగ రాధ, సూపర్వైజర్లు భారతి, కార్యకర్తలు సూర్యకళ, పద్మజ, జ్యోతి, పార్వతి, పద్మ పాల్గొన్నారు.

## మద్యం సీసాలతో మహిళ అరెస్టు

శృంగవరపుకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఎస్.కోట మండలంలోని అలుగుబిల్లి గ్రామంలో ఎస్ఈబి సి.ఐ ఎస్.దర్శా రావు ఆధ్వర్యంలో గురువారం బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించి ఒక మహిళను అరెస్టు చేశామని ఎస్ఈబి ఎస్.ఐ ఎస్.రమ్యశ్రీ తెలిపారు. అరవికోటకొండ గ్రామంలో బెల్ట్‌షాపు నడుపుతున్న గ్రామానికి చెందిన ముంత పాపమ్మ మద్యం సీసాలు అమ్ముతూ నిర్వహిస్తుండగా అరెస్టు చేశామన్నారు. ఆమె వద్ద నుంచి 41 ఎ నోటీసులు జారీ చేసి పాపమ్మను విడుదల చేశామని ఆమె తెలిపారు. ఎవరైనా అక్రమంగా బెల్ట్‌షాపును ఏర్పాటు చేసి, నాటుసారా విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ రమ్యశ్రీ హెచ్చరించారు. ఎస్ఈబి సిబ్బంది ఎస్.కె.పత్రర్, టిప్రసాద్, వి.ప్రమీల, పుష్పలత, కె.మౌనిక పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసం జగనన్న సురక్ష

గుర్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త



సంపూర్ణ ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష దోహదం చేస్తుందని దీన పౌండేషన్ అధినేత బొత్స సందీప్ వెల్లడించారు. గురువారం మండలంలోని పేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అక్కడ సురక్ష క్యాంపు పనితీరు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పేదవారికి ఉన్నతమైన వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశ్యమన్నారు. దీనిలో భాగంగా ఈ రోజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మనం ముందుకు తీసుకువచ్చారని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి పేదవారికి కూడా ఉచిత వైద్యం అందించాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందని ఈ సువర్ణమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, స్థానిక వైద్య సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెట్టంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, వైస్ ఎంపిపి ప్రతినిధి అంబళ్ల చిన్నారావు, డిఎల్‌డిఏ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, తెట్టంగి పిఎసిఎస్ చైర్మన్ రవిబాబు, గ్రామ సర్పంచ్ జమ్ము అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేపాడ మండల సమావేశం

వేపాడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

వేపాడ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డి.సత్యవతి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ బి.ఎస్.కె.ఎస్ పట్నాయక్ తెలిపారు. ఈ సమావేశానికి శాఖాపరమైన సమాచారంతో అన్ని శాఖాధికారులు హాజరు కావాలన్నారు. అలాగే సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు అందరూ హాజరు కావాలని కోరారు.

## విశ్రాంత అధ్యాపకుడి ఔదార్యం

గరుగుబిల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



తోటపల్లిలో నిర్మాణంలో ఉన్న జట్టు ట్రస్టు భవన నిర్మాణాలకు తనవంతు సాయంగా ఐదు లక్షల రూపాయలు విరాళం ఇచ్చి తన గొప్ప ఔదర్యాన్ని చాటుకున్నారు. పార్వతీపురంలో నివాసముంటున్న విశ్రాంత అధ్యాపకుడు శ్రీ పాల్తేరు సూర్యప్రకాశరావు తన కుటుంబ సభ్యులతో కలిసి తోటపల్లి జట్టు ట్రస్టుకి వచ్చి, సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ డి. పారినాయుడుకి విరాళం అందించారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం నిజాయితీగా పని చేస్తున్న ట్రస్టుకి విరాళం ఇవ్వాలని తన భార్య బతికి ఉన్నపుడ్డఏ నిర్ణయించుకున్నానని, ఆమె ఆత్మశాంతి కోసం ఈ రోజు ఈ విరాళం ఇస్తున్నట్లు ప్రకాశరావు ప్రకటించారు. పారినాయుడు మాట్లాడుతూ ఒక సాధారణ విశ్రాంత ఉపాధ్యాయుడు ఇంత పెద్ద మొత్తం విరాళంగా ఇవ్వడం తనకెంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. కుటుంబ సభ్యులందరూ వచ్చి ఈ విరాళాన్ని తెచ్చి ఇవ్వటం వారి గొప్ప మనసుకు నిదర్శనమన్నారు. జట్టు ట్రస్టు తరపున హదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజల ఆరోగ్యమే జగనన్న సురక్ష కార్యక్రమం



దత్తిరాజేరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

దత్తిరాజేరు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్షా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని సచివాలయ కన్వీనర్ నేతేటి వెంకటరమణ అన్నారు. మండలంలోని గడసాం గ్రామ పంచాయతీలో జగనన్న సురక్షా కార్యక్రమం సర్పంచ్ నేతేటి దీపిక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యస్త్రమానికి సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలందరూ వాళ్లకి ఉన్నటువంటి సమస్యలకు డాక్టర్లకు చూపించుకుని మెరుగైన వైద్యం అందించేలా వైద్యం చేయాలని డాక్టర్లును కోరారు. ఈ మేరకు 600 ఒపిలు వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ప్రజలందరికీ ఉచితంగా మందులను అందజేశారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ ద్వాఅర ఆన్‌లైన్ చేసుకోవాలని అన్నారు. కంటి సమస్యలు ఉన్నవారికి కంటి వైద్యం చేసి కళ్లద్దాలను ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఇద్దరు ఎం.డి డాక్టర్లు డాక్టర్లు ఆనంద్‌కుమార్, సంతోషిరూప, సతీష్ డాక్టర్ గ్రామ పెద్దలు అప్పలనాయుడు గణపతి పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం

మెంటాడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని కొండలింగాలవలస గ్రామపంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీలో ఉన్న ప్రజలందరూ తమకున్న సమస్యలను డాక్టర్లకు చూపించుకుని మెరుగైన వైద్యం అందించేలా మండల ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు సూచించారు. ఈ మేరకు వంద ఓపిలు వచ్చినట్లు తెలియజేశారు. ప్రజలతో ప్రతి టేబుల్ వద్దకు వెళ్ళి పరిశీలన చేసి జగనన్న సురక్ష ఈ కార్యక్రమంలో మెరుగైన వైద్యం ప్రజలందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటుంది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ అందరూ డౌన్‌లోడు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమానికి విచ్చేసిన వైస్ ఎంపిపిలు, నాయకులు వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బది వాలంటీర్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీకి ఇదే ఆఖరు ఎన్నిక

రామభద్రపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని టీడీపీ కార్యాలయంలో బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి బేబినాయన అధ్యక్షతన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జిరగింది. ఈ సందర్భంగా బేబినాయన మాట్లాడుతూ ఇదే ఆఖరి అవకాశం వైసిపికి యాప్ రాష్ట్ర ప్రజలు అందరూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. దుష్ట పరిపాలన సాగిసున్తన్న వైసిపిని ఇంటికి పంపిస్తున్నామన్నారు. ఇది ప్రజల అక్రందన ఆవేశం అక్రమంగా నీతిపరుని అరెస్టు చేసి తప్పుడు మనుషులు, తప్పుడు సాక్ష్యాలు పెట్టి నీతిపరుని నిర్బంధించారు. ఇది వైసిపికి శాపమేగాని రక్షణ కాదన్నారు. ఈ సమావేశంలో మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరై నినాదాలు చేశారు.

## బ్రహ్మాస్త్రం తయారీపై ఒమ్మిలో అవగాహన కార్యక్రమం

నెల్లిమర్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని ఒమ్మి గ్రామంలో ప్రకతి వ్యవసాయం పద్ధతిలో బ్రహ్మాస్త్రం తయారీ చేశారు. ప్రకతి వ్యవసాయ కార్యకర్త గాయత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బ్రహ్మాస్త్రం పదార్థాం ఉపయోగించి వరిలో వచ్చే ఆకు ముడత పురుగు, పచ్చ పురుగు నివారించుకోవచ్చని ఆమె తెలిపారు 15లీటర్ల ఆవు మూత్రం, వేప ఆకు, జిల్లేడు, సీతాఫలం ఆకు, బొప్పాయి ఆకు, జామ ఆకులను చెరో 2 కిలలో వంతున తీసుకుని ముద్ద చేసి మరగించాలని ఆ రసాన్ని వంద లీటర్ల నీటిలో 5 లీటర్లు కలిపి పిచికాచీ చేసుకోవాలని ఆమె సూచించారు. ఒమ్మి గ్రామానికి చెందిన అంబళ్ల సూరిబాబు ఈ బ్రహ్మాస్త్రాన్ని తయారు చేయించుకున్నారు.ఐసిఆర్‌పిసి అంబళ్ల రామలక్ష్మి, కష్ణ, దుర్గారావు, లక్ష్మి పాల్గొన్నారు.

## ఇఓపిఆర్‌డి భానోజీరావుకు ఘనంగా వీడ్కోలు సత్కారం

నెల్లిమర్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుదీర్ఘ కాలం పాటు ఇఓపిఆర్‌డిగా పనిచేసి అనకాపల్లి మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ అయిన హెచ్.భానోజిరావుకు స్థానిక మండల పరిషత్ అధికారులు, సిబ్బంది, కార్యదర్శులు గురువారం ఘనంగా బదిలీ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గిడుతూరు రామారావు చేతుల మీదుగా భానోజిరావుకు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామారావు మాట్లాడుతూ అంకిత భావంతో సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు ఆదరణ ఉంటుందని అన్నారు. భానోజిరావు ఈ మండలంలో ఉత్తమ సేవలు అందించి ప్రశంసలు అందుకున్నారని అన్నారు. ఎఒ పుష్పతో పాటు కార్యాలయ ఉద్యోగులు , పంచాయితీ కార్యదర్శుల సంఘం నాయకులు యర్ర రమణ, యడ్ల రమణ, రామ్‌జీ, భాస్కరరావు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే మెరుగైన వైద్య సేవలు : ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక

గజపతినగరం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ప్రజల వద్దకే వైద్యాన్ని తీసుకువచ్చామని, సదిన్వనియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అన్నారు. మండలంలోని మరుపల్లిలో గురువారం ఆమె జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రోగులతో మాట్లాడారు. నైపుణ్యం గల వైద్యులను శిబిరాలకు తీసుకువచ్చి మెరుగైన వదన సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనేదే తమ వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గెద్ద దమయంతి, సర్పంచ్ రామలక్ష్మి, వైసిపి నాయకుడు బెల్లాన త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స



సీతంపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

స్థానిక ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్సను గురువారం నిర్వహించారు. ఏరియా ఆసుపనన్రతి సూపరెండెంట్ డా.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొత్తూరు మండల కడుమ గ్రామానికి టి ఉష అనే మహిళకు ఈ శస్త్రచికిత్స నిర్వహిం చారు. గడచిన కొంతకాలంగా అంబులికల్ హెర్నియాతో బాధపడుతున్న మహిళకు హెర్నియాను శస్త్రచికిత్స నిర్వహించి తొలగించడం జరిగిందని సూపరెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ అరుదైన శస్త్రచికిత్సను తొలిసారి ఈ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్జరీలో ఎనస్థిషియా వైద్యాధికారి జోయల్ రత్నాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శిక్షణలు

సీతంపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త



సవరభాషాలో వాలంటీర్‌లకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. గురువారం స్థానిక గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను డిడి మంగవేణి పరిశీలించారు.ఈ సందర్భంగా జిపిఎస్ పాఠశాలల విద్యార్థులకు పరిసరాల విజ్ఞానం టెక్ట్స్‌బుక్స్‌లోని పదాలను సవర భాషాలో చెప్పి నేర్పించేందుకు భాషా వాలంటీర్‌లు తయారుచేసిన టిఎల్ఎం మెటీరియల్స్‌ను పరిశీలించారు. శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని వాలంటీర్‌లకు డిడి సూచించారు.ఈ శిక్షణా తరగతుల్లో డిప్యూటి డిఇఒ లిలీన్లరాణి, ఏఎంఒ కోటిబాబు,పిఎంఆర్‌సి సిబ్బంది ఉన్నారు.

# విజయనగరం వార్త

## ఆరోగ్యశ్రీ వివరాలు సరిచూసుకోండి : ఎంపిడివో గీతాంజలి

సీతంపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని ఆరోగ్య శ్రీ లబ్ధిదారులు వారి వివరాలు సంబంధిత వాలంటీర్‌ల సహాయంతో లాగిన్ అయి పరిశీలించుకోవాలని మండల ఎంపిడివో గీతాంజలి తెలిపారు.దీనికి సంబంధించి గురువారం వివరాలను వెల్లడించారు.మండలంలో 14893 ఆరోగ్య శ్రీ కార్డులు ఉన్నాయని, ఇంకా లాగిన్ చేసుకోని వారు వాలంటీర్‌ల సహాయం వివరాలు పరిశీలించుకోవాలని సూచించారు.

## అందరికి ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మెరుగైన సేవలు అందించే అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి 1 జగనన్న ఆరోగ్య శురక్షా శిభిరాలను ఏర్పాటు చేసారని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. మండలంలో కలవరాయి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిభిరాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూసిఎం ప్రజలలో ఆరోగ్యప్రధాతగా నిలిచారని అన్నారు. ఆరోగ్యసురక్షా ద్వారా సుమారు ఏడురకాలవ్యాదులకు ఉచితంగా చికిత్సచేయబడతాదని అన్నారు. ఆనారోగ్యం బారిని పడినవారు ఉచిత వైద్కసేవలు అందు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొత్స నటరాజ్, ఎంపిడిఓ రవికుమార్ కార్యదర్శి గోపాలకష్ణా తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన

భోగాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ జనసేన టీడీపీ సమన్వయ కమిటీ నీ జనసేనపార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ప్రకటించడం జరిగింది. అయితే ఈ కమిటీలో ఉత్తరాంధ్ర నుంచి పడాల అరుణమ్మ చోటు దక్కింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు లోకం మాధవి ఆధ్వర్యంలో విజయఎగరం జిల్లా నాయకులు లోకం ప్రసాద ఈ రోజు వారి స్వగహం నందు కలిసి వారికి శాలువతో సత్కరించి, ప్రత్యేక కతజ్ఞత అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర ప్రాంతంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసి జిల్లాలో జనసేన పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని ఆశిస్తున్నామని తెలియజేశారు. నెల్లిమర్ల నియోజకవర్గ మండల అధ్యక్షుడు, సీనియర్ జనసేన నాయకులు వీర మహిలలు జనసైనికులు పాల్గొన్నారు.

## రామనామస్మరణతో మార్మోగిన ఎల్.కోట శ్రీ సీతారామాలయం

లక్కవరపుకోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీలోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా గురువారం లింగంపేట భజన బందం ఆధ్వర్యంలో హేరే రామ సంకీర్తన అర్థ ఏకాహం ఏర్పాటు చేయగా సుమారు 200 మంది భజన బందం సభ్యులు రామ భక్తులు పాల్గొని రామ నామ ఆలాపన చేశారు. హరే రామ హరేకష్ణ నామ జపంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రామనామ స్మరణతో ఎల్‌కోట రామాలయ పరిసరాలన్నీ మార్మోగాయి. చిన్న పెద్ద అంటూ పాల్గొని భక్తి శ్రద్దలతో రామనామాన్ని ఆలసట లేకుండా పటిస్తూ భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. ఉదయం మహలక్ష్మి అవతారంలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు హోం వేదపండితులు ఆక్కా జోష్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో భక్తులు నిర్వహించగా పూజల అనంతరం రామనామ సంకీర్తనలు భజనలతో శ్రీ సీతారామ ఆలయం మార్మోగింది భజన బందానికి భోజనాలు ఏర్పాటు శ్రీహరి శర్మ శ్రీనాదుడు పెదబాబు ఏర్పాటు చేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శం : జెడ్పీటీసీ శ్రీనివాసరావు

మక్కువ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండల కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం జరిగింది. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు వైఎస్సార్‌సిపి మండల నాయకులు మావుడి రంగునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన సేవలను పరిశీలించి రోగులకు వైద్య సిబ్బంది చికిత్స చేసి పని తీరును అడిగి జడ్పీటీసీ తెలుసుకున్నారు. అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండని జడ్పీటీసీ అన్నారు. ఈ కార్యక్రమంలో మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు హరికష్ణ కిరణ్ కుమార్, రెడ్డిన ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు వైద్య సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజ్యాంగం అమలులో ఉందా : అశోక్ గజపతిరాజు

విజయనగరం అర్బన్,అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఈ రాష్ట్రంలో రాజ్యాంగం అమలులో ఉందా అని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు ప్రశ్నించారు. కోట జంక్షన్ వద్ద గణపతినీడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నీ కోసం దీక్షబూని సాగుతాం చంద్రన్నా పేరిట జరిగిన కార్యక్రమంలో అశోక్‌గజపతిరాజు పాల్గొని గాంధీ బొమ్మకు, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రశ్నిస్తే ఎవరినైనా జైల్లో పెడుతున్నారని ఆరోపించారు. వైసిసి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తోందన్నారు. గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సుదీర్ఘకాలంపాటు అభివద్ధి పథంలో నడిపించి జాతీయ స్థాయిలో గొప్ప ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందిన టీడీపీ అదినేత చంద్రబాబును నలభై రోజులుగా జైలుల్లో పెట్టడం అమానుషమని అన్నారు. దేశ రాష్ట్రపతి, ప్రదానమంత్రి ఎన్నికల్లో కీలక భూమికి పోషించిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. తెలుగుదేశంపార్టీ జిల్లా అద్యక్ష, కార్యదర్శులు కమిడి నాగర్జున, ఐవిపిలు రాజులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతోందన్నారు. ఈ రాష్ట్రలో అభివద్ధి పరిపాలన జరగడం లేదని, రాష్ట్ర అధోగతిపాలై పోయిందని మంత్రులు, ఎమ్మెల్యేలు చంద్రబాబుకు తెలుగుదేశంపారీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ కారస్యక్రమంలో టీడీపీ జిల్లా న్యాయ విభాగం అద్యక్షుడు ఉపాధ్యాయులు రవిశంకర్, కర్రోతు నరసింగరావు, కార్నొన రాజ్యలక్ష్మి, పద్మ, కిలాన పార్వతి, పత్తిగిల్ల సూర్యకుమారి, సి.హెచ్ సుహసిని, గొలగాని సరేంద్ర, మాడుగుల భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సరస్వతి మృతి

దత్తిరాజేరు,అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని కన్నాం గ్రామ సర్పంచ్ సన్యాసినాయుడు భార్య సరస్వతి (63) ముడుదాం గ్రామం హైవేపై వెళుతుండగా కారు ట్రాక్టర్‌ని గట్టిగా డీ కొట్టడంతో సరస్వతి అక్కడికక్కడే మృతి చెందింది. గురువారం ఈ సంఘటన జరిగింది. సర్పంచ్ సన్యాసినాయుడుకు గాయాలు కావడంతో 108లో ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. ప్రమాదం జరిగిందని విషయం తెలియడంతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కరణం శివరామకష్ణ వెంటనే వెళ్లి మృతి చెందిన సరస్వతికి సంతాపం తెలిపారు. సర్పంచ్‌ని ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు. తల్లి చనిపోయిన వార్త వినగానే పిల్లలు కన్నీరు మున్నీరు కుటుంబ సభ్యులు గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## బీజేపీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

గజపతినగరం, అక్టోబర్ 19 ప్రభాతవార్త




బిజెపి పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు దంతినాడ అప్పలాచారి అన్నారు. గజపతినగరంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన తరగతులను పార్టీలో చేర్పించడంతో పాటు వారి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. పార్టీ నియోజక వర్గ కన్వీనర్ దేవర ఈశ్వరరావుతో పాటు పార్టీ మడల అద్యక్షుడు ఏడు కొండలు, బోడి రామకృష్ణ, జిల్లా కిసార్ మోర్చా ఉపాధ్యక్షుడు కొరటాన రామారావు, నారాయణరాజు తదితరులు పాల్గొన్నార

# అమ్మవారిని తీర్చిదిద్దిన మహిళా శిల్పకారులు

కోల్‌కత్తా..దసరా ఉత్సవాలకు పెట్టింది పేరు. ఇక అక్కడి కుమర్‌తులి ప్రాంతం.. దుర్గామాత విగ్రహాల తయారీకి కేరాఫ్ అడ్రస్. సాధారణంగా విగ్రహాల తయారీ అంటే పురుషులే ఎక్కువగా కనిపిస్తారు. కానీ దుర్గామాత విగ్రహాలకు నెలవైన ఈ ప్రాంతంలో అరుదుగా కొందరు మహిళలూ తారసపడతారు. అయితే కుటుంబ నేపథ్యం ఉన్నా వీరు ఈ రంగలోకి రావడం అంత సులభం కాలేదు. మహిళలన్న కారణంతో వీరిని విగ్రహ తయారీకి అనుమతించలేదు. అయినా వివక్షను బద్దలుకొట్టుకొని మరీ ఈ రంగంలోకి అడుగుపెట్టి ఈ అతివలు.. తమ స్వస్తాలతో అమ్మకు అందమైన రూపమిస్తున్నారు. దేశంలోనే కాదు.. వీరి కళానైపుణ్యం విదేశాలకూ పాకింది.



అందుకే ఏటికేడు వివిధ రాష్ట్రాల నుంచే కాదు విదేశాల నుంచీ ఆర్డర్లు అందుకుంటున్నారు. మరి, ఈ దసరా ఉత్సవాల సందర్భంగా తమ స్వహస్తాలతో అమ్మవారిని తీర్చిదిద్దిన ఆ మహిళా శిల్పకారుల గురించి ప్రత్యేక కథనం తెలుసుకుందాం...

**ఒక్క రోజు గడువిచ్చారు......** దుర్గామాత విగ్రహాల తయారీలో నిమగ్నమైన తన తండ్రిని చూస్తూ పెరిగింది మాలాపాల్. ఈ క్రమంలో తానూ ఈ కళపై ఇష్టం పెంచుకుంది. ఈ మక్కువ తోనే ఒక్కోసారి విగ్రహతయారీ నేర్చుకుందామని మర్క్‌షాకి వెళ్లడానికి ప్రయత్నించేది మలా. కానీ మహిళ అన్న ఒకే ఒక్క కారణంతో ఆమెను వర్క్‌షాప్‌లోకి వెళ్లనిచ్చేవారు కాదు ఆమె కుటుంబ సభ్యులు. ఇరుగుపొరుగు వారు. అయినా ఆమె వెనకడుగు వేయలేదు. అయితే అంతలోనే ఆమె తండ్రి అనారోగ్యంతో కన్నుమూయడంతో తన సొదరుడితో కలిసి వర్క్‌షాప్ బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించు కుందామె. ఒకసారి ఒక వ్యక్తి తమకు ఒక్క రోజులోనే విగ్రహం తయారుచేసివ్వమని అడిగారు. కాస్త కష్టమే అయినా దాన్నే నేను సవాలుగా తీసుకున్నా. అనుకున్న సమయానికి అనుకున్నట్లుగా విగ్రహం తయారుచేసిచ్చా. విగ్రహ తయారీ మరింత అందంగా కుదరడంతో అందరికీ నా పనితనం అర్థమైంది. అప్పటిదాకా నన్ను విమర్శించిన వారూ ప్రోత్సహించడం ప్రారంభించారు. అంటోన్న మాలా.. ప్రస్తుతం అమ్మవారి విగ్రహాల్ని వినూత్నంగా తీర్చిదిద్దుతున్నారు.

**ఇంటికి పెద్ద కొడుకై.....** కుమర్‌తులి ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన దుర్గామాత విగ్రహ తయారీ కళాకారుల్లో హేమంత్ కుమార్ పాల్ ఒకరు. అయితే తన తర్వాత తన ఇద్దరు కొడుకులకు ఇందులో శిక్షణ ఇవ్వాలనుకున్నారాయన, కానీ వారికి ఆసక్తి లేకపోవడంతో తన కూతురు చీనాపాల్‌ని అడిగి చూశారు. అలా నాన్న కోరిక మేరకు స్కూల్ మానేసి ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె. గత పాతికేళ్లుగా ఒంటి చేత్తో ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మరోవైపు పెద్ద కొడుకుగా కుటుంబ బాధ్యతల్నీ తానే మోస్తున్నా నంటున్నారామె. 1994లో నాన్న పోయాక పూర్తి స్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టా. అయితే అంతకంటే ముందు తరచూ స్టూడియోకొచ్చి నాన్న తయారుచేసిన పాత విగ్రహాలు పరిశీలించే దాన్ని. మట్టి ముద్ద తయారుచేయడం దగ్గర్నుంచి.. ముఖం, ఇతర శరీర భాగాల తయారీ గురించి నేర్చుకున్నా. మొదట్లో నాన్నలా విగ్రహాల్ని అందంగా తీర్చిదిద్దగలనా అన్న సందేహం కలిగింది. కానీ రాన్రానూ ఈ భావన పూర్తిగా తొలగిపోయింది. అయితే ఈ విగ్రహాల తయారీలో పలు సవాళ్లూ ఉన్నాయి. ఒక్కోసారి డేట్స్ కుదరకపోవడం, కస్టమర్లు పెట్టిన గడువు తేదీ దగ్గరపడడం, వర్షాకాలంలో విగ్రహాలు తేమకు పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవడం..ఇవన్నీ క్రమంగా అధిగమిస్తూ ముందుకు సాగా. ఇక ఈ వృత్తిలోకొచ్చిన తొలినాళ్లలో కొంతమంది.. ఆడవాళ్లు దేవతామూర్తుల్ని తాకకూడదు. మగాళ్లలా ప్రతిమను అందంగా తీర్చిదిద్దలేరు. అన్న మాటలు వినిపించేవి. కానీ అవన్నీ నేను పట్టించు కోలేదు కాబట్టే పాతికేళ్లుగా ఈ రంగంలో రాణించగలుగు తున్నా.. అంటోన్న చీనా.. ఎత్తైన విగ్రహాల్ని కూడా మట్టి, వెదురు.. వంగటి సహజసిద్ధ మైన పదార్థాల తోనే తయారు చేస్తున్నట్లు చెబుతున్నారు. దుర్గామాత విగ్రహాలే కాదు.. గణ పతి, ఇతర దేవతా మూర్తుల విగ్రహాలూ ఆమె చేతిలో రూపొందు తున్నాయి. తన శిల్పకళా నైపుణ్యాలకు గుర్తింపుగా పలు అవార్డులు-రివార్డులు అందుకున్న చీనా.. ప్రత్యేక వర్క్‌షాప్స్ ఏర్పాటుచేస్తూ.. పిల్లలకు, ఔత్సాహికులకు విగ్రహ తయారీకి సంబంధించిన మెలకువలు నేర్పుతున్నారు.



**అమ్మే గురువు ....** ఓవైపు శిల్పకళా వృత్తిలోకి ఆడవాళ్లు రాకూడదంటూ సమాజం ఆంక్షలు విధిస్తుంటే కంచీపాల్ కుటుంబంలోని ఆడవాళ్లు తరతరాల నుంచీ ఇదే రంగంలో కొనసాగడం గమనార్హం. చిన్న వయసు నుంచే తన తల్లి అర్చనాపాల్‌వద్ద విగ్రహ తయారీలో మెలకువలు నేర్చుకున్న కంచి.. ప్రస్తుతం కుమర్‌తులి ప్రాంతంలోని పురుష శిల్పకళాకారులకు గట్టిపోటీ ఇచ్చే స్థాయికి చేరుకుంది. తల్లిదండ్రుల తర్వాత పూర్తిస్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. ఒంటి చేత్తో తన విగ్రహ తయారీ కేంద్రాన్ని నడపడమేకాదు.. ఇంటి బాధ్యతల్నీ భుజాలకెత్తుకుంది. ప్రస్తుతం విగ్రహ తయారీ దగ్గర్నుంచి, మా కేంద్రంలో పనిచేసే కార్మికుల పనితీరును పర్యవేక్షించడం, ఆర్థిక లావాదేవీలు.. వంటివన్నీ నేను చూసుకుంటున్నా ఈ రంగంలోకొచ్చిన కొత్తలో చాలామంది నన్ను నిరుత్సాహపరచాలని చూశారు. కానీ నా మనసుకు నచ్చిన పని చేస్తున్నానన్న సంతృప్తి ముందు ఆ మాటలేవీ నాపై ప్రభావం చూపలేకపోయాయి. అయినా విగ్రహాల తయారీకి నైపుణ్యాలుంటే చాలు. కానీ ఆడమగ అన్న తేడా ఎందుకు చూపుతారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. అంటోన్న కంచి.. తాను తయారుచేసిన విగ్రహాల్ని మన దేశంలోని వివిధ రాష్ట్రాలకే కాదు.. ఆస్ట్రేలియా వంటి దూర దేశాలకూ పంపిస్తున్నారు.

**సింగిల్ మదర్‌గా...** మాలా, చీనా, కంచీ పాల్‌లకు విగ్రహ తయారీ అంటే అది వారి రక్తంలోనే ఉంది కానీ కకోలీపాల్‌కు పెళ్లయ్యే దాకా ఈ శిల్ప కళ పెద్దగా పరిచయం లేదు. అందులో మెలకువలూ తెలియవు. అయినా అత్తారింట్లో అన్నీ నేర్చుకొని.. ప్రస్తుతం అమ్మ వారి విగ్రహ తయారీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందామె.



బెంగాల్ నదియా జిల్లాలోని కృష్ణానగర్‌కు చెందిన ఆమె.. కుమర్‌తులి ప్రాంతానికి చెందిన ఓ శిల్పకారుడని వివాహం చేసుకుంది. ఆ తర్వాతే విగ్రహ తయారీ నేర్చుకున్నానంటోన్న కకోలీ.. కొన్నేళ్ల క్రితం భర్త చనిపోయాకే పూర్తి స్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టానంటోంది. పెళ్లయ్యాక నా భర్త ప్రోత్సాహంతోనే విగ్రహ తయారీలో మెలకువలు నేర్చుకున్నా. కానీ ఆయన పోయాక కుటుంబ బాధ్యతలన్నీ నామీదే పడ్డాయి. నిజానికి ఈ నైపుణ్యాలే కష్ట సమయంలో నాకు ఉపాధి మార్గం చూపాయనిపిస్తుంది. ఆ అమ్మవారి దయ వల్లే ప్రస్తుతం నా ఇద్దరు బిడ్డల్ని ఏలోటూ లేకుండా పెంచగలుగుతున్నా. అయితే విగ్రహ తయారీ కోసం మాకంటూ ప్రత్యేకంగా ఓ స్టూడియో లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంటోన్న కకోలీ. ప్రస్తుతం దుర్గామాత, గణపతి విగ్రహాలతో పాటు ఇంట్లో పూజల సమయంలో ప్రతిష్టించుకునే చిన్న చిన్న దేవతామూర్తులకూ తన స్వహస్తాలతో హంగులబద్దుతున్నారు. ❑

## నేటి అలంకరణ

## శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ



" ఘంటాశూల హలాని శంఖమునలే చక్రం ధనుస్సాయకం
హస్తాబ్జైర్దధతీం ఘనాంత విలసచ్ఛీతాంశు తుల్య ప్రభామ్
గౌరీదేహ సముద్భవాం త్రిజగతామాధారాభూతాం మహా
పూర్వ మత్ర సరస్వతీ మనుభజే శుంభాది దైత్యార్దినీమ్ ".

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 6వ రోజు మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉంది. చదువుల తల్లి సరస్వతీ రూపంతో దుర్గాదేవి దర్శనమిచ్చే రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతిదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఈ దేవి సంహరిస్తుంది. శ్వేత వర్ణంలో వుండే హంస ఈ తల్లికి వాహనం. ఆధ్యాత్మిక పరిభాషలో హంసను ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు ప్రతీకగా పేర్కొంటారు. మన ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా ఈ తల్లి మన మనో వికాసం, బుద్ధి, జ్ఞాన చైతన్యం కలిగించి మోక్షమార్గంలో పరమపద సోపానాన్ని కలిగిస్తుంది. వ్యాసుడు, వాల్మీకి, కాళీదాసు మొదలైన లోకోత్తర చరిత్రులకు ఈమె వాగ్వైభవాన్ని వరంగా ఇచ్చింది. శరన్నవరాత్రులంటే శరత్ రుతువు కాలంలో వచ్చే మొదటి 9 రోజులు. అలాగే శారదా మాతను ఆరాధనకు ముఖ్యమైన రోజులు. అలాంటి శారదా మాతకు ప్రియమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. సరస్వతీదేవిని కొలిస్తే విద్యార్థులకు చక్కని బుద్ధి వికాశం కలుగు తుంది. త్రిశక్తి స్వరూపాలలో సరస్వతీదేవి మూడో శక్తి స్వరూపం. సంగీత, సాహిత్యాలకు అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్వాగ్రంపై ఈమె నివాసం ఉంటుంది.

**అలంకారం :** తెలుపు లేదా క్రీమ్ వర్ణంతో కూడిన పట్టుచీర అంచు మాత్రం మెరూన్ రంగు కలిగి వుండాలి.

**మంత్రం :** 'ఓం శ్రీం హ్రీం క్లీం మహాసరస్వత్యైననమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. పిల్లలకు పుస్తకాలు పంచుతూ, సరస్వతీదేవి అష్టోతరం పఠించాలి.

**నైవేద్యం :** అమ్మవారికి దద్దోద్యనం, పాయసం అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

## కండిషనర్ రాస్తున్నారా?



ఎన్ని రకాల ఉత్పత్తులు వాడుతున్నా జుట్టు రాలు తుంటే ఈ సహజ కండిషనింగ్ ప్యాక్‌లు వాడి చూడండి. ఫలితం ఉంటుంది.

- రెండు గుడ్ల తెల్లసొనలో చెంచా చొప్పున ఆలివ్ నూనె. వెనిగర్, తేనె వేసి బాగా కలపాలి. ఆపై దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించాలి. ఆపై హెయిర్‌క్యాప్ పెట్టి, పది నిమిషాల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.
- కప్పు అరటిపండు గుజ్జులో కొద్దిగా పాలు, చెంచా చొప్పున తేనె. ఆలివ్‌నూనె.. గుడ్డు కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు ప్యాక్ వేస్తే మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది.
- చెంచా కొబ్బరినూనెలో చెంచా చొప్పున తేనె, నిమ్మరసం, గులాబీనీరు, పెరుగు వేసి బాగా కలపాలి. తలస్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి రెండు నిమిషాల ఆగి మరోసారి చన్నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. ❑

## చపాతీ పిండిని ఫ్రిజ్‌లో..

**గోధుమ పిండితో చపాతీ, పూరీ, పరాఠా, ప్యాన్ కేక్స్.. వంటి వివిధ రకాల వంట కాలు** చేసు కోవడం మనకు అలవాటే. అయితే పిండి మిగిలిపోయి నప్పుడు, ఎక్కువగా ముందే కలుపుకొన్నప్పుడు.. దాన్ని ఫ్రిజ్‌లో పెట్టుకొని మరో పూట ఉపయోగించు కోవాలనుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల పలు రకాల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు.

అదే కారణమా? .. పిండి కలిపిన రెండు గంటల తర్వాత అందులో రసాయనిక మార్పులు జరగడం.. బ్యాక్టీరియా, ఫంగస్‌లు అభివృద్ధి చెందడం మొదలవుతుంది. తద్వారా అందులో కొన్ని రకాల విషతుల్యాలు పెరిగిపోతాయి. ఇవి వివిధ రకాల జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీస్తాయి. పైగా లోపలి పొర తాజాగానే ఉన్నా.. పై పొర నల్లగా మారడం మన గమనిస్తాం. అంటే దానిపై ఫంగస్ వృద్ధి చెందిందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి పిండితో చపాతీలు చేసు కోవడం వల్ల అవి రుచించక పోగా ఆరోగ్యానికీ హాని చేస్తాయి. కాబట్టి పిండి కలిపిన రెండు గంటల్లోపే దాన్ని ఉపయోగించ కునేలా, అవసరం ఉన్నంత మేర ఏ పూటకు ఆ పూట కలుపుకోవడమే మేలంటున్నారు నిపుణులు.



**ఈ సమస్యలొస్తాయ్ !** ◆ మిగిలిపోయిన పిండిని ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల వాటిలోని పోషకాలు నశిస్తాయి. సాధారణంగా గోధుమ పిండిలో క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాలు.. వంటివి ఉంటాయి. గంటలు గడిచే కొద్దీ ఇవి తొలగిపోయి.. సూక్ష్మక్రిములు వృద్ధి చెందుతాయి. ఫలితంగా అజీర్తి, కడుపునొప్పి, విరేచనాలు వంటిజీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. ◆ పిండిని ఎక్కువ సేపు ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల.. ఫ్రిజ్‌లోని వాయువులు పిండిలోకి చేరే ప్రమాదం ఉంది. ఇది వివిధ రకాల అనారోగ్యాలకు, ఒకోకసారి ఫుడ్ పాయిజనింగ్‌కూ కారణముతుందని చెబుతున్నారు నిపుణులు. ◆ నానబెట్టన పిండి గంటలు గడిచే కొద్దీ త్వరగా పులుస్తుంది. అయితే ఇది మరీ ఎక్కువగా పులియడం వల్ల అందులో వృద్ధి చెందే బ్యాక్టీరియా హానికరంగా మారుతుంది. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తినడం వల్ల అది అరగకపోగా.. కడుపంతా పట్టేసినట్లుగా అవుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది. ◆ ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా వివిధ రకాల ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఎక్కువంటున్నారు నిపుణులు.◆ కొంతమంది పిండికలిపే క్రమంలో కొద్దిగా పాలు, ఇతర పాల పదార్థాల్ని కూడా ఉపయోగిస్తుంటారు. అయితే దీనివల్ల పిండి త్వరగా పాడై పోయే ప్రమాదం ఉంటుందట. ◆ సమయం గడిచే కొద్దీ పిండిలోని స్టార్ చక్కెరలుగా రూపాంతం చెందుతాయని, వీటిని తీసుకుంటే మధుమేహ సమస్య పొంచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాధ్యమైనంత వరకు పిండిని ఏ పూటకు ఆ పూటే, సరిపడే మోతాదులో కలుపుకోవడం మేలంటున్నారు నిపుణులు. అయితే ఒకవేళ మిగిలితే ఫ్రిజ్‌లో భద్రపరిచేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.మిగిలిన పిండిని అల్యూమినియం ఫాయిల్ కవర్‌లో, లోపల గాలి లేకుండా దగ్గరికి చుట్టి ఫ్రిజ్‌లో పెట్టవచ్చు. ❑

## ప్రకృతితో మమేకమైన బతుకమ్మ


పూర్వ కాలంలో ప్రకృతితో మమేకమై తమ చుట్టుపక్కల దొరికే పూలన్నింటినీ సేకరించి వాటిని బతుకమ్మగా పేర్చేవారు. ఆ బతుకమ్మను ఆడి తర్వాత నీటిలో నిమజ్జనం చేసేవారు. అయితే ప్రస్తుతం కాలం మారిపోయి.. మనకు బజార్లో దొరికే పూలతోనే బతుకమ్మ తయారు చేసేసి ఆడుకుంటున్నాం.

ఒక రకంగా చూస్తే బతుకమ్మకు ప్రకృతిపరంగానూ ప్రాముఖ్యం ఉంది. వర్షాకాలం బాగా వర్షాలు పడి, పూలు విరగబూసి ఉంటాయి. ఆ పూలలో చాలా ఔషధ గుణాలూ ఉంటాయి. ఈ పూలన్నింటినీ తెచ్చి బతుకమ్మ ఆడి నీటిలో కలపడం వల్ల వాటిలోని ఔషధ గుణాలు నీటిలో కలుస్తాయి. ఇలా మన పెద్దవాళ్లు వాళ్లకు తెలియకుండానే ప్రకృతి తమకోసం అందించిన సహజసిద్ధమైన ఔషధాలను ఉపయోగించుకునే వారు. ఇంతకీ విషయానికొస్తే.. బతుకమ్మ తయారు చేయడానికి ఈ పువ్వూ ఆ పువ్వూ అని లేకుండా.. గడ్డి పువ్వు దగ్గర్నుంచి మన చుట్టూ దొరికే ప్రతి పువ్వూ ఉపయోగించ వచ్చు. అయితే సాధారణంగా మన పెద్ద వాళ్లు.. కొన్ని రకాల పూలను తప్పనిసరిగా ఉపయోగించేవాళ్లు. అవేంటంటే..



**తంగేడు...** తంగేడు పువ్వప్పునే.. గౌరమ్మ.. తంగేడు కాయప్పునే.. అంటూ ఓ బతుకమ్మ పాట కూడా ఉంది. దీని ద్వారానే తెలిసిపోతోందిగా బతుకమ్మ తయారు చేయడంలో తంగేడు పూలకున్న ప్రత్యేకత ఏంటో.. మన దగ్గర ఎన్ని రకాల పూలున్నా.. తంగేడు పువ్వు లేకపోతే బతుకమ్మ పూర్తవనట్టే అంటారు. కొంతమంది.. బతుకమ్మలో కనీసం ఒక్క తంగేడు పువ్వైనా తప్పనిసరిగా ఉండాల్సిందేట. పచ్చని రంగులో మెరిసిపోయే ఈ పువ్వు బతుకమ్మకు చక్కని రంగునిస్తుంది.

**గునుగు..** దీన్నే గునుక పువ్వు అని కూడా అంటారు. తెల్లగా, పొడుగ్గా ఉండే ఈ పువ్వునూ బతుకమ్మ తయారీలో ఎక్కువగా వాడతారు కేవలం తెల్లని పూలనే కాదు.. వాటికి రంగులద్ది రంగురంగుల పూలనూ బతుకమ్మలో వాడటం చాలాచోట్ల కనిపిస్తుంది. దీనిక ఇరంగు ఎలా అద్దాలంటే.. ముందుగా పూలను తీసుకొని వాటిని మధ్యకు విరుచు కోవాలి. పైభాగాన్ని బతుకమ్మ మధ్యలో వేయ దానికి ఉప యోగించు కోవచ్చు. కాడతో సహా ఉన్న కింది భాగాన్ని పేర్చడానికి ఉపయో గించాలి. మనకు కావాల్సిన రంగులో కొద్దిగా నీళ్లు పోసి, వాటిలో పూలను రుద్దాలి. దీంతో ఆ రంగు పూలకు అంటు కుంటుంది. వీటిని కాస్త ఆరబెట్టి ఆ తర్వాత ఉపయోగించు కోవచ్చు.



**పట్టుకుచ్చు పువ్వు ...** వీటినే కొన్ని చోట్ల సీతమ్మ జడ పూలు అని కూడా అంటారు. వెల్వెట్ క్లాత్‌లా చాలా మృదువుగా కనిపించే ఈ పూలు మంచి రంగుతో అందంగా మెరిసిపోతుంటాయి. బతుకమ్మలో పేరిస్తే మంచి శోభని స్తాయి.



**బంతి....** బతుకమ్మ పండగొచ్చిందంటే చాలు.. బంతి పూలతోనే శోభంతా.. పండగలో చాలామంది ఎక్కువగా ఈ పూలనే ఉపయోగిస్తూ ఉంటారు. పల్లెల నుంచి పట్టణాల వరకూ ఎక్కడైనా ఇట్టే దొరికే ఈ పూలు ముద్దగా, అందంగానూ ఉంటాయి. వీటిలోని వివిధ రకాల రంగులను వేర్వేరు వరుసల్లో ఉపయోగిస్తారు.



**చామంతి...** బతుకమ్మ తయారు చేయడంలో బంతి తర్వాత స్థానం చామంతిదే. ఈ సీజన్‌లో బాగా దొరికే పూలు ఇవే కాబట్టి వీటిని బతుకమ్మలో ఎక్కువగా వాడుతుంటారు.



**మందార...** ఎర్రటి మందార బతుకమ్మకు చక్కటి శోభను తీసుకొస్తుంది. ఒకే రెక్కతో ఉండే మందారాన్నైతే అన్నింటికంటే పైవరుసలో, ముద్ద మందారాన్నైతే కాంబినేషన్‌ని బట్టి బంతిపూలకు పై వరుసలో లేదా కింద ఉపయోగిస్తూ ఉంటారు.




**గులాబీ..** మందార పూలు దొరకకపోతే మంచి కాంబినేషన్ కోసం గులాబీలను కూడా ఉపయోగించుకోవచ్చు.



**గన్నేరు..** వీటిని కూడా బతుకమ్మ తయారీలో ఉపయోగించవచ్చు. మద్దగా ఉండే పూలైతే ఇంకా అందంగా ఉంటాయి.



**నందివర్ధనం...** తెల్లతెల్లని నందివర్ధనంతో అలంకరించిన బతుకమ్మ చక్కటి సువాసన వెదజల్లడమే కాదు.. అందంగానూ కనిపిస్తుంది. అందుకే నందివర్ధనాన్ని ఎక్కువమంది బతుకమ్మ కోసం వాడుతూ ఉంటారు.



**కూరగాయ పూలు...** మామూలు పూలతో పాటు కూరగాయ మొక్కలైన గుమ్మడి, బీర, సొర కాయలాంటి పూలను కూడా ఉపయోగిస్తారు.



.. వీటితోపాటు గడ్డిపూలు, చిట్టిచామంతి పూలు, జిల్లేడు పూలు, స్వర్ణ గన్నేరు, కాశీరత్నం పూలు, కలువపూలు, ఇలా మనకు నచ్చిన పూలు కూడా బతుకమ్మ అలంకరణలో ఉపయోగించుకోవచ్చు. ❑



## వేపకాయ బతుకమ్మ

బతుకమ్మ సంబురాల్లో ఏడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఏడు వరుసఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు. వేపకాయ బతుకమ్మగా ఆడతారు.

**ఈ రోజు నైవేద్యం :** సకినాల పండిని వేపకాయ పరిమాణంలో చేసి నూనెలో వేయిస్తారు.(వేపకాయ బతుకమ్మ)



## చెలి చిట్కాలు

మెంతిపొడిలో కాసిని నీళ్లు కలిపి మొటిమలు బాధించే చోట రాస్తే త్వరగా తగ్గుముఖం పడతాయి. ❑

## కొబ్బరి సేమియా పాయసం

**కావలసిన పదార్థాలు :** కొబ్బరి పాలు - ఒక కప్పు, సేమియా-అరకప్పు, యాలకుల గింజలు- అర టీ స్పూను, నీరు-పావు కప్పు, జీడిపప్పు తరుగు- 2 టేబుల్ స్పూన్లు, కుంకుమపువ్వు కాడలు-2, బెల్లం 2 టేబుల్ స్పూన్లు.



**తయారు చేసే విధానం :** కడాయిలో కొద్దిగా నెయ్యివేసి సేమియా దోరగా వేగించి పక్కనుంచాలి. మరో కడాయిలో కొబ్బరిపాలు పోసి వేడియేయాలి. తర్వాత అందులో నీరు, బెల్లం వేసి అడుగంటకుండా గరిటతో తిప్పుతూ ఉండాలి. రెండు నిమిషాలయ్యాక సేమియా వేసి ఒక పొంగు రాగానే చిటికెడు ఉప్పు వేసి మంట తగ్గించాలి. సేమియా చిక్కబడ్డాక జీడిపప్పు, కుంకుమపువ్వు కలిపి దించేయాలి. ఆ పాయసం మినప వడలతో కాంబినేషన్ బాగుంటుంది. ❑

## ఆరోగ్య జాగ్రత్తలు పట్ల విస్తృత అవగాహన కలిగి ఉండాలి : ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం మండలం వంజంగి గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన పలు విభాగాలను, మందుల నిల్వలను వైద్యశాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వాలంటీర్లు, ఎఎన్ఎంల ఆరోగ్య సర్వేతో పాటు గ్రామ సచివాలయ పరిధిలోని సిడిఎన్సిడి సర్వే జాబితా వివరాలు ఆధారంగా రోగులను గుర్తించి ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకుండా మెరుగైన వైద్యం అందించడమే కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. ఆరోగ్యశ్రీ కింద అత్యవసర పరిస్థితుల్లో వైద్యసేవలు పొందుటకు అందుబాటులో గల ఆసుపత్రుల గురించి సమాచారం శిబిరానికి వచ్చే రోగులకు తెలియజేయడం గొప్ప విషయమన్నారు. శిబిరానికి వచ్చే వారికి అవసరమైన ఆరోగ్య చికిత్సలతో పాటు మనోధైర్యాన్ని నింపాలన్నారు. అనారోగ్యంతో అధిక డబ్బులు ఖర్చుపెట్టి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకూడదన్న ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తుందని అన్నారు. వైద్య శిబిరంలో సేవలు పొందుతున్న ప్రజలతో సభాపతి మమేకం అయ్యారు. శిబిరం వద్ద అందుతున్న వైద్య సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందిస్తుండడంతో వైద్య పరీక్షలు కోసం శిబిరానికి వచ్చామని, వైద్య శిబిరంలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్యకర గ్రామాలకు జగనన్న సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య శిబిరంలో ఔషధాలు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. నేత్ర వైద్యపరీక్షలు సైతం శిబిరాలు వద్ద చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జెఎఎస్ మంచి కార్యక్రమమని, ప్రజల వద్దకే వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం సంకల్పించడం గొప్ప విషయమని అన్నారు. జీవనశైలిలో మార్పులు కారణంగా ఇటువంటి అసంక్రమిత వ్యాధులైన షుగర్, బిపీ వంటివి వ్యాప్తి చెందుతున్నాయని, వాటి పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార శాలను తనిఖీ చేసి శిబిరానికి వచ్చే అందరికీ ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, రక్తహీనతతో బాధ పడుతున్న వారికి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య కిట్లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎంపీపీలు, జెడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అంగట్లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

పాతపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పాతపట్నం రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన కూరగాయలను మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పాతపట్నంలో తక్కువ ధరకు వినియోగదారులకు లభ్యమవుతున్నాయి. ప్రజలు ఈ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి ఆరోగ్య వంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చునని వీరు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మహాచండీదేవి అవతారంలో నీలమణి దుర్గ అమ్మవారు

పాతపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారు దసరా నవరాత్రి సందర్భంగా గురువారం శుద్ధ పంచమి నాడు అమ్మవారు మహాచండీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమ పూజలు మరియు వాహన పూజలు నిర్వహించారు. అంతే కాకుండా ఆలయ ఈఓ వాసుదేవరావు, ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు పర్యవేక్షణలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తోనంగి రాజేష్, అనుమంచిపల్లి శివప్రసాద్, ఆలయ సిబ్బంది కోడి సుదర్శనరావు, ఆలయ కమిటీ సభ్యులు సవిరిగాన కృష్ణారావు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిపురం

పాతపట్నం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) అమరజ్యోతి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావును ఆర్ఎస్ఎస్ సిబ్బంది ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రజలలో దేశభక్తి, క్రమశిక్షణ, సమైక్యత, సామరస్యత మొదలగు గుణాలను నిర్మాణం చేస్తూ మన దేశాన్ని జగద్గురు స్థానంలో నిలపాలని గత కొన్నేళ్లుగా కృషి చేస్తుందని తెలిపారు. దేశం బలంగా ఉండాలంటే దేశంలోని యువకుల ఆలోచనలు ధృడంగా ఉండాలని దాని కోసం వ్యక్తిగత సామర్థ్యాలను పెంపొందించే యోగ, కరాటే, కర్రసాము అనేక రకాల ఆటలు, దేశభక్తి పాటలు, చారిత్రక కథలు, సామూహిక చర్చలు వంటి అనేక ఉత్సాహవంతమైన కార్యక్రమాల ద్వారా ఆర్ఎస్ఎస్ శిక్షణ ఇస్తుందని శిక్షణ పొందిన స్వయంసేవకులు వివిధ రంగాల్లో నిస్వార్థంగా పని చేస్తూ భారతీయ జీవన విలువలను ప్రతిష్టింపజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పి.వి.రమణమూర్తి, ఉమాపతి, ఇప్పిలి భానుజీరావు (ఎస్‌బిఐ మేనేజర్), మజ్జి రాము, నారాయణరావు, అప్పలస్వామి, వైకుంఠరావు, మాధవపాత్రో, కనకరాజు, పైల భాస్కరరావు, లింగాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కొత్తమ్మతల్లి సంబరాలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని శివరాంపురం గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న కొత్తమ్మతల్లి సంబరాలు మూడో రోజు గురువారం కనుల పండుగగా జరిగాయి. చివరిరోజున అమ్మవారి ఊరేగింపు మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి వెంట గ్రామస్తులు, భక్తులు ముర్రాటలతో ఊరేగింపుగా నడిచి ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. అధ్యంతం పురవీధుల్లో అమ్మవారి వెంట యువకులు వేపకొమ్మలు పట్టుకుని డప్పు వాయిద్యాలకు అనుగుణంగా నాట్యం చేస్తూ తిరిగారు. అమ్మవారి ఆలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సువ్వారి గాంధీ



ఆముదాలవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఆమదాలవలస నియోజకవర్గం సీనియర్ నాయకులు సువ్వారి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను తెలియజేయడం జరిగింది. అలాగే నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న పార్టీ పరిస్థితులను వివరించడం జరిగింది.

## ఖోఖో ఛాంపియన్ షిప్ పోటీలకు చాకిపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక



టెక్కలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా యదమారిలో జరగబోయే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఈ నెల 20, 21, 22 తేదీల్లో అండర్ 18 విభాగంలో ఈ నెల 8వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన శ్రీకాకుళం జిల్లా ఖోఖో ఎంపికలో జిల్లా ఉన్నత పాఠశాల చాకిపల్లి నుంచి ఇద్దరు విద్యార్థులు వాన చరణ్‌సాయి 10వ తరగతి, బొంగు లహరి 10వ తరగతి ఎంపికైనట్లు హెచ్ఎం ఎం.అనురాధ తెలిపారు. హెచ్ఎం అనురాధ, పి.జగదీశ్వరరావు, కె.దాలయ్య, కె.నారాయణరావు, కె.మురళీకృష్ణ, పి.చిన్నారావు, పి.ఋషి, బి.ఆనందరావు, ఆర్.జ్యోతి, కె.సుధారాణి, సిహెచ్.భారతి, టి.వైకుంఠరావు, ఎం.మోహిని, వ్యాయామ ఉపాధ్యాయుడు బాడాన నారాయణరావు, పి.తులసీ రమేష్, క్రాంతి, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



**టెక్కలి మండలం మేఘవరం పంచాయతీ జీడీపేటలో వెలసియున్న శ్రీ శాళీమాత 8వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజల్లో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, మాజీ సర్పంచ్ మాధవరావు, వెంకట్, రమేష్, మాధవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.**



## 431వ రోజు అన్నదాత సుఖీభవ..!

### కుమారుని పుట్టిన రోజునాడు తండ్రి ఉదారత

టెక్కలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

టెక్కలి మండలం బూరగాం గ్రామానికి చెందిన దువ్వు బాలరాజు కుమారుడు దువ్వు మణికంఠ పుట్టినరోజు సందర్భంగా నలుగురికి ఆకలి తీర్చడంలో ఉన్న ఆనందం ఇంకెందులోను రాదనే ఆలోచనతో నేడు ఆ కుటుంబ సభ్యులు అభయం ఫుడ్‌బ్యాంక్ ద్వారా 50 మందికి అన్నదానం చేశారు. అలాగే రానున్న శీతాకాలంలో ఆసరా లేని వాళ్ల చలితో బాధ పడకూడదని దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభయం యువజన సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ బాలరాజు వలే ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో ఆలోచిస్తే చాలా మంది అభాగ్యుల ఆకలి తీర్చవచ్చని కొనియాడుతూ ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా పుట్టినరోజులు, పెళ్లిరోజు సమయాల్లో అన్నదానం చేయాలనుకుంటే **9441116108, 9494587587** నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోవాలని అభయం యువజన సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు.

## మండలంలో పశువైద్య సిబ్బంది కనిపించడంలేదు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మండలంలో పశువైద్య సిబ్బంది కనిపించడం లేదంటూ ఈదుపురం సర్పంచ్ నర్తు వరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సమావేశం జరిగింది. మండలంలో పశువైద్యాధికారులు ఎక్కడ ఉన్నారో తెలియడం లేదని ఏడాదిన్నర కాలంగా వైద్యులు గాని, సిబ్బంది గాని ఎక్కడ పని చేస్తున్నారో, ఎక్కడ సేవలందిస్తున్నారో తెలియడం లేదని నిలదీశారు. సమావేశాలకు కూడా హాజరు కావడం లేదని చెప్పడంతో ఉన్నతాధికారుల దృష్టికి లేఖ రాస్తామని ఎంపీడీఓ ఈశ్వరరావు చెప్పారు. ఇంగ్లీష్‌మీడియం విద్యావిధానం వల్ల, జాతీయ విద్యావిధానం వల్ల సామాన్య విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ దక్కత ఏకాంబరిదేవి అన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్ నడుస్తున్నందున మార్పులు, చేర్పులకు సూచనలు చేయాలని ఎంఈఓ కె.అప్పారావుకు సూచించారు. ప్రస్తుతం మండలంలో 50శాతం మించి వరినాట్లు పడలేదని, ఈ క్రాప్ నమోదు ద్వారా వివరాలను వ్యవసాయాధికారి తిలక్ వివరించారు. ఖరీఫ్ సీజన్ ముగియడంతో వర్షాలు లేకపోవడంతో రైతులకు నష్టం వాటిల్లినట్లు నివేదికలు సిద్ధం చేయాలని ఎంపీటీసీ దక్కత ఏకాంబరిదేవి, సర్పంచ్ నర్తు ప్రసాద్‌లు కోరారు. మండలానికి జలజీవన్ మిషన్ తాగునీటి పథకం కింద 19 కోట్లు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వంశీ చెప్పారు. పాతశాసనాం రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని టి.బరంపురం సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి ఆర్‌అండ్‌బి జెఈ ధనుంజయను ప్రశ్నించారు. జగనన్న సురక్ష శిబిరాల ద్వారా వివరాలను ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని కొళిగాం మెడికల్ ఆఫీసర్ రేవతి దేవిని సభ్యులు కోరారు. జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సిఎస్‌డిటి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ స్టోర్ ప్రారంభించిన అజియో బిజినెస్

సరుబుజ్జిలి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఫ్యాషన్ రిటైలర్ల కోసం రిలయన్స్ రిటైల్ యాజమాన్యంలోని బిజినెస్ టు బిజినెస్ ప్లాట్‌ఫామ్ అయిన అజియో బిజినెస్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో తన మొదటి హోల్‌సేల్ స్టోర్‌ను ప్రారంభించింది. విజయనగరంలోని వాణిజ్య కేంద్రంలో ఉన్న అజియో బిజినెస్ స్టోర్ మహిళలు, పురుషులు, పిల్లల కోసం ఎథ్నిక్ వేర్, ఇండో వెస్ట్రన్ నుంచి ఫార్మల్, క్యాజువల్ దుస్తుల వరకు అనేక రకాల ఉత్పత్తులను రిటైలర్లకు అందిస్తుంది. రిలయన్స్ రిటైల్ ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ప్రెసిడెంట్ అఖిలేష్ ప్రసాద్ మాట్లాడుతూ ఫ్యాషన్ లైఫ్ స్టైల్ స్పేస్‌లో ఒక పెద్ద ప్లేయర్‌గా, బ్రాండెడ్ ఫ్యాషన్‌ను భారతదేశం అంతటా రిటైలర్లు, ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకు రావాలని మేము కోరుకుంటున్నామని అన్నారు.

## క్రోమా వార్షిక ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రచారం ప్రారంభం

ఎల్.ఎన్.పేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

టాటా ఎంటర్‌ప్రైజ్ అయిన క్రోమా తమ వార్షిక భారీ ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రచారంతో తిరిగి వచ్చింది. క్రోమా స్టోర్స్, క్రోమా వెబ్‌సైట్ క్రోమా డాట్‌కామ్ అంతటా గృహోపకరణాలు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్‌లు మరిన్ని విభాగాల్లో డీల్‌లు, ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఆఫర్‌లు 25 అక్టోబర్ 2023 వరకు అందుబాటులో ఉంటాయి. అదనంగా జీవితకాలంలో ఒకసారి మాత్రమే ఉన్నట్లుగా క్రోమా నుంచి కొను గోలు చేసే కస్టమర్‌లు స్టోర్‌లలో లక్కీడ్రా ద్వారా కిక్ ఈవీ ద్వారా ఎలక్ట్రిక్ బైక్‌లను గెలుచుకునే అవకాశం ఉంది.


## 37 వసంతాలుగా దుర్గమ్మ సేవలో...

ఇచ్ఛాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఫకీరుపేట ట్రయాంగిల్ జంక్షన్ వద్ద గడచిన 37 సంవత్సరాలుగా దుర్గాదేవి ఉత్సవాలు నిర్వహిస్తుండడం విశేషం. అప్పటి మతసామరస్యానికి ప్రతీకగా హిందు, ముస్లీంలు సంయుక్తంగా దుర్గాదేవి పూజలు ప్రతిఏటా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇదే సాంప్రదాయాన్ని ప్రస్తుతం కూడా ఐకమత్యంతో కొనసాగిస్తున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో 9 రోజుల పాటు దుర్గాదేవి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమం కూడా చేపడుతుంటారు. అలాగే గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో స్కందమాత అవతారంలో 5వరోజు అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తిగీతాల ఆలపన కార్యక్రమం ఆకట్టుకుంది. దీపారాధనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. హోమ మండపాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. అలాగే తులసిగాం గ్రామదేవత బోహిదేవి మహాచండీదేవి అవతారంలో పూజలందుకున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యుల నియామకం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి ఇద్దరు స్పెషలిస్టుల వైద్యుల నియామకం జరిగింది. జనరల్ సర్జన్ (ఎన్ఎస్) బమ్మిడి గౌతమి, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు (ఎండి) టి.శిల్ప నియమితులయ్యారు. ఇప్పటికే గైనకాలజిస్ట్ సనపల అనూష సూపరింటెండెంట్‌గా సేవలందిస్తుండగా సీనియర్ వైద్యులు డాక్టర్ దేవేంద్రరెడ్డి వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యుల నియామకంతో సేవలు మెరుగుపడతాయని స్థానికులు కోరుతున్నారు.

## అంబరాన్ని తాకిన కొత్తమ్మతల్లి సంబరాలు

### గురువారంతో ముగిసిన ఉత్సవాలు



కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి సంబరాలు చివరిరోజు గురువారం అంబరాన్ని తాకాయి. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులను తీర్చుకున్నారు. క్యూలైన్లు అన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి. కొత్తపేట నుంచి కోటబొమ్మాళి గ్రామం చివరి వరకు భక్తులతో జనసంద్రంగా మారింది.పగటి వేషాలు భక్తులకు వినోదాన్ని పంచాయి. దగదగలాడే విద్యుద్దీపాలు కనులకు పండుగ చేశాయి. కుర్రకారు కేరింతలతో కోటబొమ్మాళి దద్దరిల్లింది. స్థానిక రెడ్డిక వీధి నుంచి వచ్చిన అమ్మవారి జంగిడితో వేలాది మంది మహిళలు ఘటాలతో తరలి వచ్చి అమ్మవారికి చల్లదనం చేశారు. అమ్మవారి జంగిడితో పెద్దఎత్తున పోలీసులు మోహరించి రోప్ పార్టీ ఏర్పాటు చేసి అమ్మవారి జంగిడిని ఆలయం వరకు తీసుకు వచ్చారు. టెక్కలి సీఐ సూర్యచంద్రమౌళి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. వర్షం అనుకూలించడంతో వ్యాపారవర్గాలు, ఎగ్జిబిషన్ నిర్వాహకులకు అనుకూలత ఏర్పడింది. స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, నీరు భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. తామాడ సూరిబాబు వారి కుటుంబ సభ్యులు ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. రాత్రికి భారీ ఎత్తున బాణా సంచా కాల్చారు. ఈ సంబరాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న స్పీకర్ తమ్మినేని, మంత్రి సీదరి

కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం దంపతులు, రాష్ట్ర మత్స్య పశుసంవర్ధక శాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీసమేతంగా గురువారం కొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ముఖద్వారం నుంచి ఆలయ అధికారులు సాంప్రదాయం ప్రకారం మంగళవాయిద్యాల మధ్య పురోహితుల మంత్రోచ్ఛరణలతో ఆలయ గర్భగుడి వరకు తోడ్కొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. వీరి వెంట రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, కోటబొమ్మాళి, నందిగాం ఎంపీపీలు రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎన్.శ్రీరామ్మూర్తి, కోటబొమ్మాళి, సంత బొమ్మాళి జెడ్పీటీసీలు దుబ్బ వెంకటరావు, వసంతరెడ్డి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు కొత్తమ్మతల్లి ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బోయిన మాధవి కృష్ణారావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు. లక్ష రూపాయలు విరాళం కొత్తమ్మతల్లి ఉత్సవాలు సందర్భంగా జిల్లాకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ దానేటి శ్రీధర్ లక్ష రూపాయల విరాళం ఆలయ అధికారులకు అందజేశారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

రాజాం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

రాజాం మండల పరిధిలో గురవాం వద్ద లారీ ఢీకొని బొండపల్లి మండలం బూడ సింగిపేట గ్రామానికి చెందిన ముద్రగడ జనార్ధన (45) అనే వ్యక్తి మృతి చెందాడు. మృతుడు బోరాడలో గుడారాలు వేసుకుంటూ ఆయుర్వేదిక్ మందులు వ్యాపారం చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. మందులు అమ్మే క్రమంలో బూరాడ వస్తుండగా ప్రమాదవశాత్తు లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు భార్య ముద్రగడ వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై అల్లు లక్ష్మనాయుడు తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25



## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న దువ్వాడ

కోటబొమ్మాళి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



కోటబొమ్మాళి కొత్తమ్మతల్లిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గురువారం దర్శించుకున్నారు. ఈయనకు కూడా ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రధాన ద్వారం నుంచి ఆలయ అధికారులు మంగళవాయిద్యాలతో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్యఅమ్మవారి గర్భగుడి వరకు తోడ్కొని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈయన వెంట చింతాడ మంజు గణపతి, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యారాజు, గెడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, దుబ్బ సింహాచలం, ఎస్.జనార్ధనరావు, శివారెడ్డి, అక్కురాడ సురేష్, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు

బూర్జ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోసం మండల కేంద్రమైన బూర్జలో దుర్గాదేవికి టీడీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ అనేపు రామకృష్ణనాయుడు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబునాయుడు ప్రజల కోసం జైలు నుంచి తక్షణమే విడుదల కావాలని కోరుతూ బూర్జ వేద పండితులు కేశవశర్మ మంత్రోచ్చరణతో ఈ పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు వ్యాపార వెంకటేష్, వడ్డాది భోగిరాజు, ఎంపీటీసీ చొక్కర పోలినాయుడు పాల్గొన్నారు.

## పశుదానాలపై అవగాహన కల్పించాలి : జాయింట్ డైరెక్టర్ ఏ.విశ్వేశ్వరరావు

వంగర, అక్టోబర్ 19 ప్రభాతవార్త



వంగర పశువైద్య కేంద్రంలో గురువారం జిల్లా జాయింట్ డైరెక్టర్ వంగర ఆర్‌బికె పశువర్ధక సహాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా వంగర పశువైద్య కేంద్రంలో రికార్డులను, మందులను పరిశీలించారు. అనంతరం ఆర్‌బికె పశుసంవర్ధక సహాయకులు గ్రామంలో ప్రతి రైతుకు అందుబాటులో ఉంటూ పశువులకు వైద్యం అందించడంలో ముందంజలో ఉండాలని అలాగే ప్రభుత్వం పశువులకు అందిస్తున్న సబ్సిడీ దాన అలాగే గడ్డికోత యంత్రాలు, గడ్డి విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని, అలాగే సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు చేరవేయడంలో ముందుగా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం 70 శాతం రాయితీపై గడ్డి విత్తనాలు రైతులకు అందిస్తుందని, అలాగే పశువులకు మిశ్రమదాన 60 శాతం రాయితీపై గడ్డికోత యంత్రాలు 40శాతం రాయితీపై రైతులకు ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతిరైతు వినియోగించుకునేలా చూడాలని ప్రతి ఆర్‌బికెలో పశుసంవర్ధక సహాయకులు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈయనతో పాటు బొబ్బిలి డిప్యూటీ డైరెక్టర్ ఆర్.నీలయ్య, సంతకవిటి ఏడి తిరుపతిరావు, రాజాం ఏడి జయప్రకాశరావు, వంగర పశువైద్య కేంద్రం డాక్టర్ అనిల్‌కుమార్, ఆర్‌బికె పశు సంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## పలువురును పరామర్శించిన మాజీమంత్రి కోండ్రు మురళీమోహన్

వంగర, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని ఎం.సీతారాంపురంలో బంగారువలసలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోండ్రు మురళీమోహన్ ఆయా గ్రామాల్లో గురువారం పర్యటించి పరామర్శించారు. ఎం.సీతారాంపురంలో కర్రి గురమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆమె కుమారులు కర్రి గురువులు, కర్రి నారాయణరావు, కర్రి అప్పారావులను పరామర్శించారు. అదే విధంగా అదే గ్రామానికి సైలాడ అప్పలనరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భర్త సైలాడ రాజారావును పరామర్శించారు. బంగారువలసలో ముంజి అప్పలనరసమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుమారుడు టీడీపీ నాయకుడు ముంజు గోవిందరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వంగర మండల టీడీపీ నాయకులు పిన్నింటి మోహనరావు, లచ్చుబుక్త కృష్ణమూర్తి, బెజ్జపురం రవి, మజ్జి గణపతి, అల్లిన రామారావు, బలగసాయి రాజాం, రేగిడి, సంతకవిటి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పేదలకు శ్రీరామరక్ష : ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

వీరఘట్టం, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇది పేదల పాలిట శ్రీరామరక్షగా మారిందని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి అన్నారు. గురువారం మండలంలోని వండువ గ్రామ సచివాలయం పరిధిలోని వండువ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 430 మంది రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సిఎం జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అనంతరం వృద్ధులకు కంటి వెలుగు పథకం ద్వారా ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండలం ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు, వైస్ ఎంపపీ భార్గవ్, సీతంపేట ఎంపీపీ ఆదినారాయణ, సీతంపేట జెడ్పీటీసీన ప్రతినిధి సవర రాము, వండువ సర్పంచ్ మిడతాన కళ్యాణి, విక్రమపురం మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణ, అడారు సర్పంచ్ నీలం సుధారాణి, గణపతిరావు, వేణుగోపాలనాయుడు, ఇతర వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రావాల్సిందే..

### వైసీపీ గెలుపుతోనే ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు : ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో ముడిపడి ఉందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకు వెళ్లాలంటే సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే ప్రతి గడప వద్దకే ప్రతి నెల ఒకటవ తేదీ నాటికి సంక్షేమ పథకాలు తలుపు తట్టాలంటే వైసీపీ గెలుపు అత్యంత ఆవశ్యమని సభాపతి కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు వచ్చే నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని వాడవాడలా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సన్నాహక కార్యక్రమ ఉద్దేశ్యం పార్టీ క్యాడర్‌కు వివరించేందుకు ఆదివారం పట్టణంలో సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి హాజరైన సభాపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన గత నాలుగున్నర ఏళ్లనుంచి దళారీ వ్యవస్థ మాయమైందన్నారు. ప్రభుత్వ పథకాలను నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా, వాలంటీర్ల వ్యవస్థ ప్రారంభించిన నాటి నుంచి పాలనలో పూర్తిస్థాయి పారదర్శకత ఏర్పడిందన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న గ్రామ వలంటీర్లు, ప్రభుత్వ లక్ష్యాలను, ఉద్దేశాలను ప్రజలకు వివరిస్తూ అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తూ ప్రభుత్వ పథకాలను నేరుగా చేరవేస్తున్నారన్నారు. దీని వలన ప్రతి ఇంట ప్రభుత్వ లబ్ధిని పొందుతున్నారన్నారు. వీరంతా రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అందలం ఎక్కించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇదే సమయంలో ప్రతి కార్యకర్త ఒక ముఖ్య నాయకుడిగా మారి ప్రభుత్వ పథకాలను ఆశయాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా జరిగిన లబ్ధిని క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, ఎన్ని రామచంద్రయ్య, బొడ్డేపల్లి నారాయణరావు, గురుగుబెల్లి చలపతి, గిరి చంద్రయ్య, వసంత, గొంటి క/ష్ణ, చల్ల సింహాచలం, దామోదరరావు, తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.